ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
5-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 5 పేజీలు: 10+4 వెల: 6.50

ఉమ్మడి పౌరస్మృతి అమలుకు ఉత్తరాఖండ్ చొరవ 5లో
తహశీల్దార్ హంతకుడెవరు? 6లో



## దేశ చరిత్ర, సంస్కృతిని విస్మరించిన కాంగ్రెస్

### నిశితంగా విమర్శించిన ప్రధానిమోడీ

**గువాహటి,ఫిబ్రవరి 4:** రాజకీయ ప్రయోజనాలకోసం భారత దేశ చరిత్రను గత పాలకులు నిర్లక్ష్యంచేసారని, స్వాతంత్ర్యానంతరం అధికారంలో ఉన్న వారుప్రార్థనా స్థలాల ప్రాముఖ్యతను అర్థంచేసుకోలేకపోయారని తమ సంస్కృతిని గతాన్ని చూసి సిగ్గుతో తలదించుకునే ధోరణి నెలకొల్పారని అన్నారు. ఆదివారం గువాహటిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలుప్రారంభించిన మోడీ అనంతరం జరిగినసభలో మాట్లాడుతూ రాజకీయ సొంతప్రయోజనాలకోసం తమ స్వంత సంస్కృతి, చరిత్రగురించి సిగ్గుపడే ధోరణినిప్రారంభించారని,ఏ దేశం కూడా దాని చరిత్రను నిర్లక్ష్యం చేయడంద్వారా అభివృద్ధికి నోచుకోదని ప్రధాని అన్నారు. గత పదేళ్లలో పరిస్థితి మారిపోయిందని, బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి వారసత్వ పరిరక్షణకు కృషిచేస్తున్నదని అన్నారు. అయోధ్య రామమందిరప్రారంభోత్సవానికి సోనియా, రాహుల్, ఆధిర్‌రంజన్‌చౌదరి వెళ్లకపోవడం అది ఒక మతపరమైన కార్యక్రమంగా అభివర్ణించిన తీరుపై మోడీ పరోక్ష విమర్శలుచేసారు. ఆదివారం అసోం రాష్ట్రంలో 11,599 కోట్ల విలువైన అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో మోడీ పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణంతో అసోం, ఈశాన్యరాష్ట్రాలకు మిగిలినప్రపంచంతో మెరుగైన అనుసంధానం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టులు పర్యాటక రంగంలో ఉద్యోగావకాశాలను పెంచుతాయని వెల్లడించారు.


# ఏంచేశామో అదిచెప్పండి

- ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లి ఓట్లు అడగండి
- ప్రజా విశ్వసనీయతే విజయానికి పునాది
- ఎన్నికలకు రెడీగా ఉన్నాం
- మంత్రులు, ప్రజాప్రతినిధులతో సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి4, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి ఉద్దేశించిన సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత అత్యంత కీలక అవసరమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి సంక్షేమం,పేదవారికి ఖరీదైన వైద్యం,విద్య అందిస్తున్నాం,ప్రజా విశ్వసనీయతే మన విజయానికి పటిష్టమైన పునాది.ప్రజల్లోకి విస్తృతంగా వెళాలలి,మనం చేసింది చెప్పాలి, ప్రజా విశ్వసనీయతే మన విజయానికి పటిష్టమైన పునాది అని సిఎం పునరుద్ఘాటించారు. ఆయన నేడు అందుబాటులో ఉన్న మంత్రులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఆయా లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై సిఎం జగన్ కసరత్తు కొనసాగుతుంది. ఆదివారం కుడా ఆయన పలువురు ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. ఈ క్రమంలో ఆయన వారితో వివిధంశాలపై ప్రస్తావిస్తూ ప్రజల కోసం ప్రభుత్వ పలు మౌలిక సదుపాయాల కల్పనా ప్రాజెక్టులపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులందరికి కచ్చితంగా అందాలన్నారు. ఆదాయ శాఖ, విద్య, వైద్యం, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, వాటర్ గ్రిడ్,రాష్ట్రీయ రహదారులు, అంతర్గత దారులు, సాగునీటి ప్రాజెక్టులు పట్టణాభివృద్ధి గృహ నిర్మాణం, పోర్టులు, పిషింగ్ హర బర్లు, వైఎస్సాఆర్ స్టీల్ ప్లాంట్ తదితర కార్యక్రమాలు,పలు మౌలిక సదుపాయాల కల్పనాంశాలపై సిఎం వైఎస్ జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.



పారిశ్రామిక వ్యవస్థతో పాటుగా ఇతర ప్రయోజిత రంగాల్లో నైపుణ్యతను అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఐటిఐలను ఏర్పాటు చేసామన్నారు.వీటిలో గతానికి భిన్నంగా ఇప్పటి సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా శిక్షణను ఇసా మన్నారు.
రాష్ట్రంలో సంక్షేమ పథకాలను కచ్చితంగా అమలు చేయడానికి అనువుగా ఆర్థికవనరులను సమకూర్చుకోవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రభుత్వానికి ఏయేరంగంనుంచి ఆదాయ సమకూరుతోందో, ఆ రంగాలపై దృష్టిపెట్టాలన్నారు. ఆదాయపరంగా ప్రభుత్వానికి ప్రయోజనం చేకూర్చే దిశలో చర్యలుండాలన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఇతర వనరులపై దృష్టి పెట్టాలనారు. విశాఖపట్టణంలో హైఎండ్ స్కిల్ యూనివర్శిటీ, తిరుపతిలో స్కిల్ యూనివర్శిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.వీటి ఏర్పాటు పనులు వేగవంతంగా జరగాలన్నారు.వీటితో పాటుగా నూతనంగా నిర్మిస్తోన్న మెడికల్ కాలేజీల నిర్మాణంలోను వినూత్న పద్ధతులు పాటించాలన్నారు. విశాఖపట్టణంలో ఇంటిగ్రెటెడ్ టెక్నాలాజీ పార్క్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నా మన్నారు. ఇందులో హైఎండ్ స్కిల్స్ యూనివర్శిటీ ఇన్‌క్యూబేషన్ సెంటర్, ల్యాబ్స్, సీవోఈఎస్, ఐటీ, ఇసి డిపార్ట్‌మెంట్ ఆఫీసు,స్టేట్ డేటా సెంటర్,ఐటీ టవర్సు ఇవన్ని కుడా ఇంటిగ్రెటెడ్ టెక్నాలాజీ పార్కులోనే ఉంటాయన్నారు. విశాఖలో ఏర్పాటు చేసే ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్శిటీలో రోబోటిక్,ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్.కౌల్డ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీస్,డేటా అనలిటిక్స్ సైన్సెస్ విద్య,ఆరోగ్యం, వ్యవసాయం, నీటి వనరులు తదితర రంగాల్లో ఐటీ >>2




# నేటినుంచి అసెంబ్లీ

### ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం

### ఈ సమావేశాల్లోనే ఓటాన్ అకౌంట్

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 5వ తేది నుంచి ప్రారంభం కానున్నాయి.సమావేశాలు మూడు నుంచి అయిదు రోజులు జరిగే అవకాశం ఉంది.ఈ సమావేశాల్లోనే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టనున్నారు.త్వరలోనే సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సోమవారం ఉదయం 10గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి, ఆ వెంటనే ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగి స్తారు. అనంతరం బిఏసి సమావేశం జరుగుతుంది,ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్ని రోజులు నిర్వహించాలనే నిర్ణయం తీసుకుంటారు. అందుబాటులో ఉన్న సమాచారాన్ని అనుసరించి మూడు నుంచి అయిదు రోజులు జరుగుతాయి.సాధ్యమమైనంత వరకు మంగళవారమే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది.సమావేశాలు అయిదు రోజులు జరిగితే మాత్రం బుధవారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఎపి 15వ అసెంబ్లీకి దాదాపుగా ఇవే చివరి సమావేశాలు,ఈ సమావేశాలు అత్యంత ఆసక్తికర పరిస్థితుల్లో జరుగుతున్నాయి.
ఈ సమావేశాల్లో అసెంబ్లీ టిక్కెట్లు దక్కని అధికార పార్టీ ఎంఎల్ఎలు ఎలా స్పందిస్తారనే కీలకం కానుంది. మరో పక్క అనర్హత వేటుకు సంబంధించి వైకాంగ్రెస్ రెబల్ ఎంఎల్ఎలు ఈ నెల 5నే స్పీకరుకు బదులివ్వడానికి తుది గడువు. ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి,ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి వివరణ ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే ఆధారాలతో సహా రెబల్ ఎంఎల్ఎలపై ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాద్‌రాజు ఫిర్యాదు చేసారు. ఇక గవర్నర్ ప్రసంగం సందర్భంలో విపక్షాలు ఎలా స్పందిస్తాయనే అంశంపై ఉత్కంఠ నెలకుని ఉంది.

## జనసేనలోకి బాలశౌరి

### పవన్ సమక్షంలో చేరిక

**విజయవాడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి :** మచిలీపట్నం ఎంపీ, సిఎం జగన్ సన్నిహితుడు వల్లభనేని బాలశౌరి అధికార వైఎస్సార్సీకి రాజీనామా చేసారు. మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన జనసేన పార్టీలో చేరారు. ఆయనను తమ పార్టీలో పవన్ కల్యాణ్ సాదారంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా రాష్టంలో అభివృద్ధి కార్యక్రమాలు గత ఐదేళ్లలో అనుకున్నంతగా జరగలేదు అని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి వ్యాఖ్యానించారు.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఎన్నిసార్లు చెప్పినా అభివృద్ధిపై స్పందిం చడం లేదన్నారు. రాష్టంను అభివృద్ధి చేస్తారన్న ఆలోచనతోనే జనసేనతో కలిసి నడుస్తున్నానని వల్లభనేని బాలశౌరి స్పష్టం చేశారు. 2004లో వైఎస్ శిష్యుడిగా రాజకీయాల్లోకి వచ్చానని, గత ఎన్నికల్లో వైఎస్సార్సీ అభ్యర్థిగా బందర్ నుంచి పోటీ చేసి గెలిచానన్నారు. పవన్ కల్యాణ్ సమక్షంలో >>2



ఆదివారం విజయవాడలో చంద్రబాబును కలిసిన పవన్ కల్యాణ్

## చంద్రబాబుతో పవన్ ఎడతెగని చర్చలు

**విజయవాడ, ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీల మధ్య పొత్తు అంశంలో కీలకమైన సీట్ల అంశం ఒక కొలిక్కి వచ్చింది.ఎక్కడెక్కడ నుంచి ఈ రెండు పార్టీలో సర్దుబాటులో భాగంగా పోటీ చేస్తాయనే అంశంపై కీలక ప్రకటన మాత్రం ఈ నెల 14 ఆ లోపుగా వెలువడే అవకాశం ఉంది.ఈ లోపుగా ఉభయ పార్టీల ఆశావహులతో ఇరు పార్టీల నాయకులు మాట్లాడి. తమ ఒప్పందానికి అనుగుణంగా ఒప్పిస్తారు. సీట్లు సర్దుబాటుపై టిడిపి నేత చంద్రబాబు, జెఎస్పీ నేత పవన్ కల్యాణ్‌ల నడుమ ఆదివారం కీలక భేటీ సుమారు మూడు గంటల పాటు జరిగింది. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ 40 నుంచి 60 సీట్లు వరకు జెఎస్పీకి >>2

## విశాఖపై విషం చిమ్మొద్దు

- రాష్ట్ర ప్రయోజనాలు కాపాడండి
- నాలుగున్నరేళ్లలో ఎంతో పురోగతి
- రైల్వే జోన్‌కోసం భూమి ఎప్పుడో ఇచ్చాం
- ఎక్కడైనా చర్చకు సిద్ధం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి :** గతంలో ఎన్నడూ లేని విధంగా మా ప్రభుత్వం హయాంలో పారిశ్రామికంగా ఎంతో ఎదిగామని, గత అయిదేళ్ల టిడిపి హాయంలో కంటే చాలా బాగా చేశామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. ఆదివారం ఇక్కడ ప్రభుత్వ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నాలుగేళ్ల 9 నెలల్లో జరిగిన అభివృద్ధి, పారిశ్రామిక రంగం పురోగతిలో గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. మా ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రతిపక్షాలు ఆయన సవాల్ విసిరారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి దాదాపు 40వేల కోట్ల పెట్టుబడి వస్తే,ఈ ప్రభుత్వ హయాంలో ఏకంగా 90వేల కోట్లు వచ్చాయన్నారు. దాదాపు 1.20 లక్షల మందికి ఉపాధి లభించిందని ఆయన తెలిపారు. మా ప్రభుత్వంలో దాదాపు 3.5 లక్షల ఎంఎస్ఎంఇలు ఏర్పాటు అయ్యాయన్నారు. వీటి వల్ల సుమారు 15 లక్షల మందికి ఉపాధి లభించిందని ఆయన తెలిపారు. రాజమండ్రి ప్రాంతంలో గ్రాసిమ్ కంపెనీ కాస్టిక్ సోడా యూనిట్, అచ్యుతాపురంలో అపోలో టైర్స్ ఏర్పాటు చేశామన్నారు. ఇంకా ఎకోహోమా ఏటీసీ టైర్స్ యూనిట్, ఏసీ యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు. వేల ఎకరాలు భూమి పారిశ్రామిక వేత్తలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రతిష్టాత్మకమైన బల్క్ డ్రగ్స్ పార్కును సాధించుకున్నామని, ఈ పార్కుకోసం 17 రాష్ట్రాలు పోటీ పడితే మూడు మాత్రమేసాధించుకున్నాయని, దక్షిణాదిలో మన రాష్ట్రానికి మాత్రమే ఆ పార్క్ దక్కిందని ఆయన తెలిపారు. ఎన్టీపీసీ వంటి సంస్థల సహకారంతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ వంటివి స్థాపించి దాదాపు లక్ష మందికి ఉపాధి కల్పించే దిశలో అడుగులు వేశామన్నారు.



గతంలో ఎన్నడూ లేని విధంగా మూలపేట, రామయ్యపేట పోర్టు, మచిలీపట్నం పోర్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతోందన్నారు. రామయ్యపట్నం పోర్టు ప్రారంభానికి సిద్ధంగా ఉందని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, విశాఖలో అదానీ డేటా సెంటర్, ఇనోఫసిస్‌ను ప్రారంభించామన్నారు.
ఈ అభివృద్ధిని పక్కను పెట్టి, లేనిపోనివి రాసి ప్రభుత్వంపై బురదచల్లుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. మీకు కావాల్సిన వ్యక్తిని సిఎం పదవిలో కూర్చోబెట్టడం కోసం రాష్ట్రంపై విషం చిమ్మొద్దుని, రాష్ట్ర >>2

## మంత్రి కాకాణికి సిబిఐ క్లీన్ చిట్

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు కోర్టు ఫైళ్ల మిస్సింగ్ కేసులో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సిబిఐ క్లీన్ చిట్ ఇచ్చింది. నెల్లూరు కోర్టు ఫైళ్ల మిస్సింగ్ కేసులో సిబిఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది.ఫైళ్ల మిస్సింగ్ కేసులో కాకాణి పాత్ర లేదంటూ ఛార్జ్ షీట్‌లో సీబీఐ స్పష్టం చేసింది.మంత్రి కాకాణికి నేరం జరిగిన విధానంపట్ల అవగాహన లేదని చార్జ్ షీట్‌లో సిబిఐ పేర్కొంది.ఏడాది పాటు విచారణ జరిపి,403 పేజీల చార్జ్ షీట్ దాఖలు చేసిన సిబిఐ 88మంది సాక్షులను విచారించింది. సొమిరెడ్డి ఆరోపణలను కొట్టిపారేసిన సిబిఐ.. మంత్రి కాకాణికి దోషులతో ఎలాంటి సంబంధంలేదని తేల్చింది. ఎపి పోలీసుల విచారణను సిబిఐ సమర్ధించింది.పోలీసులు నిర్ధారించిన సయ్యద్ హయత్,షేక్ ఖాజా రసూల్‌లను సిబిఐ దోషులుగా నిర్ధారించింది. దొంగతనాలు అలవాటున్న వీరే కోర్టులోఉన్న బ్యాగ్ దొంగలించారని చార్జ్ షీట్‌లో స్పష్టం చేసింది.హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును సిబిఐ విచారణ చేపట్టింది. సిబిఐ విచారణకు అభ్యంతరం లేదని అప్పట్లోనే హైకోర్టుకి అడ్వకేట్ జనరల్ తెలిపారు. సిబిఐ ఛార్జ్‌షీట్‌తో చంద్రబాబు, లోకేష్,సోమిరెడ్డిలకు షాక్ తగిలింది.

## 'అనంత' టిడిపిలో టిక్కెట్లపై వీడని చిక్కుముడి

> **వారం తర్వాతే అభ్యర్థుల మొదటి జాబితా**
> **నేతలు హైదరాబాదులో తిష్ట**
> **కార్పోరేట్ తరహాలో అభ్యర్థుల ఎంపికకు కసరత్తు**
> **తేలని జనసేన స్థానాలు**

**అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో:** రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శాసనసభ, లోక్ సభ స్థానాలకు తెలుగుదేశం పార్టీతరపున అభ్యర్థుల ఎంపిక కసరత్తు కొనసాగుతూనే ఉంది. ఏ స్థానానికి ఎవరన్నది ఖరారు చేసే విషయంలో అంతులేని జాప్యం జరుగుతోంది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు గత కొద్ది రోజులుగా హైదరాబాద్‌లోనే తిష్టవేసి అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తున్నారు. టికెట్లు ఆశించే అభ్యర్థులు హైదరాబాదులోని లాడ్జిల్లో తిష్టవేసి ప్రయత్నాలు చేసేవారు కూడా ఉన్నారు. అయితే అభ్యర్థులు ఎవరినీ కలవకుండా ఆయా జిల్లాల్లో ముఖ్య నేతల సూచనలు, సలహాలు, ప్రతిపాదనలు కూడా తీసుకోకుండా తనదైన శైలిలో సర్వే నివేదికల ఆధారంగా అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. కార్పోరేట్ తరహాలో అభ్యర్థుల ఎంపికకు వివిధ సర్వే ఏజెన్సీల ప్రతినిధులతో సమాలోచనలు చేస్తూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముందుకెళ్తున్నట్లు సమాచారం. టిడిపి, జనసేన పొత్తులో భాగగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో కూడా చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పొత్తులో భాగంగా జనసేన దాదాపు 30 నుంచి 35 స్థానాలు అడుగుతున్నట్లు సమాచారం. బిజెపి కూడా ఐదు ఎంపి స్థానాలు, 9 అసెంబ్లీ స్థానాల సీట్లు అడిగినట్లు తెలియవచ్చింది. అయితే బిజెపి కేంద్ర నాయకత్వం నుంచి పొత్తుల విషయంలో స్పష్టత రాకపోవడంతో సందిగ్ధ పరిస్థితి నెలకొందని టిడిపి, జనసేన తరపున పోటీ చేసే స్థానాలకు ఇటు చంద్రబాబు, అటు పవన్ కళ్యాణ్ దృష్టి కేంద్రీకరించి సమాలోచనలు జరుపుతున్నట్లు కొన్ని స్థానాలపై స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది.
రాబోయే 10, 11 తేదీల్లో టిడిపి, జనసేన తరపున బరిలోదిగే అభ్యర్థుల మొదటి జాబితా ప్రకటించే అవకాశం కనిపిస్తోందని విశ్వసనీయ వర్గాల సమాచారం. 5, 6 తేదీల్లో మొదట ప్రకటించాలని చూసినా అభ్యర్థుల ఎంపిక కసరత్తు ముందుకు సాగనందున మరోవారం రోజుల పాటు అభ్యర్థుల జాబితా అధికారికంగా ప్రకటించే అవకాశంఉంది. అనంతపురం జిల్లాకు సంబంధించి మొదటి జాబితాలో ధర్మవరం, శింగనమల, అనంతపురం, కళ్యాణదుర్గం లాంటి అసెంబ్లీ స్థానాలు లాంటివి ఉండే అవకాశం లేవని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. మొదటి జాబితాలో హిందూపురం నుంచి నందమూరి బాలకృష్ణ, ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్, >>2

## మూడు రాజ్యసభ స్థానాలు వైఎస్సార్సీకే

### - చీఫ్ విప్ ప్రసాదరాజు

**విజయవాడ,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి తమకు వ్యూహం ఉందని ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాద్‌రాజు అన్నారు. అసెంబ్లీలో తమకు మెజారిటీ ఉందని, మూడు రాజ్యసభ స్థానాలు తమకే వస్తాయని ప్రసాద్ రాజు ధీమా వ్యక్తం చేశారు. టిడిపి అడ్డదారులు తొక్కాలని,ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టాలని చూస్తోందని మండిపడ్డారు.
ప్రతిపక్షం అడిగే ఏ అంశంపై అయినా చర్చించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తర్వలోనే స్పీకర్ ఎమ్మెల్యేల అనర్హత పై నిర్ణయం తీసుకుంటారని ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాద్ రాజు చెప్పారు.ఆదివారం ఎన్టీవీతో చీఫ్ విప్ ప్రసాద్ రాజు మాట్లాడారు.ఉమ్మడి సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. బిఎసిలో సమావేశాల అజెండా ఉంటుంది.ఎన్ని రోజులు నిర్వహించాలనేది నిర్ణయిస్తారు.ప్రతిపక్షం అడిగే ఏఅంశం పైఅయినా చర్చించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.
మూడు నెలలకు చెందిన ప్రతిపాదనలతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఉంటుంది.మా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని మరోసారి ప్రజలకు వివరించటానికి ఈ వేదికను ఉపయోగించుకుంటాం అని ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాద్ రాజు తెలిపారు.వైసీపీ రెబల్ ఎమ్మెల్యేల అనర్హత పై పిటిషనర్‌గా నాకు వచ్చిన నోటీసులపై లిఖితపూర్వకంగా స్పీకర్‌కు వివరణ ఇచ్చారు.8వ తేదీన హాజరు కావాలని స్పీకర్ ఆదేశించారు.
త్వరలోనే స్పీకర్ అనర్హతపై నిర్ణయం తీసుకుంటారు. గతంలో ఎంఎల్‌సీ ఎన్నికల సందర్భంలో చోటు చేసుకున్న పరిణామాలు లాంటి పునారావృతమవుతాయని టిడిపి అభిప్రాయ పడుతుందన్నారు. అది జరిగే పనికాదన్నారు.



ఆదివారం ధన్‌బాద్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# వీడని చిక్కుముడి

>> తాడిపత్రి నుంచి జెసి అస్మిత్‌రెడ్డి, రాప్తాడు నుంచి పరిటాల సునీత, కదిరి నుంచి కందికుంట వెంకట ప్రసాద్, రాయదుర్గం నుంచి కాలవ శ్రీనివాసులు, పెనుకొండ నుంచి సవిత పేర్లను తెలుగుదేశం అధిష్ఠాన వర్గం ప్రకటించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటు లోక్ సభ స్థానాలు కానీ, అటు అసెంబ్లీ స్థానాల విషయంలో పలువురు అభ్యర్థులు పోటీ పడుతుండటం, అనంతపురం, గుంతకల్లు, ధర్మవరం స్థానాలను జనసేన అడుగుతుండటంతో అభ్యర్థుల ఎంపిక ముందుకు సాగడం లేదని తెలుస్తోంది. మాజీ మంత్రి జెసి దివాకర్‌రెడ్డి కుటుంబం రెండు సీట్లు కావాలని అడుగుతున్నప్పటికీ వారికి ఒకటే సీటు ఇస్తామని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తోంది. తాడిపత్రి అసెంబ్లీతోపాటు అనంతపురం లోక్ సభ లేదా, గుంతకల్లు అసెంబ్లీ స్థానాన్ని జెసి కుటుంబం అడిగింది. ఈ మధ్య చంద్రబాబుతో జెసి కుటుంబం చర్చలు జరిపినప్పుడు ఒక్క సీటుకు మించి ఇవ్వలేమని స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రతిపాదన మేరకు తాడిపత్రిస్థానానికి జెసి అస్మిత్‌రెడ్డి పేరును ఖరారు చేసినట్లు సమాచారం. గుంతకల్లు శాసనసభ స్థానానికి ప్రొఫెసర్ శ్రీకాంత్ పేరుతోపాటు కర్నూలు జిల్లాకు చెందిన ఒక వైఎస్సార్సీ కీలక నాయకుని పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గుంతకల్లు స్థానానికి మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, వెంకట శివుడు యాదవ్, పెరుమాళ్ల జీవానందరెడ్డి, పత్తి హిమబిందు పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. గుంతకల్లు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న జితేంద్ర గౌడ్‌కు టికెట్టు ఇచ్చేందుకు టిడిపి అధిష్ఠాన వర్గం మొగ్గుచూపడం లేదన్నది చర్చనీయాంశంగా మారింది. కళ్యాణదుర్గం స్థానానికి ప్రముఖ వ్యాపార వేత్త అలిమినేని సురేంద్రబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి కోడలు ఉన్నం వరలక్ష్మిపేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఆ స్థానంలో ఇద్దరు ముఖ్యనేతల మధ్య ఉన్న విభేదాలతో ఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత సురేంద్రబాబు పేరును టిడిపి అధిష్ఠాన వర్గం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. రాయదుర్గం స్థానానికి మాజీమంత్రి కాలవ శ్రీనివాసులుపేరు దాదాపు ఖరారైనట్లే. అయితే తప్పనిసరిపరిస్థితుల్లో అనంతపురంలోక్ సభకు కాలవ శ్రీనివాసులును పంపితే రాయదుర్గం స్థానానికి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన సిఐ శేఖర్, మాజీ జడ్పి చైర్మన్ పూల నాగరాజు పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అనంతపురం అర్బన్‌స్థానానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రభాకర్‌చౌదరితోపాటు మైనార్టీ నాయకులు కె.ఎం.జకీవుల్లా, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్‌పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అనంతపురం అర్బన్ స్థానానికి జనసేన పార్టీ తరఫున టిసి వరున్ ఆశిస్తున్నారు. అనంతపురం అర్బన్‌స్థానాన్ని జనసేనకే ఇస్తారా అన్నది స్పష్టత రావడంలేదు. తెలుగుదేశం పార్టీ తరఫున ప్రభాకర్ చౌదరిపేరు ప్రముఖంగా వినిపిస్తోంది. శింగనమల స్థానానికి టిడిపి తరఫున కొత్త వ్యక్తి బండారుశ్రావణి లేదా ఆయన కోడలు సిగ్మాపేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈ స్థానానికి బండారు శ్రావణి, ఎం.ఎస్.రాజులు ఆశిస్తున్నారు. అయితే బండారు శ్రావణికి టికెట్టు ఇవ్వద్దని ఆ నియోజకవర్గానికి చెందిన టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు ఇతర నాయకులు వ్యతిరేకిస్తుండటంతో టిడిపి అధిష్ఠాన వర్గం ఆలోచనలో పడినట్లు కొత్త వ్యక్తి విషయంలో పరిశీలన చేస్తున్నట్లు సమాచారం. ధర్మవరం స్థానానికి టిడిపి తరుపున పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, జనసేన తరుపున చిలకం మధుసూధన్‌రెడ్డిలు ఆశిస్తున్నారు. ధర్మవరం స్థానం విషయంలో యువనాయకుడు పరిటాల శ్రీరామ్ గట్టిగా పట్టుదలతో ఉన్నారని, మా కుటుంబానికి రెండు సీట్లు ఇవ్వకుండా ఒక సీటు ఇస్తామనుకుంటే అది ధర్మవరమే ఇవ్వాలని గట్టిగా అడుగుతున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కూడా పార్టీ అధినేతలతో ఉన్నసంబంధాలతో సీటు కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. పుట్టపర్తి స్థానానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, గట్టి పట్టుదలతో ఉన్నారు. తనకే సీటు వస్తుందని ఆశిస్తు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ స్థానంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కొడుకు లేదా కోడలుకు టికెట్టు ఇచ్చేందుకు టిడిపి అధిష్ఠాన వర్గం ఆసక్తి చూపాగానే కుటుంబీకులు నిరాకరిస్తున్నట్లు పల్లె రఘునాథరెడ్డికే సీటు ఇవ్వాలని ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పుట్టపర్తి స్థానానికి బలమైన బిసి అభ్యర్థి ఎవరైనా ఉన్నారా అన్న కోణంలో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మడకశిర శాసనసభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి ప్రతిపాదించిన అభ్యర్థికి టికెట్టు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు సునీల్‌కు టికెట్టు ఇవ్వాలని గట్టిప్రయత్నం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే ఈరన్న, గుండుమల తిప్పేస్వామిమధ్య విభేదాలు ఉండటంతో కొత్త వ్యక్తిని ఎంపిక చేసే అవకాశంకనిపిస్తోందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఏదిఏమైనా వైఎస్సార్సీ అభ్యర్థుల ఎంపిక పలు స్థానాల్లో ఖరారు కావడం, టిడిపి అభ్యర్థుల ఎంపిక ముందుకు సాగక పోవడం తెలుగుదేశంలో ఉత్కంఠ నెలకొంది. టికెట్లు ఆశించే అభ్యర్థులతోపాటు వారిమద్దతి దారుల్లోకూడా టెన్షన్ టెన్షన్‌తో రోజులు గడుపుతున్నారు. అభ్యర్థుల ఎంపిక త్వరగాపూర్తి చేయాలని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశిస్తున్నారు.



ఆదివారం మంగళగిరిలో జనసేనలో చేరిన బాలశౌరిని కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పవన్ కళ్యాణ్

# జనసేనలోకి బాలశౌరి

>> ఆదివారం జనసేనలో చేరిన సందర్భంగా ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ నేను వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడిచిన వ్యక్తిని. వైఎస్ ఎంతో గొప్ప వ్యక్తి రాజశేఖర్ రెడ్డితో ఏ నాయకుడిని పోల్చలేము. నేను రాజకీయాల్లో క్రమశిక్షణగా ఉంటాను కాబట్టి ఎవరికైనా నచ్చు తాను. అందరితో సన్నిహితంగానే ఉంటాను. వైయస్ హయంలో డెల్టాకు జీవనాధారమైన పులిచింతల ప్రాజెక్టును పూర్తి చేయగలిగాం. వైఎస్ జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందని భావించా. కాని దయాఫ్రం వాల్ రిపేరు పేరుతో రెండు సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల తెప్పించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది అని అన్నారు. కొన్ని కేంద్ర పథకాలకు మాచింగ్ గ్రాంట్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. అనేక సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకువచ్చా. అభివృద్ధి గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. అందుకే వైస్సార్సీ నుంచి పక్కకు వచ్చేసా. ఈ రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి చూస్తే బాధ కలుగుతుంది. అభివృద్ధి శూన్యంగా ఉంది. అందుకే ఈ రాష్ట్రం ఎవరి ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతుందో వారి తోనే పనిచేయాలని నిర్ణయించుకున్నా అని బాలశౌరి స్పష్టం చేశారు. వల్లభనేని బాలశౌరి జనసేనలో చేరడంతో బందరు జనసైనికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఏంచేశామో అదిచెప్పండి

>> లక్ష్య మన్నారు.దేశంలోని ప్రఖ్యాత ఐఐటీ సహా వివిధ సాంకేతిక సంస్థలలోని నిపుణులు దీనిపై త్వరలోనే నివేదిక సమర్పించనున్నారని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. ఐటీ కాన్సెప్ట్ సిటీల్లో మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. నిర్మాణంలో ఆర్కిటెక్చర్ యూనిక్‌గా ఉండాలన్నారు, ప్రతి కాన్సెప్ట్ సిటీకి సంబంధించి ప్రత్యేకమైన మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు.పాలసీలో ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలన్నారు.ఐటీ పాలసీ ప్రగతికి దోహదపడాలన్నారు, రాష్ట్రాభివృద్ధికి సహాయపడాలన్నారు. అన్ని అంశాలపై ఆలోచనలు చేసి మంచిపాలసీని మనందీసుకుని రావాలన్నారు. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అందుకే రాష్ట్రంలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి అన్ని విధాలుగా సహకారమందిస్తున్నామన్నారు, పల్నాడు, వెలిగొండ ప్రాజెక్టు ఆయకట్టు,రాయలసీమ,నెల్లూరు జిల్లాల అవసరాలు తీర్చేవిధంగా ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు. ఈ క్రమంలోనే మనం ఈ ఏడాది కీలకంగా పూర్తి చేయాలనుకుంటున్న ఆరు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు. సిఎం జగన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆరు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు ఆయనకు వివరించారు. అవుకు టన్నెల్–2పనులకుసంబంధించి సమయానికి పూర్తి చేస్తా మని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. వెలుగొండ టన్నెల్–1లో పూర్తిగాలైనింగ్ పూర్తయిందన్నారు. నిర్దిష్ట సమయం నాటికి టన్నెల్–1 ద్వారా నీటిని విడుదల చేస్తామని చెప్పారు. అమరావతి ప్రాంతా నికి వెళ్లే కరకట్ట రోడ్డు విస్తరణపై దృష్టి పెట్టాలని అధికారులను సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. పనులు వేగంగా ముందుకు సాగేలా తగిన చర్యలు తీసుకోవాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీని వల్ల అమరావతి వెళ్లడానికి పక్కెంది రహదారి సౌకర్యం ఏర్పాటవుతుందన్నారు. రాష్ట్రంలో జగనన్న కాలనీల్లో శాశ్వత మౌలిక సదుపాయాల ఏర్పాటుపైనా సిఎం జగన్మోహన్‌రెడ్డి సమీక్షను నిర్వహించారు. దాదాపు రూ.30వేల కోట్లకు పైగా మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రామయపట్టణం, మచిలీ పట్టణం, భావనపాడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల నిర్మాణంపై సిఎం జగన్మోహన్‌రెడ్డి సమీక్షను నిర్వహించాం. గ్రామ స్వరాజ్యానికి అర్ధం చెప్పే విధంగా తమ ప్రభుత్వ పాలనను అందిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రగతిలో విప్లవాత్మక మార్పు తీసుకుని రావాలన్నది తమ ఉద్దేశం అనా న్నరు. అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను

# ఉద్యోగుల భద్రతలో స్పందించని ప్రభుత్వాలు

## ఉద్యోగుల సంఘం నాయకుడు బొప్పరాజు

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల భద్రత విషయంలో ప్రభుత్వాలు తగిన రీతిలో స్పందించడం లేదని ఏపీజేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రశ్నించారు.అరాచకశక్తులు ఉద్యోగుల ఇళ్లపై దాడిచేస్తున్నాయంటే, అధికారులను దైర్యం హత్య చేస్తున్నాయంటే ఇది ఎంతమాత్రం సహించరాని విషయం అన్నారు.విశాఖ జిల్లాలో తహసీల్దార్ సనపల రమణయ్య హత్యను ఖండిస్తూ ఉద్యోగుల సంఘాలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉద్యోగులకు విధి నిర్వహణలో పూర్తి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఉద్యోగులు నినాదాలు చేసారు.ఈ సందర్భంగా బొప్పరాజు వెంకటేశ్వర్లురావు మాట్లాడుతూ ఒక రెవెన్యూ అధికారిని నేరుగా ఇంటికి వెళ్లి చంపడం ప్రజాస్వామిక వ్యవస్థను అపహస్యం చేసే విధంగా ఉందన్నారు.దోషులను వదిలేస్తే ఇలాంటి ఘటనలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.రెవెన్యూ ఉద్యోగి హత్యపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు.ఈ కేసులో నిందితులను బెయిలులో రాకుండా నిర్బంధంలో ఉంచాలన్నారు. ఈ దుర్మార్గపు విషయంలో కఠి నంగా వ్యవహరించాలన్నారు.కీలకశాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులకు రక్షణ కల్పించాలని పలువురు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేసారు.ఉద్యోగుల భద్రత కల్పన విషయంలో సిఎం జగన్ తక్షణ స్పందన చట్టాన్ని తీసుకుని రావాలన్నారు.తహసీల్దార్ రమణయ్య హత్యకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ సంఘాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించాయి.రెవెన్యూ ఉద్యోగ సంఘాలు ఈ ఘటనపై నిందితులను కఠినంగా శిక్షించాలని, రక్షణ కల్పించాలని ఆందోళన చేసారు.

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:04/02/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 513663
2nd Prize Rs.7000/- 11821
3rd Prize Rs.3500/-
03902 06680 08586 42944 46435
49422 51963 88615 92253 94601
4th Prize Rs.200/-
1834 2121 2216 3324 3493 3782 7384
7601 8019 9848
5th Prize Rs.100/-
0424 1019 1792 2020 3579 4045 4272
4471 9551 9748
6th Prize Rs.50/-
0149 1847 3019 4714 6355 7836 9153
0439 1920 3030 4752 6393 7899 9226
0500 1964 3194 5210 6540 7936 9311
0534 1968 3225 5291 6556 8034 9387
0626 2045 3269 5296 6809 8144 9436
0632 2115 3280 5351 6816 8214 9481
0804 2130 3358 5404 6960 8323 9508
0806 2367 3390 5422 7114 8405 9639
0983 2371 3415 5454 7120 8428 9719
1084 2391 3571 5697 7195 8560 9925
1356 2640 3622 6007 7520 8574
1466 2667 3826 6053 7573 8900
1536 2731 3864 6064 7635 8996
1549 2766 3920 6112 7659 9084
1712 2799 4502 6250 7762 9106

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 137892
2nd Prize Rs.7000/- 27231
3rd Prize Rs.3500/-
17538 36497 43030 45406 64149
83788 85585 87434 92383 96033
4th Prize Rs.200/-
3260 4529 4639 5179 5624 5919 6155
7002 7507 9970
5th Prize Rs.100/-
0745 1251 1297 3910 6980 7760 8090
8640 8931 9889
6th Prize Rs.50/-
0028 1010 2847 4255 5645 7375 9066
0047 1166 2953 4412 5942 7464 9110
0320 1232 3009 4503 6101 7857 9193
0417 1244 3026 4579 6129 7971 9320
0499 1473 3185 4643 6275 8071 9358
0549 1541 3222 4906 6279 8074 9372
0586 1576 3267 4951 6341 8123 9401
0597 1825 3364 5046 6478 8337 9496
0634 2024 3383 5054 6536 8457 9500
0664 2262 3393 5132 6613 8470 9646
0667 2268 3394 5162 6639 8569
0709 2397 3399 5296 6646 8581
0803 2520 3502 5297 6789 8653
0851 2712 3612 5530 6882 8740
0959 2808 3692 5583 6955 8918

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:04/02/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 349531
2nd Prize Rs.7000/- 29398
3rd Prize Rs.3500/-
03047 23486 36351 68627 75489
78556 79528 83776 85645 94965
4th Prize Rs.200/-
0884 1145 3911 3948 4266 6185 8558
8642 9533 9658
5th Prize Rs.100/-
0082 0613 1684 3143 6206 7027 7085
7381 7767 8604
6th Prize Rs.50/-
0037 1406 2374 4203 5174 7729 9268
0087 1518 2515 4276 5292 7805 9337
0125 1529 2686 4317 5344 7819 9387
0147 1554 2986 4531 5500 7835 9394
0284 1577 2989 4534 5511 7923 9413
0362 1617 2994 4536 5526 7947 9464
0537 1663 3214 4682 5572 7992 9615
0564 1948 3258 4747 5837 8070 9823
0622 2006 3259 4760 6261 8126 9898
0778 2052 3500 4795 6440 8185 9929
0913 2131 3681 4884 6786 8216
0990 2175 3832 5071 7039 8919
1034 2257 3854 5103 7115 9000
1209 2272 3897 5120 7297 9125
1258 2288 4090 5154 7495 9153

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 254107
2nd Prize Rs.7000/- 03916
3rd Prize Rs.3500/-
03787 05706 06962 11118 18374
18450 31772 72238 85298 91743
4th Prize Rs.200/-
0665 3473 5295 5468 6725 7482 8069
8360 8872 8915
5th Prize Rs.100/-
1404 1675 3348 4411 4596 4838 5097
5203 6781 7884
6th Prize Rs.50/-
0121 1863 2882 4177 6004 7242 9166
0154 1884 2932 4205 6036 7307 9476
0486 1924 3001 4273 6122 7389 9496
0724 1969 3049 4443 6336 7426 9551
0984 1970 3100 4508 6357 7573 9661
1082 2018 3265 4515 6412 7593 9740
1172 2043 3267 4526 6488 7616 9840
1262 2061 3531 4678 6516 7746 9854
1383 2183 3558 4735 6696 8013 9872
1506 2240 3645 4749 6702 8044 9938
1520 2394 3652 4829 6729 8313
1555 2504 3691 4866 6766 8701
1577 2608 3709 5263 6984 8794
1710 2834 4046 5702 7127 8877
1734 2879 4091 5987 7237 9034

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:04/02/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 444224
2nd Prize Rs.7000/- 15960
3rd Prize Rs.3500/-
19567 22111 22239 30197 34665
48572 65600 73089 87201 87576
4th Prize Rs.200/-
0436 0531 2880 3288 5578 6457 6835
7189 7559 9907
5th Prize Rs.100/-
1137 1494 2481 2707 4844 5040 5803
5940 6637 6717
6th Prize Rs.50/-
0132 2353 4022 4909 6524 7711 9030
0418 2480 4083 4943 6614 7734 9456
0489 2506 4151 5151 6684 7759 9537
0528 2528 4206 5209 6747 7911 9603
0566 2621 4283 5212 6783 7987 9605
0699 2681 4358 5219 6859 8067 9648
0757 2719 4463 5452 6898 8313 9759
1007 2852 4480 5497 6939 8375 9821
1164 2878 4535 5540 6961 8568 9871
1266 2896 4664 5596 6996 8749 9985
1358 2964 4714 5636 7249 8789
1753 3180 4742 5701 7265 8799
1846 3325 4744 6005 7288 8957
1862 3706 4836 6052 7529 8962
2306 4008 4842 6408 7628 9018

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 836425
2nd Prize Rs.7000/- 92361
3rd Prize Rs.3500/-
11932 20763 34372 35580 41372
46462 51135 59630 61867 71820
4th Prize Rs.200/-
0731 0741 0929 1850 2768 3995 5513
6204 8509 8987
5th Prize Rs.100/-
0144 0206 0770 1116 1838 3378 3562
6741 6753 8623
6th Prize Rs.50/-
0121 2092 2987 4778 6281 7887 9397
0169 2122 3039 4794 6366 7903 9439
0288 2141 3045 4901 6440 8035 9519
0844 2162 3053 5113 6540 8275 9552
1219 2196 3368 5236 6545 8400 9556
1337 2203 3584 5293 6661 8757 9626
1356 2239 3619 5559 6681 8912 9753
1361 2267 3740 5630 6729 8924 9825
1399 2352 3880 5716 6907 9076 9915
1627 2423 3927 5820 6919 9106 9944
1635 2425 3958 6005 6958 9139
1793 2476 4264 6073 7125 9140
1897 2500 4271 6169 7242 9175
1922 2857 4705 6173 7369 9212
1936 2897 4767 6271 7638 9247

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:04/02/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 995790
2nd Prize Rs.7000/- 83620
3rd Prize Rs.3500/-
11011 19046 25746 26926 51412
53308 65374 83306 88723 94365
4th Prize Rs.200/-
0493 2020 2310 2723 3001 5065 5567
6368 6969 8454
5th Prize Rs.100/-
0087 0558 0604 0782 1355 2326 4629
4635 7229 9743
6th Prize Rs.50/-
0404 1886 3712 4830 6382 7564 8972
0419 2027 3749 4935 6440 7580 9065
0525 2046 3757 5003 6470 7689 9182
0599 2052 3790 5126 6806 7825 9189
0920 2132 3813 5412 6942 8009 9361
1079 2283 3864 5508 6948 8063 9481
1276 2519 3873 5532 7024 8068 9608
1277 2555 3944 5635 7054 8419 9731
1322 2729 4029 5828 7073 8463 9873
1448 3042 4059 5906 7143 8542 9946
1486 3047 4182 5985 7232 8544
1547 3174 4222 6023 7234 8623
1747 3389 4642 6057 7283 8757
1771 3575 4783 6201 7307 8765
1776 3681 4786 6359 7542 8919

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 782735
2nd Prize Rs.7000/- 80120
3rd Prize Rs.3500/-
10379 13564 22705 51925 62334
70384 81355 89136 96197 99013
4th Prize Rs.200/-
0037 0778 0963 2383 3677 3951 6233
7020 8288 9921
5th Prize Rs.100/-
0264 1287 4999 5103 5485 6401 6798
7313 7445 8557
6th Prize Rs.50/-
0255 2154 3349 4990 6662 8116 9442
0420 2195 3461 4998 6685 8252 9495
0465 2221 3467 5083 6716 8523 9520
0651 2260 3738 5242 6831 8543 9537
0723 2437 3909 5402 7380 8564 9568
0984 2628 4047 5586 7381 8584 9654
1270 2713 4330 5684 7472 8802 9798
1293 2729 4406 5687 7475 8862 9813
1413 3017 4408 5723 7496 9035 9822
1536 3070 4438 5839 7525 9090 9890
1681 3101 4537 5950 7542 9145
1758 3150 4610 6535 7570 9197
1971 3163 4702 6561 7927 9264
2054 3174 4707 6656 8058 9277
2125 3207 4826 6657 8079 9354

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:04/02/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 624349
2nd Prize Rs.7000/- 63958
3rd Prize Rs.3500/-
08056 08295 17873 18761 30102
32043 46211 54799 84306 87119
4th Prize Rs.200/-
0517 3329 3378 4021 5231 5848 6607
6663 6722 6805
5th Prize Rs.100/-
1361 2523 2978 3443 4471 4731 4915
5874 7289 8541
6th Prize Rs.50/-
0185 1764 3519 5161 6763 8118 9312
0444 1905 3568 5549 6847 8140 9492
0494 1966 3851 5797 7140 8238 9531
0560 2010 3919 5906 7330 8283 9540
0573 2200 3967 5918 7332 8355 9576
0660 2373 4186 5961 7350 8373 9733
0694 2502 4318 5971 7371 8457 9754
0841 2504 4324 6125 7491 8525 9817
0977 2813 4511 6131 7514 8645 9885
1016 2862 4610 6134 7539 8764 9920
1054 3036 4642 6156 7643 8952
1269 3046 4722 6201 7715 9023
1335 3188 4837 6371 7806 9028
1362 3377 4987 6649 7952 9125
1719 3481 5019 6698 8077 9239

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 138307
2nd Prize Rs.7000/- 56935
3rd Prize Rs.3500/-
46680 57340 58166 60156 61561
67663 69985 83515 86291 88169
4th Prize Rs.200/-
2361 3232 4356 5461 6292 6877 7477
9194 9226 9235
5th Prize Rs.100/-
0305 0893 3894 4283 5034 5237 5435
5590 5878 8092
6th Prize Rs.50/-
0019 1959 3642 5437 6899 8563 9204
0115 2042 3970 5528 7221 8591 9304
0133 2059 4012 5530 7278 8611 9376
0162 2224 4324 5619 7285 8671 9416
0242 2234 4423 5630 7671 8704 9468
0348 2424 4449 5663 7716 8729 9552
0404 2435 4480 5866 7721 8836 9753
0773 2455 4658 5985 7775 8873 9785
0821 2501 4689 6064 7801 8891 9840
0850 2530 4799 6072 7975 8950 9976
1269 3103 4840 6123 8347 8953
1278 3145 4898 6214 8350 8998
1536 3323 4936 6269 8391 9038
1605 3482 4991 6587 8436 9040
1804 3546 5365 6632 8483 9127

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:04/02/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 859712
2nd Prize Rs.7000/- 72254
3rd Prize Rs.3500/-
15911 26483 37472 37866 48558
59205 61352 83152 94560 94809
4th Prize Rs.200/-
0776 1428 1978 3557 4782 5672 6427
6884 8607 9699
5th Prize Rs.100/-
0831 1918 2171 2206 2786 3014 3883
5161 5717 9479
6th Prize Rs.50/-
0020 1481 3052 4276 6179 7401 8797
0141 1600 3187 4394 6328 7405 8842
0156 1610 3485 4398 6394 7639 8979
0262 1871 3491 4426 6422 7661 9027
0415 1942 3507 4469 6434 7681 9029
0433 1992 3584 4746 6542 7995 9122
0453 2174 3767 4757 6571 8022 9215
0586 2302 3971 4799 6594 8023 9744
0609 2343 4006 5185 6633 8033 9819
0816 2509 4118 5321 6803 8041 9887
0909 2568 4182 5604 6955 8099
1008 2626 4208 5794 7305 8209
1192 2775 4245 5827 7333 8273
1200 2963 4269 6010 7346 8323
1412 3020 4270 6153 7358 8662

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 214347
2nd Prize Rs.7000/- 58293
3rd Prize Rs.3500/-
14591 25333 36438 47348 58864
69515 71390 71764 82751 93839
4th Prize Rs.200/-
0369 0453 0691 1119 2283 3522 4094
6822 7541 7588
5th Prize Rs.100/-
3594 3792 4640 5202 5240 6022 6974
7083 7282 9331
6th Prize Rs.50/-
0063 1415 2596 3913 5556 7297 9292
0226 1480 2628 4007 5623 7368 9433
0259 1642 2696 4012 5696 7387 9454
0282 1687 2722 4041 5793 7401 9501
0353 1753 2803 4063 5987 7437 9566
0558 1776 2899 4248 6001 7455 9598
0615 1891 2920 4384 6046 7497 9656
0671 2078 2955 4617 6261 7563 9778
0736 2095 3065 4655 6265 7687 9890
0822 2096 3191 4790 6282 7789 9993
0827 2127 3311 4860 6333 7810
0910 2379 3459 5246 6489 7873
1049 2400 3609 5284 6509 8608
1171 2420 3734 5300 6990 8719
1244 2530 3783 5482 7117 9224

# ఇరిగేషన్‌శాఖను కెసిఆర్ సర్వనాశనం చేశారు

## తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** తెలంగాణ ఇరిగేషన్ వ్యవస్థను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సర్వనాశనం చేశారని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. రెండు టిఎంసిల కోసం కెసిఆర్ కాళేశ్వరం కట్టారని ఆరోపించార. 95వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు కూలిపోయే ప్రమాదంలో ఉందని విమర్శించారు. వేల కోట్లు ఖర్చు చేసినా ఎకరంకు కూడా నీరు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డికి సహకరించడానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసమే కెసిఆర్ హైలెవల్ మీటింగ్‌కు హాజరు కాకుండా ఉన్నాడని దీనితో రోజుకు 8టిఎంసిలు కృష్ణానదిలో మనం వాటా కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. జగన్ నీళ్ళుఎత్తుకొని పోతుంటే ఏకాంత చర్చలో కెసిఆర్ మునిగిపోయారని విమర్శించారు.

# ఎడతెగని చర్చలు

>> ఇవ్వాలని పట్టుబట్టినట్లు సమాచారం,అయితే తమ పార్టీలో ఈ పర్యాయం ఆశావహులు ఎక్కువగా ఉన్నారని, వైకాంగ్రెస్‌పార్టీ నుంచి వలస వచ్చే వారికి సీట్లు కేటాయింపు అంశాన్ని ఈ సందర్భంగా తాను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చంద్రబాబు పవన్‌కు వివరించినట్లు సమాచారం.ఈ క్రమంలో చంద్రబాబు,పవన్‌ల మధ్య భేటీకి బ్రేక్ పడింది. ఇవాళ్టి ఈ భేటీ అర్ధాంతరంగా ముగుస్తుందనుకున్న తరుణంలో అనుహ్యంగా చంద్రబాబు,పవన్ రెండవ పర్యాయం భేటీ అయ్యారు. ఈ పర్యాయం జనసేనాని పవన్ తన వాదనపై స్థిరంగా వాదించారు.అయితే రాజకీయంగా ప్రజలు జనసేన, టిడిపి పొత్తువైపు ఆసక్తి చూస్తున్నప్పుడు సీట్లు దగ్గర పేచీ సరికాదని చంద్రబాబు వాదించారు.జనసేనకు 25 నుంచి 27 వరకు సీట్లు సర్దుబాటు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చంద్రబాబు పవన్‌కు చెప్పారంటున్నారు.ఇందుకు ఆయన చెప్పిన కారణాలకు పవన్ మొత్తపడ్డారంటున్నారు.మొత్తం మీద చంద్రబాబు,పవన్ మధ్య సుదీర్ఘ సమయంలో తర్జనభర్జనలు జరిగాయంటున్నారు.విశాఖతో పాటు ఉమ్మడి గోదావరి,గుంటూరు,కృష్ణా జిల్లాల్లో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలనే వాదన పవన్ కల్యాణ్ చేసారంటున్నారు.చివరికి చంద్రబాబు,పవన్ ఒక అవగాహనకు వచ్చారంటున్నారు.నాలుగు రోజులుగా హైదరాబాద్‌లోనే చంద్రబాబు,పవన్ కల్యాణ్‌లు తమ,తమ పార్టీల అభ్యర్దుల ఎంపికకు సంబంధించి విడివిడిగా కసరత్తు చేసారు.ఈ క్రమంలో విజయవాడలో ఈ రోజు ఉండవల్లిలోని చంద్రబాబు నివాస గృహంలో పవన్,చంద్రబాబు బేటీ అయ్యారు.ఈ బేటీలో సీట్లు సర్దుబాటుపై వారు ఒక అవగాహనకు వచ్చారు.జనసేన పోటీ చేయాలనుకున్న స్థానాల్ల తెలుగుదేశం పార్టీ ఆశావహులుకు నచ్చజెప్పి వారి రాజకీయ భవిష్యత్తుకు ఆ పార్టీ అధిష్టానం హామీ ఇవ్వనుండగా తెలుగుదేశం పోటీ చేసే స్థానాల్లో జనసేన ఆశావహులకు నచ్చచెప్పి వారి రాజకీయ భవిష్యత్తుకు ఆ పార్టీ అధిష్ఠానం హామీని ఇవ్వనుంది.ఇరు పార్టీలు నచ్చ చెప్పాక మంచి రోజు చూసుకుని స్థానాలు ప్రకటించే ఆలోచనలో చంద్రబాబు,పవన్ ఉన్నారంటున్నారు.ఈ క్రమంలోనే ఉభయ పార్టీల అభ్యర్దులను ఈ నెల 14న ప్రకటిస్తారంటున్నారు.ఆదే సందర్భంలోను బందరు పార్లమెంటు నుంచి ఎంపీ వల్లభనేని శౌరి పోటీ చేసే అంశం, రాజోలు, రాజానగరం, తెనాలి అసెంబ్లీ అంశాల్లో జనసేన పార్టీ చేసే అంశంపైన చంద్రబాబు, పవన్ భేటీలో కీలకచర్చ జరిగిందంటున్నారు. తెనాలి విషయంలో పవన్ వెనక్కి తగ్గారంటున్నారు.ఈ భేటీలో నాలుగు పార్లమెంటు స్థానాలను జనసేనకు కేటాయించే విషయంలోను చర్చ జరిగిందంటున్నారు.

# విశాఖపై విషం చిమ్మొద్దు

>> ఫణంగా పెట్టవద్దని ఎల్లో మీడియాకు మరోసారి ఆయన హితవు పలికారు. సిఎం జగన్‌ను ప్రజలంతా ఆదరిస్తున్నారన్నారు. అందుకే సిఎం సభలకు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారని ఆయన చెప్పారు. ఎల్లో మీడియా ప్రజల దృష్టి మళ్లించడానికి విశ్వ ప్రయత్నం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి సంబంధించి ఎలా సన్నద్ధంకావాలో పార్టీ కేడర్ ఎలా పనిచేయాలన్న దానిపై సిఎం జగన్ ఇటీవల సిద్ధం పేరుతో శంఖారావం పూరించారన్నారు. పథకాల కొనసాగింపు ఆయన వల్లే సాధ్యమని, అందుకే సభలకు విశేష స్పందన లభిస్తోందని ఆయన చెప్పారు. విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటుకు కావాల్సిన భూమని ఎప్పుడో ఇచా ్చమని మంత్రి తెలిపారు. కేంద్రానికి భూమి అప్పగించడంపై కలెక్టర్ అన్ని వివరాలు చెప్పారన్నారు. జనవరి మొదటి వారంలోనే కేంద్రానికి భూమి అందజేశామని ఆయన తెలిపారు. భూమి ఇవ్వలేదని, కేంద్రం చెబితే మేమేం చేస్తామని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలు కోసమే కేంద్రంతో సయోధ్య కొనసాగిస్తున్నామన్నారు. చంద్రబాబు మాదిరిగా డబ్బులు ఇస్తూ అడ్డంగా దొరికిపోలేదని, రాత్రికి రాత్రి పారిపోయి రావడం వంటివి చేసే రకం కాదని మంత్రి గుడివాడ స్పష్టంచేశారు.

**నా తలరాత జగన్ రాస్తారు..**

అందరీ తలరాత భగవంతుడు రాస్తే, నా తలరాత జగన్‌రాస్తారని రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు. నా రాజకీయ జీవితంపై సిఎం జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా , దాన్నీ ఆచరించడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన ప్రకటించారు. నా రాజకీయ గురించి ముఖ్యంగా ఎల్లో మీడియా ఆందోళన పడాల్సిన అవసరంలేదన్నారు. మా కుటుంబం మూడు తరాలుగా రాజకీయాల్లో ఉందన్నారు 28 ఏళ్ల వయస్సులో ఎంపీగా పోటీ చేసి ఓడిపోతే జిల్లా పార్టీ అధ్యక్షుడిగా చేశారన్నారు. ఆ తర్వాత 33 ఏళ్లకే ఎమ్మెల్యేగా చేసి, 38 ఏళ్లకు మంత్రిని చేశారని ఆయన చెప్పారు. సీఎం జగన్ కోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 05-02-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
దశమి సా.5.26, అనూరాధ ఉ.7.53,
వ.మ.1.25-3.00, దు.మ.12.52-1.38,
2) మ.3.09-3.55, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.9.20-10.10
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** దుర్భ్యాసాలవైపు మనస్సు మళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోండి. కీళ్ల నొప్పులు బాధిస్తాయి

**వృషభం :** ఆహార, ఆరోగ్య నియమాలు పాటించడం చెప్పదగినది. వాహనయోగం.

**మిథునం :** వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం.

**కర్కాటకం :** రాజీ యత్నాలతో కొంతమంది మీ మనస్సును మార్చే ప్రయత్నాలను చేస్తారు.

**సింహం :** కోర్టు కేసులు ఎంతకీ తెగకుండా ఉన్న వివాదాలపైన దృష్టిని కేంద్రీకరిస్తారు.

**కన్య :** సంతానం యొక్క పురోభివృద్ధి మీకు మనోధైర్యాన్నిస్తుంది. చర్చలు, ప్రయాణాలు ఉపకరిస్తాయి.

**తుల :** అవసరాలకు తగినటువంటి ధనాన్ని కలిగి ఉంటారు. ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**వృశ్చికం :** వృత్తి,ఉద్యోగ వ్యాపారాల పరంగా సాధారణ ఫలితాలు సాధిస్తారు. ఇష్ట దైవాన్ని దర్శిస్తారు.

**ధనుస్సు :** బంధువర్గం మీ పరిధులలో లేని పనులను చేసి పెట్టమని మీపై వత్తిడి తెస్తారు.

**మకరం :** శుభకార్యాలలో పాల్గొంటారు. రహస్య పద్దులు వెలుగు చూస్తాయి.


**కుంభం :** అధిక వడ్డీలకు ఋణాలు తీసుకునే సూచనలు, వృత్తి, ఉద్యోగాల పరంగా అనుకూలం.

**మీనం :** క్రయవిక్రయాలలో నిదానం అవసరం. రాజకీయంగా మీ పలుకుబడి పెరుగుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్

# ఏడు అవతారాలున్న ఆంధ్రప్రదేశ్ దివ్యప్రదేశం

## కలియుగంలో నామసంకీర్తనతోనే భగవంతుని కృప: ధార్మిక సదస్సులో స్వామీజీల అనుగ్రహభాషణం



**తిరుమల,ఫిబ్రవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** పూర్వ యుగాల్లో యజ్ఞయాగాది క్రతువులు చేస్తే మోక్షం లభించేదని, కలియుగంలో నామసంకీర్తన చేస్తే భగవంతుని కృప తప్పక కలుగుతుందని టిటిడి తిరుమల పెద్దజీయర్‌స్వామి తెలిపారు. భగవన్నామ స్మరణతోనే భక్తులు తమ కష్టాలను దూరం చేసుకుని, ముక్తిమార్గం వైపు పయనించవచ్చున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పీఠాధిపతులు, మఠాధిపతులను ఆహ్వానించి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత ధార్మిక సదస్సు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. స్వామీజీలు ఆయా సాంప్రదాయాల్లో ధర్మప్రచారం చేస్తున్నారని, వారి విలువైన సూచనలు తీసుకుని టిటిడి మరింతగా ధర్మప్రచారం చేస్తుందని తెలియజేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి గతంలో ధార్మిక సదస్సులు నిర్వహించి, వినూత్నమైన ధర్మప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని చెప్పారు. తిరుమలలో జరుగుతున్న మూడురోజుల ధార్మిక సదస్సులో రెండవరోజు ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులుతో బాటు పెద్దజీయర్, చిన్నజీయర్‌స్వాములు తమతమ అభిప్రాయాలను వెల్లడించారు. ధార్మికసదస్సులో ఇంత పెద్దసంఖ్యలో స్వామీజీలు పాల్గొనడం శుభసూచికమన్నారు. వేదవిద్యను మరింత విస్తృతంగా ప్రచారం చేయాలని విద్యావల్లభతీర్థస్వామి తెలిపారు. గోసంరక్షణకు టిటిడి చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని, ధార్మిక ప్రచారం కోసం ఇఒ ధర్మారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో టిటిడి అనేక కార్యక్రమాలనునిర్వహిస్తోందన్నారు. మతమార్పిడులను అడ్డుకునేందుకు కార్యక్రమాలను బాధ్యతగా చేపట్టాలని మన్నార్‌గుడి స్వామి తెలిపారు. ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి దక్షతతో మతమార్పిడులను అడ్డుకునే కార్యక్రమాలు నిర్వహిస్తే మేమంతా మద్దతునిస్తామన్నారు. ప్రపంచంలోనే హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తున్న ఏకైక సంస్థ టిటిడియేఅని సగర్వంగా చెప్పగలమన్నారు. ఏడు అవతరాలు ఉన్న ఆంధ్రప్రదేశ్ దివ్యప్రదేశమని, వీటి మీదుగా ఒక కారిడార్ ఏర్పాటుచేయాలని కమలానంద భారతి స్వామి అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రపంచంలోని హిందువులకు భగవంతుడిచ్చిన వరం టిటిడి అన్నారు. మూడుసంవత్సరాలు ముందుగానే టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అయ్యివుంటే బావుండేదని, ధర్మప్రచారంలో భాగంగా గతంలోనే పెనుమార్పులకు కరుణాకర్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. వైవిధ్యభరితమైన ఏకో విధానం నెలకొన్న ప్రాంతంగా గుర్తింపు పొందిన తిరుమలలో నూతన కట్టడాలు లేకుండా నిర్ణయం జరగాలన్నారు. శ్రీవారి సేవకు ముస్లిం భక్తులను అనుమతించాలన్న టిటిడి ఇఒ ధర్మారెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తెలుగురాష్ట్రాల్లో గ్రామగ్రామాన సంకీర్తననామ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, ఒంటిమిట్ట ఆలయంలో అట్టడుగు వర్గాల వారిని భాగస్వామ్యం చేసేలా కార్యక్రమాలను నిర్వహించాలని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సౌందర్యరాజన్ తెలిపారు. తెలుగురాష్ట్రాల్లో లక్షలాది ఆలయాలు ఉన్నాయని, నూతనంగా ఆలయాలను నిర్మించనవసరం లేదన్నారు. ఉన్న ఆలయాలు ధ్వారా ధర్మపరిరక్షణ చేస్తేచాలన్నారు. ధర్మపరిరక్షణబాధ్యత పూర్తిగా టిటిడిపైనే ఉంచడం భావ్యం కాదని, అన్ని ఆలయాల పాలకమండళ్ళు, నిర్వాహకులు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. ఇంకా ఈ సమావేశంలో స్వామీజీలు ఇచ్చే సూచనలు, సలహాలు తూచా తప్పకుండా పాటిస్తామని పాలకమండలి తరపున మాట ఇస్తున్నామని ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి ముక్తకంఠంతో అభిప్రాయం తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్వీవేదవర్సిటి ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, సిఇ నాగేశ్వరరావు, సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవి, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ ఆకెళ్ళ విభీషణశర్మ, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్‌అధికారి రాజగోపాల్, హెచ్‌డిపిపి కార్యదర్శిసోమయాజులు,దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు పాల్గొన్నారు.

# నేరాభియోగం చేసి,సాక్ష్యం అందుకు భిన్నంగా చెబుతారా!

## ఫిర్యాదుదారుపై మండిపడ్డ విజయవాడ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్

**విజయవాడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి :** విజయవాడ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటుఅవినీతి అభియోగం కేసులో సాక్షి వ్యవహార సరళిని తీవ్రంగా తప్పుబట్టింది.ఒక వ్యక్తిపై ఫిర్యాదు ఇచ్చి తరువాత అది తప్పు అంటే తీవ్ర నేరమని వ్యాఖ్యానించింది.ఓ అధికారి తన నుంచి లంచం తీసుకున్నారంటూ ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తే, అందుకు విరుద్ధంగా సాక్ష్యం (హోస్టైల్) చెప్పడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఆ వ్యక్తి తప్పుడు సాక్ష్యం చెప్పినందుకు ఐపీసీ సెక్షన్లు 191, 193 కింద ప్రాసిక్యూట్ చేయాలని విజయవాడ ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానాన్ని ఆదేశించింది. అతడిపై విజయవాడ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు మూడు వారాల్లోగా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించింద కాగా అవినీతి నిరోధక చట్టం (పీసీ యాక్ట్)లో నిసెక్షన్ 7, సెక్షన్ 13 (1)(డీ), 13(2) కింద అధికారికి ఏసీబీ కోర్టు విధించిన శిక్షను హైకోర్టు సవరించింది. సెక్షన్ 7 కింద లంచం తీసుకున్నట్లు నిరూపిస్తే సరిపోదని, అధికారిని పట్టుకున్న తేదీకి ముందు, లేదా ఆ పట్టుకున్న రోజుకు, ఫిర్యాదుదారుకు సంబంధించి అధికారికంగా మేలు (అఫీషియల్ ఫేవర్) అన్నది పెండింగ్‌లో ఉండాలంది. అయితే సదరు అధికారిని పట్టుకునే రోజుకు ఫిర్యాదుదారు విషయంలో అధికారిక మేలనేది పెండింగ్‌లో ఉన్నట్లు ఏసీబీ నిరూపించలేదని, అందువల్ల సెక్షన్ 7 వర్తించదని స్పష్టం చేసింది.అందువల్ల సెక్షన్ 7 కింద అధికారికి ఏసీబీ ప్రత్యేక కోర్టు విధించిన శిక్షను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. అయితే నేరపూరిత దుష్ప్రవర్తనకు పాల్పడినం దుకు ఏసీబీ ప్రత్యేక కోర్టు విధించిన శిక్షను ఖరారు చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ అడుసుమల్లి వెంకట రవీంద్రబాబు ఇటీవల తీర్పు వెలువరించారు. ఎస్ చంద్రశేఖర్ 2003 వరకు మచిలీపట్నం పురపాలక కార్యాలయంలో శానిటరీ అండ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. ఈ క్రమంలో చంద్రశేఖర్ తనను రూ.5వేలు లంచం అడిగారంటూ ఎం మురళీధర్ అనే వ్యక్తి ఏసీటీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇంటి వద్ద లంచం తీసుకుంటుండగా చంద్రశేఖర్‌ను ఏసీబీ పట్టుకుంది. ఆయనపై పీసీ యాక్ట్‌లోని సెక్షన్ 7, సెక్షన్ 13(1)(డీ), 13(2) కింద కేసు నమోదు చేశారు. ఈ కేసుపై ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఫిర్యాదుదారు అయిన మురళీధర్‌ను కూడా కోర్టు విచారించింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌పై తాను చేసిన ఆరోపణలన్నీ తప్పని మురళీధర్ సాక్ష్యం చెప్పారు. అందరినీ విచారించిన అనంతరం ఏసీబీ కోర్టు చంద్రశేఖర్‌కు సెక్షన్ 7 కిందఏడాది సాధారణ జైలు శిక్ష రూ.1,000 జరిమానా, సెక్షన్ 13 కింద ఏడాది జైలు, రూ.2 వేల జరిమానా విధిస్తూ 2007లో తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ చంద్రశేఖర్ అదే ఏడాది హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు. ఈ అప్పీల్ ఇటీవల న్యాయమూర్తి జస్టిస్ ఏవీ రవీంద్రబాబు ముందు తుది విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ఫిర్యాదుదారు తప్పుడు సాక్ష్యం చెప్పారని ఆయనకు తెలిసింది. ఇలా చేసినందుకు ఫిర్యాదుదారు అయిన మురళీధర్ పై ఏసీబీ కోర్టు ఛీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేసి ఉండాల్సిందని న్యాయమూర్తి తన తీర్పులో అభిప్రాయపడ్డారు. తప్పుడు సాక్ష్యం చెప్పినందుకు ఫిర్యాదుదారు ప్రాసిక్యూషన్ ఎదుర్కోవాల్సిందేనని తేల్చిచెప్పారు.

# మరోసారి ఇ-లాటరీకి సీఆర్‌డిఏ షెడ్యూల్

**విజయవాడ,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని ప్రాంతంలో భూసేకరణ సమస్యాత్మక ప్లాట్లు పొందిన రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించేందుకు సీఆర్‌డీఏ చేపట్టిన ఈ-లాటరీకి రాజధాని రైతులు వరుసగా విముఖత చూపుతూనే ఉన్నారు. శనివారం వెంకటపాలెం,రాయపూడి పరిధిలోని గ్రామాలకు నిర్వహించిన ఈ-లాటరీ సైతం కోరం లేక వాయిదా పడింది.దీంతో ఈనెల5నుంచి 8వ తేదీవరకు మరోసారి ఈ-లాటరీ నిర్వహించనున్నట్లు సీఆర్‌డీఏ కమిషనర్ ప్రకటించారు. సందేహాల నివృత్తి కోసం విజయవాడ సీఆర్‌డీఏ కార్యాలయంలో సంబంధిత గ్రామాల సిబ్బంది ఆదివారం కూడా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.ఇప్పటికే పలుమార్లు ఈ-లాటరీకి ఏర్పాట్లు చేసినా రైతుల నుంచి సానుకూలత లభించలేదు,దీంతో మరో సారి సీఆర్‌డీఏ ఈ-లాటరీ షెడ్యూల్ ప్రకటించింది.

# ఉద్యోగులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన రూ.7500 కోట్లు విడుదల చేయాలి

### 12వ పిఆర్సీ కమిషన్ ప్రకటించి ఏడు నెలలు దాటుతున్నా.. నేటికి ఛైర్మన్ ఆఫీసు లేదు, సిబ్బంది కేటాయింపులు లేవు

### సీఎం ఇచ్చిన హామీలే అమలు కాకపోతే ఎవరికి చెప్పుకోవాలి

### ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి

### ఉద్యోగ సంఘాల నాయకులు బొప్పరాజు, పలిశెట్టి దామోదరరావు


**సచివాలయం, ఫిబ్రవరి 4. ప్రభాతవార్త.** ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు విషయంలో ప్రభుత్వం చాలా జాప్యం చేస్తుందని తద్వారా ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఉద్యోగ సంఘాల నాయకులు బొప్పరాజు, పలిశెట్టి దామోదరరావు అన్నారు. ఆదివారం రెవిన్యూభవన్‌లో ఏపిజేఏసీ అమరావతి రాష్ట్ర కమిటి మరియు ఏపి రెవిన్యూ సర్వీసెస్ అసోషియేన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 26 జిల్లాల నుండి ఉద్యోగుల సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపిజేఏసీ అమరావతి రాష్ట్ర నాయకులు బొప్పరాజు మాట్లాడుతూ కుటుంబ అసరాల కోసం దాచుకున్న డబ్బులు, నాలుగేళ్లగా జీతంతో పాటు రావాల్సిన డిఏలు, సరెండర్ లీవులు, పీఆర్సి మరియు పదవీ విరమణ బకాయిలను ఇప్పటికైనా ప్రభుత్వం చెల్లిస్తుందని ఉద్యోగులంతా ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. రెండు సంవత్సరాలుగా ఉద్యోగులకు కనీసం సరెండర్ లీవులు కూడా చెల్లించకపోవడం చాలా బాధాకారం అన్నారు. సీఎం ఇచ్చిన హామీలే అమలు కాకపోతే భవిష్యత్‌లో ఉద్యోగులు, పెన్షనర్లు ఇంక ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లుకు చెల్లించాల్సిన సుమారు రూ.7500 కోట్లను వెంటనే చెల్లించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఏపి యస్ ఆర్టీసీ ఉద్యోగులకు విలీనంకు ముందున్నటువంటి వైద్యసౌకర్యాలతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. 11వ పిఆర్సీ కమిషనర్ సిఫార్సు చేసిన కొత్త పే స్కేల్ నేటికి అమలు చేయలేదన్నారు. ఉద్యోగ సంఘాల విజ్ఞప్తుల మేరకు 12వ పిఆర్సీ కమి షన్ మాత్రం ప్రకటించి ఏడు నెలలు దాటు తున్నా, నేటికి ఛైర్మన్ ఆఫీసు లేదు, సిబ్బంది కేటాయింపులు కూడా చేయలేదన్నారు. ఉద్యో గుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర నాయకులు టి.వి.ఫణి పేర్రాజు, వి.వి.మురళీకృష్ణ నాయుడు, చేబ్రోలు కృష్ణమూర్తి, బి.కిషోర్ కుమార్, యస్.మల్లేశ్వరరావు, బి.విజయకుమార్, యస్.శ్రీనివాసరావు, పి.యస్.యస్.యస్.పి.శాస్త్రీ, జి.శివానందరెడ్డి, పి.వి.రమణ, జి.జ్యోతి, డి.ఈశ్వర్, ఏ.సాంబశివరావు, సుమన్, అల్లం సురేష్, కేపిటల్ సిటి ఛైర్మన్ ఆర్.దుర్గాప్రసాద్, మందపాటి శంకరావు, పారే లక్ష్మీ, విజయలక్ష్మీ తదితర నాయ

# కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం!

### బిజెపి అంటే బాబు, జగన్, పవన్‌లు

### డీసీసీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్న విభజన చట్టంలోని హామీలన్నీ నెరవేరాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని డీసీసీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు స్పష్టం చేశారు. ఆదివారం ఏడిద రోడ్డులో ఉన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయినప్పటి నుంచి మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు వైఎస్ జగన్‌లతో పాటు పవన్ కళ్యాణ్ కూడా పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో బీజేపీ కూడా నమ్మించి మోసగించిందన్నారు. అసలు బీజేపీ అంటేనే బాబు జగన్ పవన్ కళ్యాణ్‌లు అని ఫైరయ్యారు. వీరంతా మోడీ కాళ్ల ముందు





మోకరిల్లిన చేతకాని దద్దమ్మలేనని విమర్శించారు. ఈ ముగ్గురు దొంగలు కూడా ప్రధాని మోడీ ముందు వీరి స్వలాభం కోసం తలలు వంచారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదాకు కట్టుబడి ఉందన్నారు. ప్రత్యేక హోదా సాధన కోసం మొన్న ఢీల్లీలో రెండవ తేదీన పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో ఆంధ్రాలో ఉండే కాంగ్రెస్ అగ్రనాయకులంతా కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడం జరిగిందన్నారు. ఈ ధర్నాకు ముందు ఎన్‌సీపీ, డీఎంకే, సీపీఎం, సీపీఐ పార్టీల నేతలు శరత్ పవార్, తిరుచి శివ, సీతారాం ఏచూరి, డి.రాజాలను కలిసి ప్రత్యేక హోదాకు మద్దతు కోరడం జరిగిందన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసామన్నారు. వారందరితో కలిసి ఆంధ్ర రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఢీల్లీ పెద్దలకు మరోసారి తెలియజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 2014 నుంచి కూడా ప్రత్యేక హోదా విషయంలో ఎక్కడ రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ దుర్మార్గపు ఆలోచనకు అడ్డుకట్ట వేయాలన్న, విశాఖ ప్లాంట్ జాతీయ పరంగా ఉండిపోవాలన్న, విభజన చట్టంలోని హామీలన్నీ నెరవేర్చాలన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో దేశంలోను , రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. మన రాష్ట్రంలో కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన వెంటనే విభజన చట్టంలోని హామీలన్నీ నెరవేర్చుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ప్రత్యేక హోదా కోసం మన రాష్ట్రంలోని అగ్ర నాయకులంతా ఢీల్లీ వెళ్లి ధర్నాను విజయవంతం చేసిన ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్, పార్లమెంటు సభ్యుడు మాణిక్యం ఠాగూర్, సీడబ్ల్యూసీ సభ్యులు ఎన్ రఘువీరారెడ్డి, కేవీపీ రామచంద్రరావు, జేడి శీలం, కొప్పుల రాజు, తులసి రెడ్డి, గిడుగు రుద్రరాజులకు ఈ సందర్భంగా కామన కృతజ్ఞతలు తెలియజేశారు.

# నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర సంఘ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు

**విజయవాడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో ఖాళీగా వున్న నాలుగవ తరగతి ఉద్యోగాల పోస్టులను భర్తీ చేసేలా ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి పని భారం తగ్గించేందుకు కృషి చేస్తామని ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం గాంధీనగర్‌లోని ఎన్జీవో హోంలో జరిగిన రాష్ట్ర నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్జీవోస్ అసోసియేషన్ స్థాపించిన నాటి నుంచి నాలుగవ తరగతి ఉద్యోగుల తమ వెంటే ఉండటం అభినందనీయమన్నారు. తమ రెండు సంఘాలది తల్లీ పిల్లల అనుబంధం అని అభివర్ణించారు. ఒక నాణానికి బొమ్మ బొరుసు ఉన్నట్టే ఈ రెండు సంఘాలు విడదీయలేని అనుబంధంతో తమ ప్రయాణం కొనసాగిస్తున్నాయన్నారు. నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఖాళీ గా వున్న పోస్టులు భర్తీ చేసేలా ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి పని భారం తగ్గించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సకాలంలో చెల్లించక పోవడంతో చిరు ఉద్యోగులు అనేక ఆర్థిక యిబందులు పడుతున్నారని ప్రభుత్వం ఉద్యోగుల బకాయిల చెల్లింపు పై దృష్టి పెట్టాల్సిన అవసరం వుందన్నారు. ఇప్పటి వరకు అధ్యక్షులుగా వ్యవహరించిన రాష్ట్ర అధ్యక్షులు చదువుల గోపాలకృష్ణ సంఘానికి అందించిన సేవలు



నాలుగువ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గంతో బండి శ్రీనివాసరావు,విద్యాసాగర్

మర్వలేమని ఉద్యోగ పదవీ విరమణ అనంతర జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాయకులు ప్రతి ఉద్యోగిని కలుపుకు పోవాలన్నారు. సమస్యలు పురస్కారం కోరకు అవసరమైతే ఆందోళన బాట పడదాం అన్నారు. ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి శివారెడ్డి మాట్లాడుతూ సమస్య ఉన్న ప్రతి ఉద్యోగికి నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అండగా నిలవాలన్నారు. ప్రతి పదవికి హక్కులు, బాధ్యతలు ఉంటాయన్నారు. హక్కులను తక్కువగా వినియోగించుకోవడం, ఎక్కువ బాధ్యతగా ఉండటం మంచి నాయకుడి లక్షణమన్నారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నక్కన చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను చేపట్టిన ఈ పదవి ద్వారా తమ సంఘంలోని సమస్యలు ఎదుర్కొంటున్న ప్రతి ఉద్యోగికి అండగా ఉండి సమస్యల పరిష్కారం కోసం సంతృప్త స్థాయిలో బాధ్యతలు నిర్వహిస్తానన్నారు. తనకంటే ముందు పని చేసిన నాయకుల అడుగుజాడల్లోనే తాను కూడా బాధ్యతాయుతంగా ఉంటానన్నారు. తొలినుంచి నాలుగవ తరగతి ఉద్యోగులకు అండదండలు అందిస్తున్న ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఏపీ ఎన్జీవోస్ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ విద్యాసాగర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల మనం స్పందించే లక్షణమే మనల్ని మంచి నాయకుడిగా తీర్చిదిద్దుతుందని చెప్పారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ప్రతి కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవోలు ఎప్పుడూ అండగా ఉంటారని హామీ ఇచ్చారు. రాష్ట్ర స్థాయి నాలుగో తరగతి ఉద్యోగుల సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడుతో పాటుగా వి ఎస్ సాయిరాం సహాధ్యక్షులుగా బి వి రమణారెడ్డి ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

మాజీ అధ్యక్షులు చదువుల గోపాలకృష్ణను ఎన్జీవో నాలుగో తరగతి ఉద్యోగ సంఘ నాయకులు సత్కరించారు. సమావేశంలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి జిల్లా కార్యవర్గ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూ ధర్మంలోకి ఇతర మతస్థులకు స్వాగతం

### అభ్యుదయ రాజకీయాలు చేసినా సనాతన ధర్మాన్ని వ్యతిరేకించలేదు: ధార్మికసదస్సులో టిటిడి ఛైర్మన్ భూమన





**తిరుమల,ఫిబ్రవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** మానవులు ధర్మబద్ధంగా జీవించిలాని తెలిపే హిందూ సనాతన ధర్మం ప్రపంచంలోనే అతి ప్రాచీనమైన మత విశ్వాసమని, ఇతర మతాలకు చెందిన వారిని స్వాగతిస్తున్నామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. హిందూ ధర్మాన్ని అచరించేందుకు ఇతర మతాలకు చెందిన వాళ్ళు తమకు తాముగా ,స్వచ్ఛందంగా ముందుకు వస్తే ఆహ్వానిస్తున్నామన్నారు. తాను అభ్యుదయ రాజకీయాల్లో ఉన్నా కూడా భగవంతుడిని, సనాతన హిందూ ధర్మాన్ని వ్యతిరేకించలేదని ఆయన స్పష్టం చేశారు. హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో తిరుమల ఆస్థానమండపంలో జరుగుతున్న ధార్మిక సదస్సులో ఆదివారం రెండవరోజు ఉదయం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, మఠాధిపతులు, పీఠాధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోపన్యాసం చేస్తూ సనాతన హిందూ ధర్మాన్ని తాను వ్యతిరేకించలేదని, శ్రీవేంకటేశ్వర స్వామి దయతోనే రెండు సార్లు టిటిడి ఛైర్మన్, మూడు దఫాలు టిటిడి బోర్డు సభ్యుడు అయ్యాయని విశ్వాసం వెలిబుచ్చారు. తన ద్వారా ఇలాంటి గొప్ప పనులు చేయించాలనే స్వామివారు తనకు ఈ అదృష్టం ప్రసాదించారన్నారు. స్వామివారు తన ఆలయంనుండి గొప్ప సందేశం అందించాలనే దేశంలోని ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతులను ఇక్కడకు రప్పించారన్నారు. ధార్మిక సదస్సులో స్వామీజీలు అందించే సలహాలు, సూచనలు పరిగణనలోనికి తీసుకుని సనాతన హైందవ ధర్మం పరిఢవిల్లేలా కార్యక్రమాలు చేస్తామని వివరించారు. హిందూ ధర్మంపట్ల అపారమైన గౌరవం, విశ్వాసం ఉన్న ఇతర మతాల వారిని ఆహ్వానించేందుకు తిరుమలలో తగిన ఏర్పాట్లు చేయాలని టిటిడి యోచిస్తున్నట్లు చెప్పారు. ఇతర మతాల భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వస్తే శ్రీవేంకటేశ్వరస్వామి పదకమలాల వద్ద హిందూ ఆచారాలు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలపై శిక్షణనిచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ధార్మిక సదస్సులో పాల్గొన్న పీఠాధిపతులందరూ ఈ విషయాలను అభినందించారు. గోసంరక్షణపై టిటిడి విస్తృతంగా అవగాహన కల్పిస్తూ, గుడికో గోమాత ఇవ్వడంతో బాటు తిరుపతి అలిపిరిలో గోప్రదక్షణ మందిరాన్ని నిర్మించి, గోమాతకు పూజలు చేసుకునే అవకాశం కల్పించడం శుభపరిణామంగా ఉందన్నారు. గోసంరక్షణను ఒక బాధ్యతగా చేపడుతున్నా మన్నారు. విద్యార్థి దశనుండే పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలు పట్ల అవాహన కల్పిస్తున్నామన్నారు.

టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉందన్నారు. ధార్మిక ప్రచారం కోసం టిటిడి చేస్తున్న కృషిని పలువురు స్వామీజీలు అభినందించారు. ఈ సమావేశంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి తిరుమల శ్రీవారి ఆలయ కైంకర్యాలు పర్యవేక్షించే పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, దేశంలోని పలువురు మఠాధిపతులు, పీఠాధిపతులు, టిటిడి పండితులు పాల్గొన్నారు.

# మారుమూలగ్రామాలకు ధర్మప్రచారం వ్యాప్తి

### యువతను ధర్మంవైపు నడిపించాల్సిన సమయం ఆసన్నం ధార్మిక సదస్సులో స్వామీజీలు

**తిరుమల,ఫిబ్రవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** మారుమూల గ్రామాలకు ధర్మప్రచారాన్ని వ్యాప్తిచేయాలని,ఘర్‌వాపసి లాంటి కార్యక్రమాల ద్వారా మతం మారిన వారిని తిరిగి ఆహ్వానించాలని పలువురు స్వామీజీలు తమతమ అభిప్రాయాలను వెల్లడించారు. పలు కారణాలతో మతాంతీకరణ చెందిన హిందువులను తిరిగి సనాతన హిందూ ధర్మంవైపు తీసుకురావడానికి ఘర్‌వాపసీ ప్రోత్సహించాలన్నారు. తిరుమల ఆస్థానమండపంలో జరుగుతున్న ధార్మికసదస్సులో ఆదివారం పలువురు స్వామీజీలు వర్చువల్‌గా పాల్గొని తెలిపారు. ధర్మప్రచార విస్తృతికి మరింత కృషి చేసి క్రిందిస్థాయికి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు.ధార్మిక ప్రచారం ఇంకా బాగా జరగాలన్నారు. ఆలయాలనిర్మాణం, భజనమండళ్ళ ఏర్పాటుతోనే మతాంతీకరణను అడ్డుకోవచ్చని బెంగుళూరు ఉత్తరాదిమఠం సత్యాత్మతీర్థస్వామి తెలిపారు. స్వామివారి ఫోటోలు పంపిణీ చేయాలన్నారు. పండుగలు, సంప్రదాయాల గురించి పిల్లలకు పరిచయం చేయాలన్నారు. వేదపారాయణానికి ప్రాధాన్యత నివ్వాలని అహోబిలమఠం శఠగోప రంగనాథయతీంద్ర మహాదే



శికన్ తెలిపారు. వేదాల్ని రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయన్నారు. హిందూ ధర్మపరిరక్షణకు టిటిడి ఎంతో కృషి చేస్తోందన్నారు. సామాన్యజనంలోకి ధార్మిక కార్యక్రమాలు తీసుకెళ్ళాలని మైసూరు దత్తపీఠం ఉత్తరాధికారి విజయదత్తానందస్వామి సూచించారు. యువతీయువకులకు ధార్మిక అంశాల్ని వేర్వేరు కార్యక్రమాలు ద్వారా చేరవేయాలన్నారు. సంభావవన అర్చకులకు జీతాలు పెంచడం టిటిడి తీసుకున్న మంచి నిర్ణయమన్నారు. పారాయణాల్లో మహిళలను భాగస్వాముల్నిచేయాలని విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ కార్యదర్శి రాఘవులు సూచించారు. ప్రచాంకులను అన్ని ప్రాంతాలకు పంపి ధర్మప్రచారం చేయాలన్నారు. మతమార్పిడుల నివారణకు చర్యలు తీసుకోవాలి. యువత, బాలల్లో ధార్మిక ప్రచారం కోసం ఒక్కోస్వామి ఒక్కో జిల్లాను దత్తత తీసుకోవాలన్నారు. టిటిడి ఎన్నోమంచి కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

తమతమ అభిప్రాయాలను వెల్లడించారు. సనాతన ధర్మవ్యాప్తికి టిటిడి విశేషంగా కృషి చేస్తోందని బెంగళూరునుండి రవిశంకర్‌గురూజీ తెలిపారు. అందుకు బోర్డు ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. యువతను ధర్మంవైపు నడిపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ధర్మపరిరక్షణలో యువత ప్రాధాన్యత ఎంతోఉంది. గ్రామాలలో పూజారులకు వైదిక పూజా కార్యక్రమాల విషయంలో శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.సంప్రదాయాల పరిరక్షణకు అందరూ పనిచేయాలని కడపజిల్లా పుష్పగిరిమఠం విద్యాశంకరభారతిస్వామి పేర్కొన్నారు. టిటిడి అద్భుతమైన ధార్మిక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ధార్మికసదస్సులో తీసుకున్న నిర్ణయాలను అమలుచేయాలన్నారు. మతాంతీకరణ చెందిన హిందువులను తిరిగి మన ధర్మంలోకి తీసుకురావాలని కంచికా మకోటిపీఠాధిపతి శంకరవిజయేంద్ర సరస్వతిస్వామి

# జగ్గయ్యపేట స్విమ్మర్ల ప్రతిభ

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం విజయవాడలో నిర్వహించిన 24వ కృష్ణా రివర్‌క్రాస్ 1.5 కి.మీ ఈతల పోటీల్లో పాల్గొన్న జగ్గయ్యపేట స్విమర్లు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి మూడు పతకాలు సాధించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని డ్రీమర్స్ స్విమ్మర్ అసోసియేషన్ కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు ఆధ్వర్యంలో పోటీల్లో పాల్గొన్న స్విమ్మర్లు 51-60సం.ల వయో పరిధిలో మహిళల విభాగంలో ప్రధమ స్థానాన్ని, పొట్టాబత్తిన లక్ష్మి ద్వితీయస్థానాన్ని, 61-70 సం.ల వయో పరిధిలో గంజి మోహన్‌బాబు తృతీయ స్థానాన్ని సాధించారు. ప్రధమ బహుమతిగా 50 గ్రాముల వెండి, ద్వితీయ బహుమతిగా 30 గ్రాముల వెండి, తృతీయ బహుమతిగా 20 గ్రాముల వెండి పతకాలను నిర్వాహకులు బహూకరించారు. ముఖ్య అతిథులుగా భారత క్రికెట్ సంఘం మాజీ అధ్యక్షులు ఎంఎస్‌కె ప్రసాద్, మాజీ ఎంపి గోకరాజు గంగరాజు పాల్గొని విజేతలకు పతకాలు, సర్టిఫికెట్లు, జ్ఞాపికలు ప్రధానంచేశారు. పోటీల్లో పాల్గొన్న అందరికి సర్టిఫికెట్లు అం దజేశారు. ఈసందర్భంగా విజేతలను ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయ భాను, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘ వేంద్ర, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, ఒంగోలు డిఎస్‌పి మోటపోతుల కిషోర్‌బాబు, డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మందడపు శ్రీనివాసరావు, కలాలి నరేష్, స్విమ్మర్స్ కో-కన్వీనర్ తదితరులు అభినందనలు తెలిపారు.



కృష్ణా రివర్‌క్రాస్ ఈతల పోటీల్లో విజేతలుగా నిలిచిన జగ్గయ్యపేట ప్రాంత స్విమ్మర్లు

వార్త

గొప్పవారి గొప్పతనం వారు తమకంటే తక్కువ వారితో వ్యవహరించే తీరును బట్టి తెలుస్తుంది.

-కార్లయల్

# సంస్కరణలకు విపక్షమే అడ్డంకి!

ప్రపంచదేశాల్లో కొన్ని ఉగ్రవాదం, మిలిటెన్సీల పోరుతో సతమతమవుతుంటే మరికొన్ని దేశాలు అంతర్గత అనిశ్చితికి లోనవుతున్నాయి. వీటిలో మరికొన్ని దేశాలు ఆర్థికస్థిరత్వంలేక ఇతర దేశాలపై ఆధారపడుతున్నాయి. ఇటీవలి కాలంలో మాల్దీవుల పరిస్థితిని మనం క్షుణ్ణంగా అధ్యయనంచేస్తే ఇదే బోధపడుతుంది. భారత్‌ను కాదని చైనాతో దోస్తీచేయడం అంతర్గత భద్రతను సైతం పట్టించుకోకుండా చైనా యుద్ధనౌక లంగరువేసేందుకు అనుమతించడం, భారతీయ సైనికదళాలను వెళ్లిపోవాలని అల్టిమేటమ్ జారీచేయడం, అత్యవసర వైద్యసేవలకు ఇకపై శ్రీలంకతో ఒప్పందం చేసుకోవడం వంటి పరిణామాలు శరవేగంగా జరిగిపోయాయి. ఇన్ని జరిగినా కూడా దౌత్యబంధంతోను, ఆర్థిక నిధుల సాయంలోను భారత్ వెనకడుగు వేయకుండా తన హుందా తనం కాపాడుకుంటూ వచ్చింది. మాల్దీవుల పరిస్థితి ఇలాఉంటే మరో చిన్న దేశం అయిన అర్జెంటీనా కూడా ఆర్థిక స్థిరత్వంకోసం ఆపసోపాలు పడుతోంది. ఆర్థిక పరిపుష్టి, ఆర్థికవృద్ధికోసం పదేపదే సంస్కరణలు తెస్తున్న పాలక ప్రభుత్వం వీటి అమలు సాధ్యాసాధ్యాలు, ప్రజలపై వీటిప్రభావం వంటివాటిని పట్టించుకున్నట్లు లేదనిపిస్తోంది. దేశ అధ్యక్షుడు జేవియర్ మిలీ దిగువ సభలో తమ సంస్కరణల బిల్లుకు ఆమోదం లభించేందుకుగాను అన్ని పార్టీలతో చేరువ కావాలని వ్యూహాత్మక వైఖరిని అవలంభిస్తున్నారు. దిగువసభలోఅంతంత మాత్రంగానే ఉన్న మెజార్టీ వల్లప్రతిపక్షం ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దేశ ఆర్థికపరిస్థితి ప్రస్తుతం అధ్వాన్నంగా మారింది. ద్రవ్యోల్బణం రోజురోజుకూ పెరిగిపోతోంది. ప్రస్తుతం 200శాతం ఎగువకు చేరింది. దేశవిదేశీ కరెన్సీ ఖజానా పూర్తిగా అడుగంటిపోయింది. వీటన్నింటికితోడుగా ఇప్పుడు ఆదేశం తీసుకున్న విదేశీ రుణాల చెల్లింపుల గడువు సమీపిస్తోంది. అసలు చెల్లించే పరిస్థితి లేని అర్జెంటీనా మిలీప్రభుత్వానికి వడ్డీచెల్లింపులు కూడా కష్టమన్న తీరులో నడుస్తోంది. ఏదేశానికయినా యుద్ధవాతావరణం, అతివాద భావజాలంతో ఎక్కువ నిరసనలు ర్యాలీలు ఆందోళనలతో అట్టుడికితే ఆదేశ అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంటుంది. పరిశ్రమల స్థాపనకు వెనుకంజ వేస్తున్నారు. నిత్యం ఏదోఒక అశాంతి ఉంటే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని, తద్వారా దివాలాదశకు కూడా చేరుకోవాల్సి ఉంటుందని మిలీ తన ప్రతిపక్షాలను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుత వివాదాస్పద సంస్కరణల ప్యాకేజికి 144 ఓట్లు సానుకూలంగాను 109 ఓట్లు వ్యతిరేకంగాను వచ్చాయి. సెనేట్‌లో ఆమోదం పొందిన ఈబిల్లు ఇప్పుడు ప్రతినిధుల సభకు వస్తున్నది. వ్యయాలను తగ్గించడం, దిగుమతులను క్రమబద్ధీకరించుకోవడం, దౌత్యబంధం పటిష్టంచేసుకోవడం, ఆర్థిక ఒప్పందాలను వేగం చేయడంతోపాటు నష్టాల్లోఉన్న ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ, కార్మికులపరంగా అశాంతికి తావులేకుండా ప్రత్యేక చట్టం వంటివి ఈ సంస్కరణల్లో కీలకం. ఈనెల 6వ తేదీ ఈ బిల్లు ఆమోదంపొందితే మిలీ ఇక దేశంలో సంస్కరణలపై వేగంగా ముందుకుకదిలే అవకాశం ఉంది. ఇప్పటికే కొన్ని కార్మిక నిబంధనలపై ఆదేశ కోర్టు మిలీకి ఝలక్ ఇచ్చింది. దీనివల్ల ఇప్పుడు చేపట్టే సంస్కరణల ఆలోచనలకు సైతం గండిపడే ప్రమాదం లేకపోలేదు. మొత్తం జనాభాను చూసుకున్నా ఐదుకోట్లమందికి మించి లేరు. దేశ జిడిపి 1.239లక్షలకోట్ల డాలర్లు అని అంచనా. తలసరి ఆదాయం కూడా13,297డాలర్లుగా ఉంది. విదేశీ కరెన్సీ విలువల్లో దేశకరెన్సీ పెసో మరింత క్షీణిస్తున్నది. దక్షిణ అమెరికా దేశంగా భావిస్తున్న అర్జెంటీనా చిలీ, బొలీవియా, పరాగ్వే, బ్రెజిల్‌దేశాల సరిహద్దులతో ఉంది. ఆర్థిక స్థిరత్వం కోసమో ఏమోకానీ ఇప్పుడు మిలీ హఠాత్తుగా సంస్కరణలు తీసుకువస్తున్నారు. విప్లవాత్మక సంస్కరణలు తెస్తేకానీ అర్జెంటీనాను కాపాడుకోలేమని మిలీ పదేపదే చెపుతూవస్తున్నారు. దేశంలోని 40శాతానికిపైగా ప్రజలు పేదరికంలోనే ఉంటున్నారు. ఈ సంస్కరణలబిల్లులో సుమారు 650వరకూ చట్టాలున్నాయి. పన్నువ్యవస్థను సంస్కరించాలని, పింఛన్‌ల వ్యవస్థనుప్రక్షాళన చేయాలని కూడా ఈ బిల్లులోఉంది. అనేక ప్రభుత్వరంగ కంపెనీలను ప్రైవేటీకరణచేసేందుకు కూడా అనుమతిస్తోంది. చమురు దిగ్గజం వైపిఎఫ్‌కు సైతం ఈపరిస్థితి ఎదురవుతోంది. బిల్లు ఆమోదం పొందలేకపోయినా అధ్యక్షుడు మిలీ తనకున్న ప్రత్యేక అత్యవసర అధికారాలను ఉపయోగించి నిర్ణయాలు తీసుకోవచ్చు. ప్రతినిధుల సభను సంప్రదించకుండానే సంస్కరణలు అమలుకు తీసుకురావచ్చు. ఆర్థికవ్యవస్థ, భద్రతలపరంగా అర్జెంటీనాలో అధ్యక్షుడికి విశేషాధికారాలు ఉన్నాయి. ఈ బిల్లు అమలుకు వస్తే ప్రజాస్వామ్యం కుప్పకూలుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తుంటే ఏళ్లతరబడి ఆర్థిక సంక్షోభంలో కూరుకుని కొట్టుమిట్టాడుతున్న దేశానికి ఈ బిల్లు అత్యవసరమని మిలీ అధికారపార్టీ వాదిస్తోంది. దీనికితోడు ఇటీవలే మిలీచేపట్టిన కార్మిక సంస్కరణల బిల్లును న్యాయస్థానం స్తంభింపచేసింది. రాజ్యాంగ వ్యతిరేకమని స్పష్టంచేసింది. డిక్రీద్వారా బిల్లులు అమలుకు తీసుకురావాలన్న మిలీ నిర్ణయాలు అప్రజాస్వామికం, రాజ్యాంగ వ్యతిరేకమని చెపుతూ కొట్టివేసింది. ప్రతినిధుల సభ ఆమోదం లేకుండా అధ్యక్షుడు సంస్కరణలు అమలుకు తెచ్చారని ప్రతిపక్షం తీవ్రంగా విమర్శిస్తోంది. ప్రతినిధుల సభలో ఆమోదంపొందితే పరిశీలనకు వెళుతుంది. చివరిగా సెనేట్‌లో మళ్లీ ఆమోదం పొందాల్సి ఉంటుంది. అంతర్గత సంక్షోభం, ఆర్థిక అసమానతలు, ద్రవ్యోల్బణ సమస్యలు వెంటాడుతున్నా వీటన్నింటికంటే తమ రాజకీయాధిపత్యమే ముఖ్యమని భావించే దేశాల జాబితాలో ఇప్పుడు అర్జెంటీనా కూడా చేరిందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

అందరిలోనూ శక్తి సామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.



రామకృష్ణ పరమహంస

నీ బాధకు ఏదైనా కారణం కావచ్చు. కానీ ఆ కారణంతో ఇతరులకు మాత్రం హాని చేయకు.



బుద్ధుడు

# ప్రజావాక్కు



## చర్యలు తీసుకోవాలి

**రైతులు,** కార్మికులు తదితర వర్గాలను వడ్డీ వ్యాపారుల, దళారుల కబంధహస్తాల నుండికాపాడి, అవసరం మేరకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలనే పవిత్ర ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకార వ్యవస్థ ఈనాడు రానురాను పతనావస్థకు చేరుకుంటుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సహకార సంఘాలు నష్టాల ఊబిలో మునిగితేలుతున్నాయి. కొన్ని మూతపడ్డాయి. మితిమీరిన రాజకీయ జోక్యంతో రైతులకు, కార్మికులకు, ఇతర వర్గాలకు కల్పతరవుగాఉన్న సహకారరంగంలో క్షీణదశ ప్రారంభమయింది. పవిత్రఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థ బలోపేతంకోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ఆన్‌లైన్ గేమ్స్‌తో నష్టాలు

**ప్రస్తుతం** ఇండియ ఆన్‌లైన్ గేమర్స్‌లో అక్షరాల 43 కోట్లతో రెండవ స్థానంలో ఉంది. ఆన్‌లైన్ ఆటలు ఆడుతున్న యువత ఆఫ్‌లైన్ ఆటలకు దూరమైంది. ఇటీవల కాలంలో ఫ్రీఫైర్, పబ్జీ లాంటి ఆటలను ఆడి మానసిక రోగిగా మారిన వ్యక్తిగురించి, అధికంగా ఆన్‌లైన్ ఆటలు ఆడితే మనుషులు ఇలానేఅవుతారు. మరి ఆటలుఅంటే మనసుకు ఉల్లాసాన్ని, శరీరానికి ఉత్తేజాన్ని ఇవ్వాలి. అంతేగాని ప్రత్యేకమైన ఒత్తిడికి గురి చేయకూడదు. ఈ ఆన్‌లైన్ ఆటలు ఆడి కళ్లు పోగొట్టుకున్నవారు, మానసికస్పృహ పూర్తిగా పోగొట్టుకున్న వారు అనేకం. ఈ ఆటలు ఆడుతూ కుటుంబాలకు దూరమైన వారు ఉన్నారు. ఈ సాంకేతిక యుగంలో పిల్లలు విడియోగేమ్స్ వల్ల ఆనందంగా ఉంటున్నారు అన్నది నిజమే కాని వారు దానికంటే ఎక్కువగా నష్టపోతున్నారు.

- వెంకట నాగేంద్ర మాగంటి, జంగారెడ్డిగూడెం, ప.గోజిల్లా

## ఆక్వాజోన్‌ను అభివృద్ధి చేయాలి.

**భారత** ఆర్థిక వ్యవస్థ నిజంగానే ఉపాధి రహిత వృద్ధివైపు పయనం చేస్తున్నదా నిజంగానే మన వృద్ధిరేట్ ప్రొఫెసర్ రాజ్‌కృష్ణ ప్రతిపాదించిన 3.5 శాతం దాటడం లేదా అనే అనుమానం కలుగుతున్నది. గత యేడాది సప్తర్షి ఇప్పుడేమో వికసిత్ భారత్ ఈ ప్రభుత్వానికి నిజంగా ఉపాధి కల్పించడంపైన అంత ప్రేమఉంటే నిన్నబడ్జెట్‌లో ప్రకటించినఅయిదు ఆక్వాపార్కులను ఉపాధి హామీకి అనుసంధానం చేస్తూ ఆక్వా జోన్‌గా అభివృద్ధి చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయండి..

**ఒకప్పుడు** అంటే 1960-70లో ఉద్యోగాలు, విద్యావకాశాల్లో పోటీ ఉండేదికాదు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రైవేట్ కార్యాలయాల్లో, బ్యాంకుల్లో సులభంగా ఉద్యోగాలు లభించేవి. ఆ రోజుల్లో పిలిచి మరీ ఉద్యోగాలు ఇచ్చేవారు. స్కూళ్లు, కాలేజీల్లో అడ్మిషన్ల కోసం కూడా అంతగా కష్టపడవలసి వచ్చేది కాదు. అలానే అప్పట్లో పార్టీలుఎక్కువగా లేకపోవడంతో రాజకీయాల్లోను పోటీ ఉండేది కాదు. నెహ్రూ, ఇందిరాగాంధీలు దేశాన్ని దశాబ్దాల పాటు పాలించారంటే వారితో పోటీపడగల నాయకులు, వారికితగ్గ సమఉజ్జీలు, సమర్థులు లేకపోవడమే కారణం. ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ కూడా ఇలాంటి కారణాలతోనే రాజకీయాలలో నెగ్గుకువస్తున్నారు. తన పార్టీకి ఏకపక్ష విజయాలను అందించగలుగుతున్నారు. అయితే ఇలాజరిగేది కొంత కాలమే. తెలంగాణ శాసన సభ ఎన్నికలలో కెసిఆర్ ఆట కట్టింది. లోక్‌సభ ఎన్నికలలో మోడీ ఆట కడుతుంది. ఎవరి ఆటలైనా సాగేది కొంత కాలమే.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## జాతీయ జెండాలు భద్రపరచాలి

**భారతదేశానికి** స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్ల పూర్తి చేసుకున్న అద్భుత సందర్భమైన 2022 ఆగస్టులో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. అందులో భాగంగా భారతీయుల్లో జాతీయవాద భావన మేల్కొల్పాలనే ముఖ్య ఉద్దేశంతో దేశవ్యాప్తంగా జెండాలు పంపిణీ చేసింది. ఆజాదీ కా అమృత్‌మహోత్సవ్ పేరిట దేశమంతా త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా ప్రత్యేక చర్యలు తీసుకుంది. జాతీయ జెండాను ఎగురవేయాలన్నా, వేరే ఏ విధంగానైనా త్రివర్ణ పతాకం వాడుకోవాలన్నా కొన్ని నియమాలు కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ నియమాల్లో త్రివర్ణ పతాకానికి సరిసమానంగా దానికన్నా ఎంతులో మరే ఇతర జెండాలు ఉండకూడదు. నేల మీద అగౌరవప్రదంగా పడేయరాదు.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## ఒత్తిడి లేని చదువులు కావాలి

చాలా రోజుల నుండి మనకి తెలుగు రాష్ట్రాలలో ఇంటర్ విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడటం, మనందరం చూస్తూనే ఉన్నాం. విద్య కార్పొరేట్ స్థాయిలో పొందుతున్న విద్యార్థులే ఎక్కువగా బలవన్మరణానికి పాల్పడటం జరగటం గమనార్హం. చదువులు ప్రాక్టికల్‌గా ఉండాలి.

-కె.రామారావు, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సమ్మిళిత సమగ్రాభివృద్ధికి దిక్సూచి కేంద్ర బడ్జెట్

*దీర్ఘకాలిక దృష్టితో రూపొందించిన బడ్జెట్ భారత్‌ను 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగి అన్నిరంగాలలో గణనీయమైన అభివృద్ధి సంక్షేమం సాధించి ప్రపంచంలో తృతీయ ఆర్థిక శక్తిగా ఆవిర్భవించే స్థాయికి చేరుకొని సామాజిక న్యాయాన్ని నినాదంగా కాకుండా ఒక విధానంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి పాటించి భారత్‌ను విశ్వగురు స్థాయికి చేర్చడానికి కృషి చేస్తుందని ఆశిద్దాం.*

**నేదునూరి కనకయ్య**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి మధ్యంతర బడ్జెట్‌ను వరుసగా 6వసారి లోక్‌సభకు సమర్పించారు. గతంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు భిన్నంగా 2047 నాటికి వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా ఆర్థిక వ్యవస్థలో సామాజిక న్యాయం 'సమీకృత సమ్మిళితం'సమగ్రాభివృద్ధి దిశగా ప్రవేశపెట్టిన బడ్జెట్ భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో అగ్రశ్రేణి స్థాయికి చేర్చడానికి సమ్మిళిత సమగ్రాభివృద్ధిపై బడ్జెట్ దృష్టిపెట్టింది. సమాజంలో ప్రధానంగా నాలుగువర్గాల సంక్షేమంపై బడ్జెట్ దృష్టి పెట్టింది. పేదలు 'మహిళలు' అన్నదాతలు యువత, వీరు పురోగమిస్తే దేశంపురోగమిస్తోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 10వ స్థానంలో ఉన్న ఆర్థికవ్యవస్థను 10యేళ్ల కాలంలో 5వ స్థానానికి చేరుకునేందుకు కృషి జరిగిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాజిక స్థితితో సంబంధం లేకుండా అందరికీ సమాన అవకాశాలు వనరులు అందాయని వనరుల కేటాయింపుకంటే ఎక్కువగా ఫలితాలు సాధనపై దృష్టి పెట్టడంవల్ల గత పదేళ్లలో 25కోట్ల మందికి పేదరికం నుండి విముక్తి లభించింది. 2014తో పోలిస్తే తలసరి ఆదాయం రెట్టింపుఅయింది. ప్రస్తుతం రూ. 1.74 లక్షలకు చేరింది అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సాంకేతిక విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే బడ్జెట్ లక్ష్యమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనకు ప్రజాభాగస్వామ్యం (జన్‌భాగిదారి)సబ్‌కా సాత్ సబ్‌కాప్రయాస్ (అందరితో కలిసిన అందరి కృషి)సబ్‌కా వికాస్( అందరి వికాసం)అవసరాన్ని గుర్తించారు. పౌరులకు విస్తృత అవకాశాలు కల్పించడం మెరుగైన ఉపాధి అవకాశాలు వృద్ధి రేటు పెరుగుదల స్థిరమైన సూక్ష్మ ఆర్థికవ్యవస్థ బలోపేతం ద్వారా బడ్జెట్ లక్ష్యాల సాధనకు కేటాయింపులు చేశారు. మధ్యంతర బడ్జెట్లో ఏడుప్రాధాన్యల ఆధారంగా రూపొందించారు. సమ్మిళిత అభివృద్ధి, చివరివ్యక్తికి లబ్ధిచేకూర్చడం, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ప్రబలశక్తిని వినియోగించడం, గ్రీన్ గ్రోత్, యువశక్తి, ఆర్థికరంగం బడ్జెట్‌లో జనరంజక నిర్ణయాలు పథకాలు ప్రకటించలేదు. ద్రవ్యలోటు తగ్గింపునకు ప్రాధాన్యమిచ్చారు. మౌలిక వసతుల కల్పనకు రూ.11.11లక్షల కోట్లు కేటాయించి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. సమ్మిళిత వృద్ధే లక్ష్యంగా ఉద్యోగాల సృష్టికి ప్రాధాన్యత ఇచ్చారు. గృహనిర్మాణం పర్యాటకం పునరుత్పాదక ఇంధన వనరుల ప్రోత్సాహకాలు ప్రకటించారు. దేశంలో ఆస్పత్రులకు మౌలిక సదుపాయాల కల్పన వైద్య కళాశాలల ఏర్పాటుకు ప్రత్యేక కమిటీఏర్పాటు హర్షణీయం. 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయసు గల బాలికలకు గర్భాశయ కేన్సర్ నిరోధక టీకాలు ఇచ్చే పథకంవల్ల ప్రతి యేటా దేశంలో 80వేలమంది ఈరకం కేన్సర్ నుండి విముక్తి లభిస్తుంది. మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడే చర్చ55 కోట్ల మందికి ఈ పథకం వర్తిస్తుంది. గతంలో ఎన్నడూ లేనట్లు పాఠశాల విద్య అక్షరాస్యత విభాగానికి కేంద్ర ప్రభుత్వంరూ.73498 కోట్లు కేటాయించింది. పిఎం శ్రీపథకానికి బడ్జెట్లోరూ.6050 కోట్లు సమగ్ర శిక్షాఅభి యాన్ కేంద్రీయ విద్య సంస్థలకు నవోదయాలకు అధిక నిధులు ఇవ్వడంవల్ల విద్యారంగం అభివృద్ధి జరుగుతుంది. ఉన్నతవిద్యకు బడ్జెట్లో రూ. కోట్ల మేరకు కోత విధించింది. నూతన ఆవిష్కరణల వల్ల సృజన నైపుణ్యం పెరిగిన మానవ వనరుల అభివృద్ధికి దోహదపడే చర్యలుగా పేర్కొనవచ్చు. వ్యవసాయరంగం సహకార రంగానికి ప్రాధాన్యత వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కొరకు వ్యవసాయ అనుబంధ రంగాలకు గత యేడాదితోపోలిస్తే కేటాయింపులు పెరిగాయి. చేపలఉత్పత్తి పాల ఉత్పాదకత, ఆహార శుద్ధి పరిశ్రమలు, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రైవేట్ పబ్లిక్ పెట్టుబడుల ఆహ్వానం నూనెగింజల ఉత్పత్తి ఉత్పాదకత పెంచడం వంట నూనెల్లో ఆత్మనిర్భరత సాధనకువ్యూహాల రూపకల్పన వేరు



శనగ, నువ్వులు, ఆవాలు సోయా, సన్‌ఫ్లవర్ పంటల ప్రోత్సాహం, అధిక దిగుబడులు ఇచ్చే ఆధునిక సాగు పద్ధతుల వినియోగం మార్కెట్ అనుసంధానం పంటల బీమా మౌలిక సదుపాయాల అభివృద్ధినిధులు వంటిపథకాలతో పాడి రైతులను ఆదుకునే చర్యలు రైతులకు లాభం చేకూరుస్తాయి. 11.8 కోట్ల మందికి పిఎం సమ్మాన్ యోజన కింద ఆర్థిక సాయం 38లక్షల మంది రైతులు లబ్ధిపొందుతారు. వ్యవసాయరంగంలో స్టార్టప్‌ల ప్రోత్సాహం గ్రామీణ ప్రాంతాలలో ఔత్సాహిక యువతను వ్యవసాయ స్టార్టప్‌ల ఏర్పాటుకు సహకార వ్యవసాయాభివృద్ధి నిధిఏర్పాటు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. ప్రకృతి వ్యవసాయం రైతులకు సహకార పరపతి అందించడం నూతన సాంకేతిక నైపుణ్యంతో కూడిన సేంద్రీయవ్యవసాయం విధానాన్ని అమలు చేయడం, వ్యవసాయాధారిత పరిశ్రమలు ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపన కిసాన్ డ్రోన్స్ ఏర్పాటు రైతులకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో డిజిటల్ హైటెక్ సేవలను అందించడం సస్యరక్షణ పిచికారిసేవలు భూదస్త్రాల డిజిటలీకరణ, గ్రామీణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దిక్సూచిగా నిలిచే చర్యలుగా పేర్కొనవచ్చు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకానికి రూ. 86వేల కోట్ల కేటాయింపు. గత బడ్జెట్‌తోపోలిస్తే 43 శాతం ఎక్కువ నిధులు కేటాయించారు. జాతీయ జీవనోపాధి మిషన్‌కు రూ. 15047 కోట్లు కేటాయించారు. అలాగే మహిళలను లక్షలాదికారులను చేసే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన లఖ్‌పతి దీదీ పథకం లక్ష్యాన్ని మూడు కోట్లకు పెంచారు. యువతలో ఉన్న సామర్థ్యాన్ని వెలికితీయడం, ప్రపంచస్థాయిలో ప్రతిభాపాటవాల వికాసానికి బడ్జెట్ చేయూతనిస్తుంది. ఆదాయపు పన్ను ప్రస్తుతం ఉన్న ఆరు ఆదాయపు పన్ను స్లాబులను ఐదు స్లాబులకు తగ్గించారు. ఆదాయపు పన్ను పరిమితి ఆరు లక్షల నుండి 9 లక్షల వరకు పెంచారు. గతంలో పది శాతం పన్ను చెల్లించేది దాన్ని బడ్జెట్లో ఎత్తివేశారు. వ్యక్తిగత ఆదాయపన్ను కార్పొరేట్ పన్నులో మార్పులేదు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి 75 వేల కోట్ల రూపాయలు, రైల్వేల అభివృద్ధికి 2.4 లక్షల కోట్ల కొత్త రైల్వేల నిర్మాణానికి మౌలిక వసతుల అభివృద్ధి, కేటాయింపు రైల్వేలో మూడు కొత్త నడవాల ఏర్పాటు, దీనివల్ల సరుకు ప్రయాణికుల రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి. మెట్రో నమా భారత్ రైళ్లను పెద్ద నగరాలకు విస్తరించడం. ప్రస్తుత రైల్వే నెట్‌వర్క్‌ను మూడు కారిడార్లుగా విభజన, రైల్వే బడ్జెట్ రూ.25,5,393 కోట్లు ప్రకటించారు. 40వేల సాధారణ రైలు బోగీలను వందే భారత్ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేయడం వల్ల ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటుచేసుకున్న వారికి నెలకు 300యూనిట్ల వరకు ఉచితంగా వినియోగించే అవకాశం కల్పించారు. దీనివల్ల యేడాదికి రూ.15వేల నుండి 18వేలు ఆదా చేసుకోవచ్చు. ఏర్ కనెక్టివిటీ కొత్త ఏర్‌పోర్టులు ఏర్పాటు, దేశంలో విమానాశ్రయాలు 149ఉన్నాయని, పౌర విమానయాన రంగానికి బడ్జెట్‌లో రూ.2,300 కోట్లు కేటాయించారు. 22విమానాశ్రయాల పునరుద్ధరణ 124 వాయు మార్గాల ప్రారంభం ఈశాన్య ప్రాంతాలతో అనుసంధానం చేస్తారు. రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలపథకంలో 13.7 లక్షల కోట్లు పిఎం ఆవాస్ యోజనకు 79వేల కోట్లు కేటాయించడం వల్ల ఆర్థికవ్యవస్థలో ఉత్పాదక ఆస్తుల కల్పనలు ఊతం ఇస్తుంది. బడ్జెట్ సుస్థిరసమ్మిళిత అభివృద్ధికై స్థిరమైన స్థూల ఆర్థిక వాతావరణం సృష్టించి శీఘ్రతర ఆర్థికాభివృద్ధితోఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత ఉపాధి, ఆదాయ సృష్టికి దోహదపడుతుంది. మేకిన్ ఇండియా దేశంలో 14 రంగాలకు ఉత్పాదకత పెరుగుతుంది. పెట్రోల్, డీజిల్ వల్ల వెలువడే కాలుష్య కట్టడియే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తు చోదక శక్తి విద్యుత్తుగా ఎన్నుకుంది. ఎలక్ట్రానిక్ వాహనాల తయారీని విస్తృతపరిచింది. బడ్జెట్ వైద్య, విద్య రంగాలలో నెలకొన్న సమస్యలను పారదోలడం లక్ష్యంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. అన్నదాత సంరక్షణ యోజన రైతు ఉత్పత్తి సంఘాలకు వడ్డీ రాయితీలను నిధులు భారీగా పెంచారు. పరిశోధనలకు రూ.లక్ష కోట్లతో కార్పస్‌ఫండ్ ఏర్పాటు వల్ల స్టార్టప్ పరిశోధనలు ఆవిష్కరణలు పెంచేందుకు వీలుగా పబ్లిక్ ప్రైవేట్‌రంగాన్ని ప్రోత్సహించాలనిబడ్జెట్లోనిర్ణయం తీసుకొని 50యేళ్లపాటు వడ్డీలేని రుణాలు అందించేందుకు రూ.లక్ష కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడంవల్ల పరిశోధన అభివృద్ధివేగవంతమైన ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. దీర్ఘకాలిక దృష్టితో రూపొందించిన బడ్జెట్ భారత్‌ను 2047 నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా ఎదిగి అన్నిరంగాలలో గణనీయమైన అభివృద్ధి సంక్షేమంసాధించి ప్రపంచంలో తృతీయ ఆర్థికశక్తిగా ఆవిర్భవించేస్థాయికి చేరుకొని సామాజికన్యాయాన్ని నినాదంగాకాకుండా ఒక విధానంగా అమలు చేయడంలో కేంద్రప్రభుత్వం చిత్తశుద్ధి పాటించి భారత్‌ను విశ్వగురు స్థాయికి చేర్చడానికి కృషి చేస్తుందని ఆశిద్దాం.

# స్పీకర్ నిర్ణయమే అంతిమమనే నిబంధన రాజ్యాంగ విరుద్ధం!

**అన్నవరపు బ్రహ్మయ్య**

శాసన సభాపతికి ఒక శాసన సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం వుంది. అయితే ఇదే సమయంలో సభ్యత్వం కోల్పోయిన శాసన సభ్యుడికి కోర్టును ఆశ్రయించే హక్కు కూడా వుంది. నిజానికి పార్టీ మార్పిడి నిరోధక బిల్లు అమల్లోకి వచ్చినప్పుడు ఆ బిల్లులో ప్రిసైడింగ్ అధికారి నిర్ణయమే అంతిమమని, ఏ న్యాయస్థానంలోనూ ప్రశ్నించకూడదనే నిబంధన చట్టంలో ప్రస్తావించారు. కానీ 1992లో సుప్రీం కోర్టులో జరిగిన కిహోటో హోలోహన్‌కేసులో ఈనిబంధనసురాజ్యాంగ విరుద్ధమని న్యాయమూర్తులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తన వివరణ కోరకుండానే స్పీకర్ తన శాసనసభ్యత్వం రద్దుపై తెలుగు దేశం శాసన సభ్యుడు గంటా శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సవాల్ చేయడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాజ్యాంగంలోని10వ షెడ్యూల్‌లో పొందుపర్చినపార్టీ మార్పిడి నిరోధక బిల్లులో స్పీకర్/ప్రిసైడింగ్ అధికారి ట్రిబ్యునల్‌గా పని చేయాలని కోర్టుపేర్కొంది. అందువల్ల, స్పీకర్ నిర్ణయం (ఇతర ట్రిబ్యునల్ మాదిరిగానే)దుర్మార్గాలు, వక్రబుద్ధి మొదలైన అంశాల ఆధారంగా న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ బిల్లులో మొత్తం 8 పేరాలు వున్నాయి. ఇందులో నాలుగు పేరాలు పార్టీల విలీనం, పార్టీల విభజన వంటిఅంశాలు వున్నాయి. ఈ మినహాయింపుల నేపథ్యంలోనే ఈ చట్టం బలహీనంగా మారింది. అయితే ప్రిసైడింగ్ అధికారి సభ్యుని సభ్యత్వం రద్దుచేస్తూ ఉత్తర్వులు ఇచ్చేవరకు న్యాయపరమైన జోక్యంఉండదని పేర్కొంది. అంతేకాకుండా ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఒకసభ్యుడిపై ఫిర్యాదు వచ్చిన తర్వాత ఎప్పటిలోగా చర్యను స్పీకర్ ఎంత సమయంలోగా తీసుకోవాలనే అంశంపై ఎటువంటి ఆంక్షలు లేవు. నిబంధనలు ఉల్లంఘించిన తమపార్టీ శాసనసభ్యులపై చర్యలు తీసుకోవడంలో స్పీకర్ కాలయాపన చేస్తున్నారంటూ 2015వ సంవత్సరంలో ఒక రాజకీయ పార్టీ తెలంగాణ హైకోర్టుకు వెళ్లగా హైదరాబాద్ హైకోర్టు స్పీకర్ నిర్ణయం విషయంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. అందువల్ల కాలయాపనపై కోర్టులో ప్రశ్నించే అవకాశంలేదు. అయితే ఒకసారి తీర్పుచెప్పిన తర్వాత ఆ తీర్పుపై న్యాయ సమీక్ష కోరవచ్చునని సుప్రీం కోర్టు కిహోటో హోలోహన్ కేసులో స్పష్టంచేసింది. ఈ చట్టంలో చర్చించాల్సిన మరో అంశం పార్టీ విభజనకు ఆమోదం తెలపడం. ఒక రాజకీయపార్టీకి చెందిన మొత్తంపార్టీ సభ్యులలో మూడోవంతుమంది బయటకు వచ్చి తమపార్టీలో చీలిక తీసుకువచ్చి ప్రత్యేకపార్టీ లేదా వర్గంగా ఏర్పడినట్టు ప్రకటించే పక్షంలో ఆ సభ్యులకు పార్టీ మార్పిడి నిరోధక చట్టం అమలు కాదు. ఒక మాటలో చెప్పాలంటే రాజకీయ పార్టీలకు చెందిన సభ్యులు విభజన పేరిట పార్టీ మారినప్పటికీ అలాంటి సభ్యులకు మినహాయింపు ఇవ్వడం ద్వారా సామూహిక ఫిరాయింపులను చట్టబద్ధం చేసినట్లవుతుంది. ఉదాహరణకి 1990లో జనతాదళ్ పార్టీ నుంచి 61మంది ఇతర పార్లమెంటేరియన్లు ఏకకాలంలో పార్టీ బయటకువచ్చి కాంగ్రెస్ పార్టీ సభ్యుల సహకారంతో చంద్రశేఖర్ జనతాదళ్ (సోషలిస్టు) పార్టీ పేరుతో ప్రధాన మంత్రి అయ్యారు. ఆనాడు జనతాదళ్ పార్టీలో మిగిలిన 8 మంది పార్లమెంటు సభ్యులకు నాటి లోక్‌సభ స్పీకర్ రబిరే మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడమే కాకుండా విశ్వాసతీర్మానంలో సానుకూలంగా ఓటు చేయలేదని వారిపై అనర్హత వేటు వేసి పదవుల నుంచి తొలగించారు. రాజీవ్‌గాంధీ మరణం అనంతరం ప్రధాన మంత్రి బాధ్యతలు స్వీకరించిన పి.వి.నరసింహరావుకు మద్దతుగా తెలుగుదేశం పార్టీకి చెందిన ఆనంద గజపతి రాజు, కొలుసు పెద రెడ్డయ్యతోపాటు మొత్తం ఐదుగురు లోక్‌సభ సభ్యులు పార్టీనుంచి బయటకు వచ్చారు. అయినా వారిపై ఎటువంటి చర్యతీసుకోలేకపోయారు. ఇటువంటి సమయంలో స్పీకర్ నిర్ణయం నుండి హక్కుల రక్షణ పొందేందుకు చట్టబద్ధమైన పరిష్కారం అవసరమని పలువురు న్యాయ ప్రముఖులు సూచించారు. ఫిరాయింపుల ఆధారంగా అనర్హతకు సంబంధించిన స్పీకర్‌నిర్ణయమే అంతిమంగా ఉండకూడదని వారు ప్రతిపాదించారు. అటువంటి కేసులను డీల్ చేయడానికి జ్యుడీషియల్ ట్రిబ్యునల్‌కు అధికారం ఇవ్వడం ద్వారా సభ్యులకు న్యాయ సమీక్ష ప్రక్రియను అందుబాటులో ఉంచాలని వారు సిఫార్సుచేశారు. స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో ఎటువంటి కాలపరిమితి లేకపోవడం, సభలో స్పీకర్‌కు తిరుగులేని అధికారాలు వుండటం వంటి అంశాల కారణంగా ఎంతో గొప్పగా చేసిన పార్టీమార్పిడి నిరోధక చట్టం ఆచరణలో నిరుపయోగంగా మారింది. చట్టంలోని ఈ తరహా లొసుగులను రాజకీయపార్టీలు, కొంతమంది సభ్యులు ఉపయోగించుకున్నారు. దీనికితోడు స్పీకర్‌గా నియమితులయ్యేవారు అధికార పార్టీ నుంచి ఎన్నికైనవారు కావడమే కాకుండా, మరల వచ్చే ఎన్నికల్లో కూడా అదే పార్టీ నుంచి పోటీ చేయాల్సి వున్నందున స్పీకర్ నిక్కచ్చిగా వ్యవహరిస్తారని అనుకోవడం నేతి బీరకాయలో నెయ్యిని వెదికినట్లవుతుంది.

# పిల్లల్లో పెరుగుతోన్న పోషకాహార లోపం

**ఇస్కా రాజేష్ బాబు**

ఆధునిక ప్రపంచం వివిధ రంగాల్లో శరవేగంగా ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ఒకవైపు అంతరిక్ష ప్రయోగాలు విజయవంతంగా సాగుతున్నా, మరోవైపు ఆకలి కేకలు వినిపిస్తూనే ఉన్నాయి. జనాభాలో చాలామంది తగిన పోషకాహారానికి నోచుకోలేకపోతున్నారు. కొందరు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఇప్పటికీ అక్కడక్కడా ఆకలిచావులు నమోదవుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం రోజుకు 1.25 డాలర్లు(సుమారు రూ.89) లేదా అంతకంటే తక్కువ మొత్తం సంపాదన ఉన్నవారిని పేదలుగా పరిగణిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ జనాభా దాదాపు750కోట్లకు పైగాఉంటే, సుమారు 140కోట్ల మంది రోజుకు కనీసం రూ.89 సంపాదనైనా లేని పేదరికంలో మగ్గుతున్నారని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. ఆహారధాన్యాలను భవిష్యత్‌అవసరాల కోసం నిల్వ చేసుకునేందుకు తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల చాలా దేశాల్లో దాదాపు 40శాతం మేరకు తిండి గింజలు వినియోగానికి పనికిరాకుండా నాశనమైపోతున్నాయి. ఈ పరిస్థితి ఆకలి సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. యుద్ధపరిస్థితులు, సంఘర్షణలతో అతలాకుతలమవుతున్న దేశాల్లోనూ జనం ఆకలితో అలమటిస్తున్నారు. మరోవైపు మార్కెట్లలో అస్థిరతల వల్ల ఆహార ధాన్యాలు, ప్రధానమైన పంటల ధరలు ఒక్కోసారి విపరీతంగా పెరగడంవల్ల కూడా తాత్కాలికంగా చాలామంది ఆకలితో అలమటించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దేశవ్యాప్తంగా పిల్లల్లో పోషకాహార లోపం పెరుగుతోందని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. నీతిఆయోగ్ విడుదల చేసిన మల్టీ డైమన్షియల్‌పార్టీ ఇండెక్స్ ప్రకారం గుజరాత్‌లో 38.09 శాతం కుటుంబాలకు పోషకాహార లోపంతో బాధ పడుతున్నాయి. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తంప్రదేశ్‌లాంటి వెనుకబడిన రాష్ట్రాలు గుజరాత్ కంటే మెరుగ్గా ఉన్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ప్రకారం పౌష్టికాహారలోపం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో గుజరాత్ నాలుగోస్థానంలో ఉంది. హర్యానా, పంజాబ్, కేరళ కంటే గుజరాత్ వెనుకబడి ఉందని తెలిపింది. ఐదేళ్లక్రితం కంటే ఇప్పుడు పిల్లలు ఎక్కువ



పోషకాహారలోపంతో బాధపడుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేతాజా గణాంకాలు చెబుతున్నాయి. 2019-20లో సేకరించిన డేటా ఆధారంగా తాజానివేదికను తయారు చేశారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తికి ముందు 22రాష్ట్రాల్లో మాత్రమే ఈ సర్వేజరిపారు. మిగత రాష్ట్రాల్లో లాక్‌డౌన్ ముగిసిన తరువాత సర్వేచేశారు. కాబట్టి ఆ రాష్ట్రాల్లో ఫలితాలు మరింత ఘోరంగా ఉండొచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే దాహోద్ లాంటి మారుమూల ప్రాంతాల్లో పోషకాహార సమస్య అంతకుముందు నుంచే ప్రారంభమైందని విశ్లేషకులు అంటున్నారు. 2015-16 సర్వేతో పోలిస్తే ఈ జిల్లాలో పిల్లల్లో పోషకాహార సమస్య బాగా పెరిగింది. ఐదేళ్ల కన్నా చిన్నపిల్లల్లో పోషకా హార లోపం44శాతం నుంచి 55శాతానికి పెరిగింది. బరువు తక్కువ పిల్లల శాతం7.8 నుంచి13.4కుపెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఆకలి రాజ్యాలు పెరుగుతున్నాయి. సుమారు 828మిలియన్ల ప్రజలుంటే జనాభాలో 10 శాతంమంది తిండికోసం అలమటిస్తున్నారు. ప్రతి రాత్రి ఖాళీకడుపుతో నిద్రకు ఉపక్రమిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆకలి బాధితుల సంఖ్య 46మిలియన్లు ఎగబాకినట్లు యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ లెక్కలుచెబుతున్నాయి. ఇందులో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే ఆకలితో బాధపడుతున్న వారిలో మూడింట రెండవ వంతు మంది మహిళలు సుమారు 80 శాతంమంది వాతావరణ మార్పులకు గురయ్యేప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఆకలి అనేది పేదరికంతో ముడిపడి ఉన్న సమస్య. చాలా మంది ప్రజలు ఆకలితో మగ్గిపోవడానికి పలు కారణాలున్నాయి. ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పులు, సంఘర్షణలు, పేదరికం, పోషకాహారం లేకపోవడం ఇలాంటివన్నీ ఆకోవలోకివస్తాయి. ఎక్కువ కాలం ఆకలితో జీవించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా చిన్నారుల్లో శారీరక, మేధోపరమైనలోపాలు ఉత్పన్నమవుతాయి. రోజువారీ ఆహారంలో తీసుకోవాల్సిన ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ తక్కువ క్యాలరీల్లో తీసుకోవడాన్ని పోషకాహార లోపంగా పరిగణిస్తారు. 2018 వరకు ఆకలి సూచిలో తగ్గుదల కనిపించింది. అయితే 2019-2021మధ్యకాలంలో పోషకాహార లోపంతో బాధపడే వారి సంఖ్య150 మిలియన్లు పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఆహార వస్తువుల ధరలుకూడా పెరిగాయి. అయితే వీటి పెరుగుదల ఒక్కోదేశంలో ఒక్కోరకంగాఉంది. ఆహార సంక్షోభంపై 2023లో ప్రచురించిన గ్లోబల్ రిపోర్ట్‌లో 258 మిలియన్ల ప్రజలు ఆకలితో బాధపడుతున్నట్లు వెల్లడైంది.

# ఉమ్మడిపౌరస్మృతి అమలుకు ఉత్తరాఖండ్ చొరవ!



**డెహ్రాడూన్, ఫిబ్రవరి 4:** అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తికావడంతో ఇక ఉమ్మడి పౌర స్మృతిపై బిజెపి దృష్టిసారించింది. బిజెపి పాలితరాష్ట్రాలు ఇపుడు ఆదిశగా ముందుకు పోతున్నాయి. యుసిసి విదివిధానాల రూప కల్పనకు ఏర్పాటయిన ఐదుగురు సభ్యుల కమిటీ ఉత్తరాఖండ్‌ప్రభుత్వానికి ముసాయిదాను అంద చేసింది. ఈ నివేదికలో పలు కీలక అంశాలు న్నాయి. బహుభార్యాత్వం, బాల్యవివాహాలపై నిషేధం, అన్ని మతాలకు చెందిన అమ్మాయిలకు ఒకేవిధమైన వివాహ వయసు, విడాకులకు సంబంధించి ఒకే తరహా నిబంధనలు ఇందులో ఉన్నాయి.

సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ నేతృత్వంలోని ఐదుగురుసభ్యుల కమిటీ సమర్పించిననివేదికను ఈనెల ఆరవ తేదీ అసెంబ్లీముందుంచుతామని ముఖ్యమంత్రి పుష్కరసింగ్‌ధామి తెలిపారు. యుసిసి ముసాయిదా బిల్లు ఆమోదం కోసం సోమవారంనుంచి నాలుగురోజులపాటు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు కొనసాగిస్తోంది. ఆమోదం పొంది అమలులోకి వస్తే యుసిసి తీసుకువచ్చిన తొలిరాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలుస్తుంది. ఈ ముసాయిదాను ఉత్తరాఖండ్‌ప్రభుత్వం అధికా రికంగా విడుదలచేయలేదు. ఇందుకు సంబంధిం చిన కొన్ని అంశాలు బయటకు వచ్చాయి. మహి ళలు, పురుషులకు సమాన వారసత్వ హక్కులు వివాహాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఒకవేళ రిజిస్ట్రేషన్ చేసుకోని జంటలకు ప్రభుత్వంనుంచి ఎలాంటి సౌకర్యాలు ఉండవు. పెళ్లిళ్ల నమోదుకు గ్రామస్థాయిలోనే ఏర్పాట్లు జరుగుతున్నాయి. వివాహవయసు పెంచడంవల్ల పట్టభద్రులు కాగలుగుతారని దత్తత హక్కులు ప్రతి ఒక్కరికీ ఉంటాయని ముస్లిం మహిళలకూ ఇవి వర్తి స్తాయని దత్తతప్రక్రియను కూడా సరళీకరిస్తారని తెలుస్తోంది. వీటితోపాటే హలాల్, ఇద్దత్‌పద్దతు లపై నిషేధం ఉంటుంది. సహజీవనం చేస్తున్న వారు ఆమేరకు డిక్లరేషన్ ఇవ్వాలి. ముసాయి దాప్రతిలో జనాభా నియంత్రణ అంశాన్ని మాత్రం చేర్చలేదు. అన్ని వర్గాలు ఇకపై కోర్టుల నుంచే విడాకులు పొందాలి.

తల్లితండ్రులమధ్య వివాదం నడుస్తుంటే వారి పిల్లలను అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలకు అప్పగిస్తారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే భార్యకు అందే పరిహారంలో మృతుడి తల్లితండ్రులకూ వాటా ఉంటుంది. ఒకవేళ భార్య మరోవివాహంచేసుకున్నా మొదటిభర్త మరణం వల్ల అందేపరిహారం ఆతడి తల్లితండ్రులకు వాటా ఇవ్వాలి.

ఒకవేళ భార్యచనిపోతే ఆమె తల్లితండ్రులను చూసుకునేవారు లేకపోతే భర్తే ఆబాధ్యతను తీసుకోవాలి. అయితే జనాభాలో 3శాతంగా ఉన్న ఎస్టీలను యూసిసి పరిధినుంచి మనిహా యిస్తారు. ఈ ముసాయిదాలో మార్పులు చేర్పులు జరిగే అవకాశం ఉంది.



## లడక్‌కు రాష్ట్రహోదాకోసం భారీగా నిరసన

**లేహ్, ఫిబ్రవరి 4:** కేంద్రపాలితప్రాంతం లడక్ స్తంభించింది. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలు ప్రకారం రాష్ట్రహోదా, రాజ్యాంగ రక్షణ కోరుతూ వేలాదిమంది భారీప్రదర్శనకు దిగారు. లేహ్ అపెక్స్ కౌన్సిల్, కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ సంయుక్తంగా ఈ నిరసన చేపట్టాయి. లడక్‌కు రాష్ట్రహోదాతో పాటు రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలును అమలు చేయడం, లేహ్, కార్గిల్ జిల్లాలకు ప్రత్యేక పార్లమెంటు స్థానాలను డిమాండ్‌చేస్తూ గడ్డకట్టే ఉష్ణోగ్రతలను సైతం లెక్కచేయకుండా వేలాదిమంది పురుషులు మహిళలు వీధుల్లోకి వచ్చారు. లేహ్ అపెక్స్ కౌన్సిల్, కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ప్రతినిధులతో రెండో విడత చర్చలు జరపాలని కేంద్రంన ప్రకటించినప్పటికీ ఆందోళనకు దిగడం గమనార్హం. లడక్ ప్రజల డిమాండ్లను పరిష్కరిం చేందుకు ఇప్పటికే హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ నాయకత్వంలో ఉన్నతస్థాయి కమిటీని కేంద్రం ఏర్పాటుచేసింది. కేంద్రపాలిత ప్రాంతంలో అంతులేని బ్యూరోక్రాటిక్‌పాలనలో జీవించలేరని, పూర్తి రాష్ట్రహోదాలో ఎన్నుకున్న ప్రతినిధులు మాత్రమే తమ డిమాండ్‌ను నెరవేర్చగలరని స్పష్టంచేసారు.

గత డిసెంబరులో కేంద్రం మొదటి సమావేశాన్ని లడక్‌లో నిర్వహించింది. లేహ్‌కార్గిల్‌లోని రెండు కౌన్సిళ్ల డిమాండ్‌ను అందించాలని కోరింది. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేకహోదా కల్పించే రాజ్యాంగంలోని 370వ అధికరణాన్ని 2019 ఆగస్టు5న రద్దుచేసిన కేంద్ర ప్రభుత్వం రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించింది. లడక్, జమ్ముకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజిం చడం రెండేళ్లలోనే అక్కడప్రజలు వ్యతిరేకిం చారు. కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ లేహ్, కార్గిల్ అలయన్స్ సంయుక్తపోరాటానికి దిగాయి. 370వ అధికరణంవల్ల సంక్రమించిన తమభూమి, ఉద్యోగాలు, ప్రత్యేక గుర్తింపు పరిరక్షణకు రాష్ట్రహోదా రాజ్యాంగ హామీలను డిమాండ్‌చేస్తూ అనేకనిరసనలు కొనసాగాయి.



## చిలీ అడవుల్లో ఆగని జ్వాలలు

### 46 మంది మృతి.. వేలాది మందికి గాయాలు

**వినాడెల్ మార్, ఫిబ్రవరి 4:** అధిక ఉష్ణోగ్రతల నేప థ్యంలో చిలీలో చెలరేగిన మంటలు ఆగడం లేదు. ఇప్పటివరకు కనీసం 46 మంది మృతి చెందినట్లు అధ్యక్షుడు బోరిక్ గాబ్రియెల్ శనివారం వెల్లడించారు. వేలాదిమంది గాయపడి నట్లు తెలిపారు. వీరిలో కొందరి పరిస్థితి విష మంగా ఉన్నట్లు చెప్పారు. దాదాపు 1,100 ఇళ్లు మంటల్లో కాలిబూడిదైనట్లు తెలిపారు. వాల్ప రైజో ప్రాంతంలో మంటలు పెద్ద ఎత్తున చెలరే గుతున్న నేపథ్యంలో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేశారు.

సహాయక చర్యలు చేపడుతున్న వారికి సహకరించాలని బోరిక్ విజ్ఞప్తిచేశారు. మంటలు చాలా వేగంగా విస్తరిస్తున్నాయని.. వాటిని అదుపు చేసేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలించడం లేదని తెలిపారు. అధిక ఉష్ణో గ్రతలు, బలమైన గాలులు, స్వల్పతేమ.. పరిస్థి తులను మరింత దయనీయంగా మారుస్తున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ మధ్య, దక్షిణ ప్రాంతాల్లో దాదాపు 92 కార్చిచ్చులు చెలరేగినట్లు మంత్రి కరోలినా వెల్లడించారు. మంటలు తీవ్రత అధికంగా ఉన్న వాల్పరైజో ప్రాంతం నుంచి ఇప్పటికే వేలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు.

## హేమంత్‌సోరెన్‌పై సొంత ఎమ్మెల్యే ధిక్కార స్వరం





**రాంచి, ఫిబ్రవరి 4:** జార్ఖండ్‌లో ఐదోతేదీ సోమవారం విశ్వాసపరీక్ష జరగ నున్న నేపథ్యంలోసొంతపార్టీ ఎమ్మెల్యేల్లో ధిక్కారస్వరం వినిపిస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 47 మంది ఎమ్మెల్యేల మద్దతు తమకు ఉందని హేమంత్ సోరెన్‌కు చెందిన జార్ఖండ్ ముక్తిమోర్చా సంకీర్ణ కూటమి అంటోంది. సోరెన్‌ను ఈడీ అరెస్టుచేసిన క్రమంలో తదుపరి సీఎంగా ప్రమాణ స్వీకారంచేసిన చంపై సోరెన్ వెంట 47 మంది ఎమ్మెల్యేలు నిలు స్తారని చెపుతోంది. అయితే విశ్వాసపరీక్షకు సరిగ్గా ఒకరోజు ముందు మాజీ సిఎం హేమంత్‌సోరెన్‌పై జెఎంఎంకు చెందిన ఎమ్మెల్యే లోబిన్ హెంబ్రోమ్ కీలక వ్యాఖ్యలుచేసారు. తనసలహాను పట్టించుకోకపోవడం వల్లేనే హేమంత సోరెన్ జైలుపాలయ్యారని వ్యాఖ్యలుచేసారు. సాహిబ్‌గంజ్ జిల్లాలోని బోరియో స్థానం ఎమ్మెల్యే అయిన హెంబ్రోమ్ మాట్లాడుతూ 2019 అసెంబ్లీ ఎన్నికలవేళ ఛోటా నాగ్‌పూర్ టెనెన్సీ చట్టం, సంతాల్ పరగణాల టెనెన్సీ చట్టం అమలుచేస్తామని జెంఎంఎం మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. గిరిజనుల భూమి హక్కులను కాపాడతామని మాటిచ్చారు. అయితే అధికా రంలోకి వచ్చాక వాటిఅమలును హేమంత్‌సోరెన్ మరిచిపోయారు. పంచా యతీ షెడ్యూలుప్రాంతాలకు పొడిగింపు చట్టం 1996అనే కేంద్ర చట్టం కూడా అమలుకు నోచుకోలేదు. ఇలాప్రతి హామీని హేమంత్ విస్మ రించారని హెంబ్రోమ్ అన్నారు.

హేమంత్‌షోరెన్ వైఖరివల్లే తప్పనిపరిస్థితుల్లో తాము జార్ఖండ్ బచావో మోర్చాను ఏర్పాటుచేసామన్నారు. గిరిజనుల భూముల వ్యవహారంలో చాలా అక్రమాలు జరిగాయి. కొందరు ఐఎఎస్ అధికారుల ప్రమేయం కూడా ఉంది. ఛోటానాగ్‌పూర్ టెనెన్సీ చట్టంను అమలుచేయకపోవడంతోనే ఇదంతా జరిగింది. ఇప్పుడు ఒక్కరొక్కరుగా జైలుకు వెళుతున్నారు. చివరికి మన మాజీ ముఖ్యమంత్రిని కూడా జైలుకు తీసుకెళ్లారని జెంఎంఎం ఎమ్మెల్యే లోబిన్ హెంబ్రోమ్ కీలక వ్యాఖ్యలుచేసారు. త్వరలోనే జెంఎంనుంచి హెంబ్రోమ్ వైదొలిగే అవకాశం ఉందని అందుకే ఇంతధైర్యంగా హేమంత్ సోరెన్‌పై విమర్శలుచేస్తున్నారని జాతీయ మీడియాలో కథనాలు వస్తు న్నాయి. కాగా చంపై సోరెన్‌కు మద్దతుగా సంతకంచేసిన ఎమ్మెల్యేల జాబితాలో హెంబ్రోమ్‌కూడా ఉన్నారని జెంఎంఎం ప్రధాన కార్యదర్శి సుప్రియోభట్టాచార్య వెల్లడించారు.

## కేజ్రీవాల్‌కు ఢిల్లీక్రైమ్‌బ్రాంచ్ నోటీసులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** ఆప్ ఎమ్మెల్యేలను కొనుగోలుచేసేందుకు బిజెపిప్రయత్నిస్తోందన్న ఆరోపణలకేసు దర్యాప్తులోభాగంగా సీఎం కేజ్రీవాల్‌కు ఢిల్లీ క్రైమ్‌బ్రాంచ్‌పోలీసులు శనివారం నోటీసు అందచేసారు. ఆరోపణలకు సంబంధించి మూడురోజుల్లోగా సమాధానం ఇవ్వాలని అందులోపేర్కొన్నారు. అంతకుముందు ముఖ్య మంత్రి నివాసం వద్ద సుమారు ఐదు గంటల హైడ్రామా చోటుచేసుకుంది. మే ఆయనకు నోటీసు అందచేశాం. ఆయన మూడురోజుల్లోగా లిఖితపూర్వకంగా బదులివ్వాలని ఒక పోలీస్ అధికారి తెలిపారు. బిజెపి నేతలు సంప్రదిం పులు జరిపిన ఆప్ శాసనసభ్యుల పేర్లను వెల్ల డించాల్సిందిగా కూడా క్రైమ్‌బ్రాంచ్ సిబ్బంది కేజ్రీవాల్‌ను కోరారు. అదే సమయంలో నోటీ సును ముఖ్యమంత్రి నివాసంలోని అధికారులకు అందచేసినట్లు పోలీసు వర్గాలుచెపుతున్నాయి. అంతకుముందు ముఖ్యమంత్రి నివాసంలోని అధికారులకు అందచేసినట్లు పోలీసువర్గాలు చెపు తున్నాయి. ముఖ్యమంత్రి నివాసానికి క్రైమ్ బ్రాంచ్ అధికారులు వెళ్లగా అక్కడ హైడ్రామా చోటుచేసుకుంది. ఏచట్టం ప్రకారం సిఎంకు వ్యక్తి గతంగా నోటీసు అందచేయాలని భావిస్తున్నారని ఆప్ నేతలు పోలీసులను నిలదీసారు. సమన్లకు కేజ్రీవాల్ స్పందించడంలేదని మద్యంకేసులో ఇడి అధికారులు కోర్టుకు నివేదిక ఇచ్చారు. నగదు అక్రమ చెలామణి వ్యవహారంలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు సమన్లుజారీచేసినా ఆయన విచారణకు హాజరుకావడంలేదని పేర్కొంటూ న్యాయస్థానంలో ఇడి ఫిర్యాదుచేసింది. ఈ మేరకు అదనపు చీఫ్ మెట్రోపాలిటన్‌మేజిస్ట్రేట్ దివ్య మల్హోత్ర ఎదుట ఫిర్యాదు దాఖలుచేయగా తదుపరి విచారణ ఈనెల ఏడుకు వాయిదా పడింది.

# తమపార్టీలో చేరాలని బిజెపి ఒత్తిడి




## మరోసారి కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** భారతీయ జనతాపార్టీ తమ పార్టీలోకి చేరాలని నాపై ఒత్తిడిచేస్తోందని, అయితే తాను ఖరాఖండిగా వచ్చేదేలేదని తేల్చి చెప్పానని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కొత్త వాదనను తెరపైకి తెచ్చారు. తమ పార్టీ ఎమ్మెల్యే లను కొనుగోలుచేసేయాలని ఎప్పటినుంచో బిజెపియత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఆదివారం ఢిల్లీపోలీసులు క్రైమ్‌బ్రాంచ్ సిబ్బంది కేజ్రీవాల్‌కు ఢిల్లీలో నోటీసులు అందచేసారు. అలాగే ఆప్ మంత్రి అతిషికి కూడా ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నోటీసులు జారీచేసారు. ఈ ఆరోపణలపై తమకు వివరాలివ్వాలని లేని పక్షంలో శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తామని పోలీసులు నోటీసుల్లోపేర్కొన్నారు. కేజ్రీవాల్ తనపై బిజెపి చేస్తున్న దాడులకు సంబంధించి ఈ ఒకేఒక్క ప్రసంగంతోనే సరిపెట్టారు. ఢిల్లీలోని రోహిణిలో ఒకపాఠశాలభవనం ప్రారంభోత్సవం సందర్భంగా కేజ్రీవాల్ బిజెపి వైఖరిపై మండిపడ్డారు. వారేది చేయాలనిభావిస్తే అదిచేసేస్తారని, అదేమీ జరగదని తానెవ్వరికీ తలొగ్గేప్రసక్తేలేదని కేజ్రీవాల్ ప్రకటించారు. వారు బిజెపిలోకి రావాలని మీకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పదేపదే ఒత్తిడి తెచ్చారని, అది ఎప్పటికీ వీలుకాదని వారికి స్పష్టంచేసా నన్నారు. వారు క్షమించడానికి మేమేమీ నేరాలు, ఘోరాలు, పెద్దపెద్ద తప్పులు చేయలేదని అన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు, క్లిని క్కులు, రోడ్ల అభివృద్ధికోసం మేం కృషిచేస్తు న్నామని కేజ్రీవాల్ చెప్పారు. కేజ్రీవాల్, అతిషి చేస్తున్న ఆరోపణలపై మూడురోజుల్లోపు తమకు వివరణ ఇవ్వాలని క్రైమ్‌బ్రాంచ్‌పోలీసులు నోటీ సుల్లో కోరారు. గతనెల 27వ తేదీ కేజ్రీవాల్, అతిషి ఇద్దరూ కూడా బిజెపి తమ ఎమ్మెల్యేలను కొనుగోలుకు కుట్రలుచేస్తోందని, తమ ఎమ్మె ల్యేలు ఒక్కొక్కరికీ 25 కోట్లు చొప్పున ఇచ్చేం దుకు ఆశలు చూపిస్తున్నారని, అంతేకాకుండా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చే గ్యారంటీలు కూడా ఇస్తున్నారని ఆరోపించిన సంగతి తెలి సిందే. అయితే బిజెపి ఈఆరోపణలను ఖండిం చింది. నిరాధారమని, తప్పుడు ఆరోప ణలని కొట్టిపారేసింది. ముఖ్యమంత్రి చేస్తున్న ఆరోపణ లకు ఆధారాలివ్వాలనిడిమాండ్‌చేసింది. ఇందుకు సంబంధించి కేజ్రీవాల్, మంత్రికి క్రైమ్ బ్రాంచ్ అధికారులు ప్రశ్నావళిని కూడా పంపించారు.

## మాస్కో భారత దౌత్య కార్యాలయంలో పాకిస్థాన్ గూఢచారి మేరఠ్‌లో అరెస్టు

**లక్నో, ఫిబ్రవరి 4:** భారత్-రష్యా వ్యూహాత్మక సంబంధాలపై పాకిస్థాన్ నిఘా పెట్టింది. ఏకంగా మాస్కోలోని భారత దౌత్య కార్యాల యంలో ఐఎస్ఐ తన గూఢచారిని నియమిం చింది. తాజాగా అతడిని యుపి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ మేరఠ్‌లో అదుపులోకి తీసుకుంది. నిందితుడిని సతేందర్ సివాల్‌గా గుర్తించింది. అతడు విదేశాంగ శాఖలో మల్టీ టాస్కింగ్ స్టాఫ్‌గా పనిచేస్తున్నాడు. భారత విదేశాంగ శాఖలో ఒక ఐఎస్ఐ ఏజెంట్ చొర బడ్డాడని రహస్య సమాచారం అందడంతో ఎటిఎస్ అప్రమత్తమైంది. అతడు భారత సైన్యానికి సంబంధించిన సున్నితమైన సమా చారాన్ని పాక్ నిఘా సంస్థకు అందజేస్తున్నా డని.. ప్రతిగా డబ్బు తీసుకొంటున్నట్లు పసిగట్టింది. ఈ సమాచారం భారత్‌కు భారీ ముప్పుగా పరిణమించే ప్రమాదం ఉందని అధికారులుపేర్కొన్నారు. నిందితుడు సతేందర్‌ది హాపూర్ జిల్లా షమహిద్దు యూన్‌పుర్‌గా గుర్తించారు. అతడు మాస్కోలోని కార్యాల యంలో 2021 నుంచి ఇండియా బేస్డ్ సెక్యూరిటీ అసిస్టెంట్‌గా (ఐబిఎస్ఎ)గా బాధ్య తలు నిర్వహిస్తున్నాడు. పాక్ గూఢచర్య నెట్ వర్క్‌లో అతడు కీలకవ్యక్తని అధికారులు చెబుతు న్నారు. తన హోదాను అడ్డం పెట్టుకుని అతడు ముఖ్యపత్రాలనుసంపాదించాడు. వీటిల్లో రక్షణ, విదేశాంగ శాఖ నిర్ణయాలు, సైన్యం రోజువారీ కదలికలు వంటి వివరాలున్నాయి. ఈ క్రమంలో అతడు కొందరు భారత అధికారులకు లంచాలు కూడా ఆశ చూపాడు. ఈ సమాచారాన్ని పాక్ లోని ఐఎస్ఐ ప్రతినిధులకు చేర్చాడు. అతడి కదలికలపై నిఘా పెట్టిన తర్వాతే ఎటిఎస్ అధికారులు మేరఠ్‌లో విచారణకు పిలిపించారు. అడిగిన ప్రశ్నలకు అతడు సరైన సమాధానాలు ఇవ్వలేదు. చివరికి తాను పాక్‌కు గూఢచర్యం చేస్తున్నట్లు అంగీకరించారు.



## కాశ్మీర్‌లో పెద్ద ఎత్తున కురుస్తున్న మంచు

### వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం


**శ్రీనగర్, ఫిబ్రవరి 4:** కాశ్మీర్‌లోయలో కురుస్తున్న భారీ హిమపాతం వల్ల ఆదివారం కాశ్మీర్‌నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. విమానసర్వీసులు తాత్కా లికంగా రద్దుచేసారు. ఇప్పటికే నాలుగు విమానాలను రద్దుచేసిన ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా మిగిలిన షెడ్యూల్డ్ విమానాలను స్టాండ్‌బైలో ఉంచారు. గత రాత్రి మంచు కురవడం వల్ల మెల్లగా ప్రారంభం కాగా ఉదయం కాసేపు ఆగింది. రన్‌వేను క్లియర్‌చేసి విమానాలనుప్రారంభించాలనుకునేసమయానికి మళ్లీ మంచుకురవడం మొదలైందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం కాశ్మీర్‌లోని ఎత్తయిన ప్రాంతాల్లో తెల్లవారుఝామునుంచి మంచు కురుస్తోంది. శ్రీనగర్‌జమ్ము జాతీయ రహదారిపై వరుసగా మూడోరోజు అనేకచోట్ల మంచుపేరుకు పోవడంతోపాటు కొండచరియలు విరిగిపడు తుండటంతో రోడ్ల క్లియరెన్స్ పనులు జరుగు తున్నాయి. రోడ్లపైనుంచి మంచును తొలగించేం దుకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

## రష్యాఆక్రమిత నగరంపై ఉక్రెయిన్ దాడులు

### బేకరీ ధ్వంసం, 28 మంది మృతి

**క్యీవ్, ఫిబ్రవరి 4:** రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ నగరంలోని లిసిచాన్స్క్‌లో ఉక్రెయిన్ దాడుల్లో ఒక బేకరి ధ్వంసం అయిందని, కనీసం 28 మందివరకూ చనిపోయినట్లు రష్యా అధికారులు వెల్లడించారు. మరో పదిమందిని ధ్వంసం అయిన బేకరి శిధిలాలనుంచి వెలికి తీసినట్లు తెలిపారు. అయితే ఉక్రెయిన్‌పరంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. రష్యా, ఉక్రెయిన్‌లు రెండూ కూడా సుదూర ప్రాంత క్షిపణులతోనే దాడులు చేసుకుంటున్నాయి. 1500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలనను సైతం ఛేదించే విధంగా దాడులు జరుగుతున్నాయి.

# ఆర్మీయూనిఫామ్‌ల అక్రమ అమ్మకాలపై దాడులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** సైన్యానికి యుద్ధంలో ఉపయోగపడేలా ప్రత్యేకంగా డిజిటల్ టెక్నాలజీ సాయంతో సిద్ధంచేసిన యూనిఫామ్‌లను పోలిన దుస్తుల విక్రయాలపై దాడులు ప్రారంభించారు. పూణె, అహ్మద్‌నగర్‌లలోని భింగర్ క్యాంప్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో తనిఖీలుచేపట్టారు. దక్షిణ కమాండ్ సైనిక ఇంటెలిజెన్స్ విభాగం సాయంతో పోలీసులు వీటిని నిర్వహించారు. 40 నకిలీ యూనిఫామ్‌లను స్వాధీనంచేసుకుని ఒకరిని అదుపులోకి తీసుకు న్నారు. నిందితుడు నాసిక్‌జిల్లా వాసి. ఎలాంటి లైసెన్సులు లేకుండా వీటిని కొనుగోలుచేసినట్లు తెలిపాడు. దీనితో కేసునమోదుచేసి దర్యాప్తుచేపట్టారు. 2022 జనవరి 15న భారత సైన్యంకోసం సరికొత్త యూనిఫామ్‌ను ఆవిష్క రించారు. దీనిని డిజటల్‌టెక్నాలజీ సాయంతో తయారుచేసారు. ప్రస్తుతం ఉన్న యూనిఫామ్‌ను దీనితోభర్తీచేస్తున్నారు. ఈ వస్త్రం తేలిగ్గా బలంగా గాలి ఆడేట్లు నిర్వహణకు తేలిగ్గా ఉండేట్లు తయారుచేసారు. ఈ యూని ఫామ్ డిజైన్‌పై సైన్యానికి పదేళ్లపాటు మేధోసంపత్తి హక్కులున్నాయి. ఇప్పటికే 50 వేల జతలు క్యాంటీన్‌స్టోర్ డిపార్టుమెంట్‌కొనుగోలుచేసింది. వీటిని సరైన విధానంలో కుట్టేలా ఆర్మీ పౌర దర్జీలకు శిక్షణ శిబిరాలుకూడా నిర్వహిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో సైనిక దుస్తులు ఎలాంటి అనుమతులు లేకుండా విక్రయించేవారిని నిరోధించేందుకే తాజాగా దాడులుచేసినట్లు అధికారులు తెలిపారు.

# బాలియాలో సామూహిక వివాహాల కుంభకోణం



**బాలియా( ఉత్తరప్రదేశ్), ఫిబ్రవరి 4:** సామూహిక వివాహాల పేరిటభారీఎత్తున అవినీతి కుంభకోణాన్ని పోలీసులు వెలికి తీసారు. 15 మందితో పాటు ఇద్దరుప్రభుత్వ అధికారులు సిబ్బందినికూడా యుపి పోలీసులు అరెస్టుచేసారు. ఒకే ఒక్క ఆధారంతో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి వీరందరినీ పట్టుకున్నారు. ఒక విడియో బయటకు రావడం ఆ విడియోలో వధూవరులు దండలు మార్చుకోడానికి బదులు కేవలం వధువు మాత్రమే దండలు తమకు తామే వేసుకోవడం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. అలాగే పెళ్లికుమారులుగా దుస్తులుధరించినవారు వారి ముఖాలను రంగు దుస్తులతో కప్పేసుకుని వచ్చినట్లు తెలుస్తోంది. గతనెల 25వ తేదీ యుపిలోని బాలియా జిల్లాలో ఈ సామూహిక వివాహాలుజరిగాయి. ఈకార్యక్రమంలో సుమారు 568 మంది జంటలు పెళ్లిచేసుకున్నారని, అయితే వీరిలో అనేకమందికి వధూవరులుగా నటించినందుకు కొంత సొమ్ములిచ్చినట్లు వెలుగులోకి వచ్చింది. ఐదు వందలరూపాయలనుంచి రెండువేల రూపాయలవరకూ వధూవరులుగా వచ్చినవారికి చెల్లించారని స్థానికుడు విమల్‌కుమార్‌పాథక్ చెప్పారు. 19 ఏళ్ల యువకుడు ఎన్డీటీవీతో మాట్లాడుతూ పెళ్లికుమారుడుగా నటించేందుకు సొమ్ములిస్తామని వచ్చారని, తాను ఆపెళ్లిళ్లు చూద్దామని అక్కడకు వెళ్లానన్నాడు. వాళ్లు నన్ను అక్కడ కూర్చోమని చెప్పారని, మేంనీకు డబ్బులిస్తామని చెప్పారని, నాలాగే అనేకమందిని తీసుకొచ్చారన్నాడు. ఈ సామూహిక వివాహాల కార్యక్రమానికి బిజెపి ఎమ్మెల్యే కేత్కీసింగ్ ముఖ్య అతిథిగా వచ్చారన్నారు. రెండురోజుల ముందు తనకు చెప్పారని తనకు ఏదో జరుగుతుందన్న అనుమానం వచ్చిందని, అందుకే తాను పూర్తి విచారణచేయాలని కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

ప్రభుత్వ వెబ్‌సైట్‌ప్రకారంచూస్తే ప్రభుత్వం ఈ పథకం కింద 51వేల రూపాయలు ఇస్తోందని, ఈమొత్తంలో 35 వేల రూపాయలు బాలికకు, పదివేల రూపాయలు పెళ్లి సామగ్రి కొనుగోలుకు ఇస్తారని, ఆరువేల రూపాయలు ఈకార్యక్రమానికి ఖర్చులుగా చెల్లిస్తారని చెప్పారు. నిందితుల ఖాతాల్లోకి సొమ్ములు బదిలీకాకముందే ఈ కుంభకోణం వెలుగుచూసిందని, వెంటనే ముగ్గురుసభ్యుల కమిటీకి నివేదించి విచారణచేయాలని, అందరు లబ్దిదారులను పరిశీలనచేయాలని ఆదేశించామన్నారు. పూర్తి విచారణ నివేదిక అందేంతవరకూ లబ్దిదారులకు ఎలాంటి లబ్ది అందదని సొమ్ములు కూడా నిలిపివేసినట్లు అధికారులు చెప్పారు.

## మీలో మహిళా విలేకరులు లేరెందుకు?

### మీడియాకు అఖిలేష్ యాదవ్ వింతప్రశ్న



**లక్నో, ఫిబ్రవరి 4:** మహిళా సర్పంచ్ స్థానంలో ఆమె బంధువు ఒకరు హాజరుకావడంపై మీడియా అడిగినప్రశ్నలకు సమాజ్‌వాదిపార్టీ అధినేత అఖిలేష్‌యాదవ్ అసహనం ప్రకటిం చారు. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకి జిల్లా బల్హార పంచాయతీలో ఉత్తమ విద్యార్థులకు లాప్‌టాప్‌ల పంపిణీచేపట్టారు. దీనిని స్థానిక సర్పంచ్ షబానా ఖాతూన్ నిర్వహించాల్సి ఉంది. కానీ కార్యక్రమం మొదలుకాగానే ఆమె అదృశ్యం అయింది. ఆమెభర్తసోదరుడు ఆయాజ్ ఖాన్ కార్యక్రమానికి వచ్చాడు. అక్కడ ఏర్పాటు చేసిన బోర్డులపై కూడా ఆమెపేరులేదు. ఆయాజ్ పేరుంది. పక్కనే ఛైర్మన్ అని రాసిఉంది. నిజా నికి ఆమె ఏనాడూ పంచాయతీ సమావేశాలకు కార్యక్రమాలకు హాజరుకాలేదు. ఆమెభర్త సోద రుడే మొత్తం చూసుకునేవాడు తాజాగా లాప్‌ట్యాప్‌ల పంపిణీ కార్యక్రమంలో పాలొనగనేందుకు అఖిలేష్‌యాదవ్ వచ్చారు. మహిళా సర్పంచి గైర్హాజరుపై ఆయన్ను మీడియా ప్రతి నిధులు అడిగినప్రశ్నలకు ఛలోక్తులు విసిరారు. ఇదేమైనా కొత్తా చాలామంది సర్పంచులభర్తలు ఇక్కఉన్నారు. ఇది నిజంగా ఒక సమస్యే. నేనొక ప్రశ్న అడుగుతా. మీ రిపోర్టర్లలో అందరూ పురు షులే ఎందుకున్నారని ఎదురుప్రశ్నించారు. దీనితో ఆయన మద్దతుదారులు కేరింతలు కొట్టారు. మీఛానల్‌లో మహిళా రిపోర్టరు లేకపోతే ఎవరిని పంపిస్తారు? అంటూ మరోవిలేకరిని ప్రశ్నించారు. తాను వారిప్రశ్నకుసమాధానం మాత్రమే ఇస్తున్నట్లు అఖిలేష్ చెప్పి అక్కడినుంచి

## కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ కుమార్తెపై కేసు




**లక్నో, ఫిబ్రవరి 4:** ఒక వర్గం మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ కుమార్తె సురన్యాపై కేసు నమోదైంది. అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతి ష్ఠను ఉద్దేశించి ఆమె గత నెల 20న సోషల్ మీడియాలో కొన్ని వ్యాఖ్యలు చేశారు. అయోధ్య కార్యక్రమానికి నిరసనగా తాను మూడు రోజుల పాటు ఉపవాసం ఉంటున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టుపై వివాదం చెలరేగింది. సుప్రీంకోర్టు న్యాయవాది, బిజెపి నేత అజేయ్ అగర్వాల్ శనివారం ఢిల్లీ సైబర్ పోలీసుస్టేషన్‌లో ఆమెపై ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ నేపథ్యంలో సురన్యా ఇల్లు ఖాళీ చేయాలని జాంగ్ పుర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరింది. శాంతి, సామరస్యాలకు భంగం కలి గించే చర్యలు చేపడుతున్నందున తమ కాలనీ నుంచి వెళ్లిపోవాలని కోరుతూ బుధవారం లేఖ రాసింది. దీనికి ఆమె ఫేస్‌బుక్‌లో సమాధాన మిస్తూ.. తాను నివసిస్తున్న ఇంటికి సదరు రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో సంబంధం లేదని పేర్కొన్నారు.

# అప్పుల బాధ తాళలేక దంపతులు ఆత్మహత్య




పెనుమంట్ర, ఫిబ్రవరి-04, ప్రభాతవార్త: అప్పుల బాధ తాళలేక దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం పెనుగొండ మండలం సిద్ధాంతం శాలిపేటలో విషాదాన్ని నింపింది. వివరాలు ప్రకారం పడవల సత్యనారాయణ (54), పడవల లక్ష్మి(50) తన సొంత మామ ఇంట్లో కొంత కాలంగా నివాసం ఉంటున్నారు. పడవల సత్యనారాయణకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమార్తెలకు పెళ్లిళ్ల అయి పోవడంతో ఆర్థికంగా అప్పులు బారిన పడ్డారు. వీరికి చిన్న బట్టలు షాపును ఉండేదని, అప్పులు ఎక్కువ కావడంతో షాపును అమ్మి వేసి పెనుగొండకు చెందిన బట్టల షాపులో జీతానికి సత్యనారాయణ పని చేస్తున్నారు. అప్పులు తీర్చే మార్గం లేక భార్యాభర్తలు మాట కలుపుకొని నాలుగు పేజీలు సూసైడ్ నోట్ రాసి వేర్వేరు గదిలో ఉరి వేసుకుని ఆత్మ చేసుకున్నారు. సత్యనారాయణ, లక్ష్మి ఆత్మహత్యకు ఎవరు బాధ్యులు కాదని తెలిపారు. ఇతనికి సుమారు ఐదు లక్షలపైగా అప్పు ఉన్నట్లు సమాచారం. సొంత మామయ్యలు గతంలో ఆర్థిక సాయం చేసినప్పటికీ తీరక పోవడంతో చివరకు ఇద్దరు ఆత్మహత్యాయత్నాన్ని పాల్పడ్డారు. ఈ సంఘటనపై పెనుగొండ పోలీస్ స్టేషన్ కు బంధువులు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఇన్చార్జ్ ఆచంట ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# పులి పాదముద్రలు గుర్తింపు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : కొవ్వాడ పరిసరాల్లో పులి పాదముద్రలు గుర్తించినట్లు డీఎఫ్వో రవీంద్ర ధామ స్పష్టం చేశారు. కొవ్వాడ సమీప గ్రామాలైన రాజవరం, యర్రాయిగూడెం, కామయ్యకుంటు, లంకాలపల్లి, నాగన్నగూడెం, బందార్లగూడెం, పండుగూడెం, కోపల్లి, వీరన్నపాలెం, డిప్పకాయలపాడు, కన్నాపురం గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పులి తిరుగు ప్రయాణంలో ఉన్నట్లుగా పాదముద్రల ద్వారా తెలుస్తోందన్నారు. అటవీ శాఖ వారు సదరు పులి సంచరించే ప్రాంతానికి అన్ని వైపుల చుట్టూ 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న సుమారు 10 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయడానికి మైకు ద్వారా ప్రచారం చేస్తున్నట్టు తెలిపారు. ఎన్‌టీసీఏ న్యూఢిల్లీ వారి సూచనలతో కెమెరాలు నిరంతరం పులి కదలికలను తెలుసుకోవడానికి ప్రత్యేక టీమ్‌ల ద్వారా పెట్రోలింగ్ చేస్తున్నట్టు తెలిపారు. మైక్ ద్వారా సదరు గ్రామాలకు చెందిన ప్రజలకు తగు జాగ్రత్తలు, సూచనలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ తరపున డీఎఫ్వో రవీంద్ర సూచించారు.

# చింతలపూడిలో నేడు చంద్రబాబు సభ

- భారీ జన సమీకరణకు కసరత్తు
- దెందులూరు లో జగన్ సభకు దీటుగా ఉండాలని ఏర్పాట్లు
- జిల్లా నాయకుల ఉరుకులు పరుగులు
- తూర్పు పశ్చిమ జిల్లాల నుండి పెద్ద ఎత్తున శ్రేణుల రాక





**చింతలపూడి.... ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ చింతలపూడిలో సోమవారం మధ్యాహ్నం ఏర్పాటు చేశారు. దాదాపు లక్ష మంది పైగా పట్టే మైదానంలో సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. వైసిపి అధ్యక్షులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం పేరుతో ప్రకటించిన ఎన్నికల యుద్ధంలో తాజాగా దెందులూరు లో జరిగిన సభకు జన సముద్రం కనబడుతుంది. గోదావరి జిల్లాల నుండి పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించారు. ఇదే జిల్లాలో దెందులూరు కు దగ్గరగా జరుగుతున్న చింతలపూడి దేశం సభ కూడా అంతే దీటుగా ఉండాలని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. చింతలపూడి కి దేశం అభ్యర్థిత్వం ఇద్దరు ముగ్గురు ఆశిస్తున్నారు. దీంతో వారంతా చంద్రబాబు సభను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. ఇటీవల జరిగిన జగన్ సభల్లో తాను అభిమన్యుడిని కానని అర్జునుడు నాని కృష్ణుడి పాత్ర ప్రజలదేనని చెప్పుకొచ్చారు. ఈ కామెంట్స్ పై చంద్రబాబు ఎలా స్పందిస్తారో చూడాలని బాబు బహిరంగ సభ ఎటువంటి చనుకులకు నోచుకుంటుందని అభిమానులు ఎదురుచూస్తున్నారు. పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు శ్రేణులు తరలి వెళ్ళే ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశారు.

**"రా కదలి రా**

నిడమర్రు ప్రభాత న్యూస్ : నిడమర్రు మండలం (ఉంగుటూరు ) జనసేన పార్టీ ఇన్చార్జి పచ్చమట్ల ధర్మరాజు తెలుగుదేశం పార్టీకి మద్దతుగా చింతలపూడి నియోజకవర్గంలో జరగునున్న నారా చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభకు భీమడోలు మండలం గుండుగొలను సెంటర్ నుండి రేపు మధ్యాహ్నం 1 గంటకి జనసేన తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరనున్నారు . కావున నియోజకవర్గం లోని జనసేన తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలుశ్రేణులు వీర మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. నియోజవర్గం ఇంచార్జ్ పచ్చ మట్ల ధర్మరాజు తెలియజేశారు

**రా... కదలిరా... సంసిద్ధం సభ సిద్ధం..**

చింతలపూడి ప్రభాతవార్త ఫిబ్రవరి 4.. రేపు జరిగే మహాసభను సభస్థలిని పర్యవేక్షించి ఏర్పాట్లను చూసిన జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు దెందులూరు పార్టీ నాయకులు అశోక్ గౌడ్ ఆశావాహులు సొంగ రోషన్ కుమార్ బొమ్మ జి అనిల్ బోడ అనిష్ మారుమూడి తామస్ నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే ముదునూరి పై విమర్శలు అసంబద్ధం

## - రాజకీయ మైలేజీ కోసం మాధవ్ విమర్శలు



ప్రభాతవార్త నరసాపురం : మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాద్ రాజు పై చేస్తున్న విమర్శలు కేవలం రాజకీయ మైలేజీ కోసమేనని ఆయన ఆరోపణల్లో ఎక్కడ ఇసుమంత కూడా నిజం లేదని మత్స్యకార నాయకులు అండ రాజు చల్లారావు బర్రె శంకర్ అన్నారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాధవ నాయుడు వరుసగా చేస్తున్న ఆరోపణలను తోసి పుచ్చారు. ఎంతో నిజాయితీగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రసాదరాజును కేవలం రాజకీయ దృష్టితో చేస్తున్న విమర్శలు సహితకం కాదని అందులో ఎలాంటి నిజం లేదని వారన్నారు. హార్బర్ నిర్మాణం వశిష్ట వారిది జరిగి తీరతాయని ఇందుకోసం ఆయన ప్రతిష్టమైన పునాది వేశారని హార్బర్ నిర్మాణం వారధి జరిగి తీరగలవ అన్నారు .

# ఎమ్మెల్యే చెప్పే అభివృద్ధి కరపత్రాలకే పరిమితం



నరసాపురం ప్రభాతవార్త :సిఎం జగన్, ఎమ్మెల్యే ప్రసాదరాజు రూ. 3,200 కోట్లతో చేసిన శంకుస్థాపన పనులన్నీ మోసమేనని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. ఆదివారం వేములదివి గ్రామంలో బియ్యపుతిప్ప హార్బర్, నల్లి క్రీక్, అవుట్ ఫాల్ స్లూయిజ్ ప్రాంతాలను వందలాది టిడిపి జనసేన పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి 50 కార్లతో నరసాపురం పట్టణం పుర వీధుల గుండా వేములదివి వరకు భారీ ర్యాలీగా వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ప్రజలను మాయ చెయ్యటమే కాకుండా, అభివృద్ధి పనుల పేరిట ఆర్థిక లబ్ది పొందుతున్నారని అన్నారు. హార్బర్ పేరుతో ప్రజలను మోసంచేసి హార్బర్ పరిసర ప్రాంతాలలో బినామీ పేర్లతో భూములు కొనుగోలు చేశారని అన్నారు. జిల్లా కేంద్రం తరలి పోయిన దానిని తలదన్నే అభివృద్ధి నరసాపురం నియోజకవర్గంలో చేస్తాను అని పలికి 2022 నవంబర్ లో సిఎం జగన్ తీసుకువచ్చి రూ. 3,200 కోట్ల అభివృద్ధి పనులకు బటన్ నొక్కి 14 నెలలు గడిచినా ఎమ్మెల్యే ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. పైగా నేను శంకుస్థాపన, కొబ్బరికాయ కొట్టిన పనులు పూర్తిచేసి అక్కడ నుండే మాట్లాడతాను అని ఎమ్మెల్యే ప్రసాదరాజు పత్రిక ముఖంగా తెలిపారని అన్నారు. ఎమ్మెల్యే చెప్పే అభివృద్ధి ప్రజలను పంచే కర్ర పత్రాలకే పరిమితమని అన్నారు. టిడిపి హయాంలో అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు ని కలిసి బియ్యపుతిప్ప హార్బర్ కు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణానికి రూ. 13.58 కోట్లు మంజూరు చేయించి అప్పటి పంచాయితీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ తో శంకుస్థాపన చెయ్యటం జరిగిందని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఆ నిధులతో పనులు చేయిస్తే ఆయనకు లబ్ది ఉండదనీ, ప్రతిపక్షం కు పేరు వస్తుందని దుర్మార్గపు ఆలోచనతో పనులు నిలుపుదల చేసారన్నారు. హార్బర్ నిర్మాణ పేరుతో రూ. 429.43 కోట్ల తో శంకుస్థాపన చేశారు తప్ప ఏ పని మొదలు కాలేదన్నారు. అలాగే టిడిపి హయాంలో మంజూరు చేసిన పనులు నల్లి క్రీక్ పనులు



అపివెయ్యటం వల్ల సుమారు 4500 ఎకరాలకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వేములదివి లో కుక్కిలేరు డెడ్జింగ్ పనులు, బియ్యపుతిప్ప అవుట్ ఫాల్ స్లూయిజ్ పనులు నిలిచి పోవటంతో పుడికపోయి చుట్టూ పక్కల గ్రామాలలో వేల ఎకరాల వ్యవసాయానికి సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నా వైసిపి ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పట్టికుకొకపోవటం దారుణమన్నారు. బియ్యపుతిప్ప హార్బర్, నల్లి క్రీక్, కుక్కిలేరు డెడ్జింగ్ పనులు, బియ్యపుతిప్ప అవుట్ ఫాల్ స్లూయిజ్ పనులను వెంటనే మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు.

# కొబ్బరి గోడౌన్ అగ్ని కీలలకు ఆహుతి

## 100 కుటుంబాలకు జీవనోపాధి కరువు



పాలకొల్లు ప్రభాతవార్త :మండల కేంద్రంలో ఎలమంచిలిలో శనివారం రాత్రి జరిగిన కొబ్బరిగూడాన్ అగ్ని ప్రమాదం పరిసర ప్రాంత రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. దాదాపు కోటి రెండు కోట్ల మధ్య నష్టం వాటిల్లడంతో ఈ పరిశ్రమను ఏర్పాటు చేసిన రైతు దీనిపై ఆధార పడ్డా దాదాపు 100 పైగా కుటుంబాలు జీవనోపాధి కోల్పోయారు. ఒకటి రెండు రోజుల్లో ఎగుమతి చేద్దామనుకున్నా కురిడీ కాయ అగ్నికీ ల లకు ఆహుతి కావడం అందరినీ విషాదంలో ముంచివేసింది. ఫైర్ సిబ్బంది ఓఎన్జిసి సహకారంతో ఐదు శకటాలను ఏర్పాటుచేసి యుద్ధ ప్రాతిపదికపై మంటలను అదుపు చేసిన నష్టం మాత్రం లక్షల మీదే ఉంది. ప్రమాదానికి గల కారణాలను స్పష్టంగా చెప్పలేము అని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. దర్యాప్తులో ఈ విషయాలు తేలతాయన్నారు. ఈ గొడవను పక్కన మరో పెద్ద గొడవను కూడా ఉంది. దానికి మంటలు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది కంట్రోల్ చేయగలిగారు. కురిడీ కాయ కావడం వల్ల మంటలు క్షణాల్లో చెలరేగిపోయాయి. పై అంతస్తు నుండి మొదటి అంతస్తులోకి రావడానికి ఎంతో సమయం పట్టలేదు. అందువల్ల మూడు అంతస్తులోనూ ఉన్న దాదాపు పది లక్షల కొబ్బరి బుగ్గిపోయింది. రుణాలు తెచ్చి చేస్తున్న వ్యాపారం ఎదురుగా బూడిదగా మారిపోవడంతో యజమాని దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారు. మండలంలోని ప్రముఖులు వ్యాపారులను కలిసి ఊరడించారు. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటాము అని హామీ ఇచ్చారు. వైసీపీ నాయకులు గుడాల గోపి మండల నాయకులు వీరిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# జగన్ రెడ్డి ప్రభుత్వం...లూటీ ప్రభుత్వం- మాజీ మంత్రి పితాని



పెనుమంట్ర, ఫిబ్రవరి-04, ప్రభాతవార్త: జగన్ రెడ్డి ప్రభుత్వం...లూటీ ప్రభుత్వం అని, అవినీతి రాజ్యానికి చక్రవర్తి జగన్మోహన్ రెడ్డి అయితే, అవినీతి రారాజు రంగరాజు అని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ విమర్శించారు. నాలుగేళ్ల జగన్ రెడ్డి ప్రభుత్వంలో లిక్కర్ ఇసుక మద్యం మాఫియా తో జగన్ ప్రభుత్వం లూటీ చేసిందని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రమైన పెనుగొండలోని శివాలయం వీధి, గుబ్బలగుడెం, చిన్నవారిపాలెం,రామినీడి వారి వీధి,బీడు, ప్రాంతాల్లో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్రను వహించారు. అడుగడుగునా మహిళలు నీరాజనాలు పలుకుతూ హారతులు పట్టారు ఏప్రిల్ లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ఒకపక్క సంక్షేమ బటన్ నొక్కుతూ మరొకపక్క రెట్టింపు సొమ్మును జగన్మోహన్ రెడ్డి లూటీ చేశారని గుర్తు చేశారు. ఓటుకు ఎన్ని వేల రూపాయలు ఇచ్చిన ఇంకా ప్రజలకు జగన్ ప్రభుత్వం రుణపడి ఉంటుందని అన్నారు. ఇంటింటికి స్టిక్కర్లు అంటించి నీవే మాకు నమ్మకం జగన్ అంటూ కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. ఇప్పుడు స్థానిక శాసనసభ్యుడు ఐకేపీ అధికారులను, సీఏలను బ్లాక్ మెయిల్ చేసి డ్వాక్రా మహిళలను తూర్పు పాలెం తన కార్యాలయానికి రప్పించుకుని ఎన్నికలు వస్తున్నా వేళ ఎన్నుకల పండగ నిర్వహించి చీరలు, భోజనాలు పెడుతూ మహిళలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. సిద్ధం బహిరంగ సభ ద్వారా జగన్మోహన్ రెడ్డి ప్రజలను మాయ చేయాలని ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోవాలని సైకిల్ ప్రభుత్వం లోనే సంక్షేమం అందుతుందని ప్రజలు విశ్వసిస్తూ పాదయాత్రలో బ్రహ్మరథం పడుతున్నారని పితాని సత్యనారాయణ అన్నారు. రాబోయేది జనసేన టిడిపి కూటమిని సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది చంద్రబాబేనని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు తెలుగుదేశం జనసేన కూటమిని ఆదరిస్తున్నారని జగన్ ప్రభుత్వానికి అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయని చెప్పారు. ప్రజలకు ఎన్ని మాయమాటలు చెప్పిన జగన్ పార్టీకి ఓటు వేసే పరిస్థితి లేదని అన్నారు.

# ఓటు ప్రాముఖ్యతను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి

## - భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్ రోడ్డులో అవగాహన ర్యాలీ




భీమవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :ఓటు ప్రాముఖ్యతను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని, ఓటు హక్కుపై వినియోగంపై జిల్లా అధికారులు చేస్తున్న విస్తృత అవగాహన ప్రచారం అద్వితీయమని పలువురు వక్తలు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ అధ్వర్యంలో భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్ రోడ్డులో ఓటు హక్కు .. ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ కరపత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ పి అమూల్యరావు, రీడర్స్ ఫోరమ్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రమణ్యం, బొమ్మిడి వెంకటేశ్వర రావు, పాస్టర్ కృపావరం మాట్లాడుతూ ఓటు విలువ తెలియక చాలా మంది ఓటును వేయడం నిర్లక్ష్యం చేస్తున్నారని, ఓటు వజ్రాయుధమని, ఓటును వేయడంలో నిర్లక్ష్యం వద్దని అన్నారు. పలువురు ప్రయాణికులు పి భాగ్యలక్ష్మి (నిడదవోలు), కే సత్యవతి (తణుకు), ఎం గంగాధరం (తణుకు), ఎల్ సత్యనారాయణ (నిడదవోలు) మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటు వేయడానికి ఓటు వేయించడానికి కృషి చేయాలని అన్నారు. ఓటును సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని, సుస్థిర పాలకులను ఎన్నుకోవడానికి ఓటు వజ్రాయుధమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ఓటర్ చైతన్య ప్రతిజ్ఞ నిర్వహించి ఓటర్ గా నీ కర్తవ్యం విస్మరించరాదని అన్నారు. కార్యక్రమంలో తబల దుర్గాప్రసాద్, స్కవెంజర్, పద్మావతి, బేతస్థా దేవుని మందిరం సభ్యులు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యానికి ఇద్దరు యువకులు దుర్మరణం



పెనుమంట్ర, ఫిబ్రవరి-04, ప్రభాతవార్త: ఆటో డ్రైవర్ నిర్లక్ష్యానికి ఇద్దరు యువకులు దురదృష్టవశాత్తు మృతి చెందగా, మరో ఐదుగురు తీవ్ర గాయాలు పాలైన సంఘటన ఆచంట మండలంలోని కోడేరులో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం ఆచంట మండలం కరుగోరుమిల్లి ముత్యాలపల్లి గ్రామానికి చెందిన నక్కా వాసుదేవ (13) కుక్కల నాగరాజు (12) తూర్పుపాలెం నుండి ఇంటికి వెళ్తుండగా వీరు ప్రయాణిస్తున్న ఆటో కోడేరు వచ్చేసరికి బోల్తా పడి ప్రమాదానికి గురైంది. ఆటోలో ఎనిమిది మంది ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంలో వాసుదేవ, నాగరాజు ఇద్దరు యువకులు అక్కడి కక్కడే మృతి చెందారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిలో కుక్కల విశ్వనాథం, కుక్కల కృష్ణ, నేలపూడి జయ, సుశాంత్ కుమార్, అచ్యుత్ నారాయణమూర్తిలుగా గుర్తించారు. కుటుంబానికి చేదుడు వాదోడుగా ఉండాల్సిన ఇద్దరి యువకుల మృత దేహాలను చూసి తల్లిదండ్రులు, బంధువులు కన్నీటి పర్యంతం అయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# 60 సార్లు రక్తదానం చేసిన ఆర్టిస్ట్ జనసేన సత్యం




ప్రభాతవార్త నరసాపురం : ఆయన బొమ్మలు బాగా వేస్తాడు. ఆర్టిస్ట్ సత్యంగా పేరు పొందాడు. రాజకీయాల్లో చురుకుగా పాల్గొని జనసేన పార్టీలో నియోజకవర్గ స్థాయి పార్టీ అధికార ప్రతినిధిగా పేరుపొందాడు. ఎక్కడ సాంస్కృతి కార్యక్రమం జరిగిన అక్కడ సత్యన్ ఉంటాడు. ఇప్పుడు రక్తదానం చేయడంలో కూడా చురుకేన పాత్ర వహిస్తూ ఇప్పటికీ 60 సార్లు రక్తదానం చేశాడు. అలా సమాజ సేవలో కూడా తనదైన ముద్రను వేసుకుంటున్నాడు సత్యన్. ఈరోజు జనసేన పార్టీ ఆఫీసులో చిరంజీవి యువత సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ నర్సాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ చిరంజీవి అభిమానులు మీ ఆశీస్సులు కావాలని రేపు 2024లో జరుగు ఎలక్షన్లో మీరందరూ కష్టపడి పనిచేసి నరసాపురంలో జనసేన పార్టీ జెండా ఎగరవేయాలని ఆయన మాట్లాడారు ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు కోపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మా చిరంజీవి ఫ్యాన్స్ లో ప్రముఖుడు చిత్రకారుడు దివి సత్యన్ జనసేన పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పదవి ఇవ్వటం మాకు అందరికీ ఇచ్చినట్టుగా భావిస్తున్నాం సత్యన్ చిరంజీవి యువతలో దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు బ్లడ్ డొనేషన్ క్యాంపులు మెడికల్ క్యాంపులు నిర్వహించి అందరి మన్ననలను పొందిన వ్యక్తి దివి సత్యన్ గారు అని ఆయన మాట్లాడారు దివి సత్యన్ మాట్లాడుతూ జనసేన పార్టీ 2024 లో నరసాపురంలో జనసేన పార్టీ అధిక మెజార్టీతో గెలిపిస్తామని ఈ రెండు నెలలు కష్టపడి పనిచేసి ప్రతి ఒక్కరిని జనసేన పార్టీకి ఓటు వేయాలని గ్లాస్ గుర్తుకు ఓటు వేద్దాం ఆంధ్రప్రదేశ్ ని కాపాడుకుందాం అని సత్యన్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు ఆకాం చంద్రశేఖర్ నర్సాపురం నియోజకవర్గ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు కోపెల్లి శ్రీనివాస్ బోయిడి శ్రీనివాస్ యాదం రెడ్డి సుబ్బారావు బల్ల సత్తిబాబు పిల్ల శ్రీహరి వలవల నాని కోటి వాటాల రామారావు తోట శ్రీధర్ సుమారు 500 మంది చిరంజీవి అభి మానులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పనలో ప్రభుత్వంనిర్లక్ష్యం: ఎమ్మెల్యే మంతెన రామరాజు

కాళ్ల, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త): జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించడానికి కోటి యాభై ఏడు లక్షలు నిధులు మంజూరు అయిన రాష్ట్ర ప్రభుత్వం 50% వాటా నిధులు కేటాయించకపోవడంతో తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే రామరాజు అన్నారు. మండలంలోనికోమటిగుంటలో 'ఇంటింటికి టీడీపీ' భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రభుత్వం విద్య, వైద్యం, మౌలిక వసతులు విస్మరించి రాష్ట్ర అభివృద్ధిని అధోగతి పాల్జేస్తుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో కేటాయించిన నిధులను సైతం వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడంతో గ్రామాల అభివృద్ధికి ఆటకం కలిగిందన్నారు. కోట్లాదిరూపాయలు నిధులతో ఉండి కృషి విజ్ఞాన్ కేంద్రంలో ల్యాబ్ ఏర్పాటు చేసినప్పటికీ ఆ ల్యాబ్ లో ఏ ఒక్క పరీక్ష నిర్వహించక నిరుపయోగంగా ఉందన్నారు. వై.ఎస్.ఆర్.సి.పి. హయాంలో ఎన్నో మంజూరయ్యాయని బుక్లెట్లు ఇచ్చారు తప్ప తమకు ఏ విధంగా నిధులు మంజూరు కాలేదని చంద్రావతి అనే మహిళ ఎమ్మెల్యే రామరాజుకు మొరపెట్టుకున్నారు. దానికి ఆయన స్పందించి ఆ మహిళకు న్యాయం చేయాలని అధికారులు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ యలమంచిలి రామాంజనేయులు, పులమంతుల యేసురాజు, కాపుశెట్టి వెంకట రమణ,యలమంచిలి శ్రీను పలువురు కార్యకర్తలు గ్రామ కమిటీ అధ్యక్షుడుగుర్రం వెంకట సత్యనారాయణ సమక్షంలో ఎమ్మెల్యే మంతెన రామరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యలమంచిలి రామాంజనేయులు, పులమంతుల యేసురాజు, కాపుశెట్టి వెంకట రమణ,యలమంచిలి శ్రీను టీడీపీ మండలాధ్యక్షుడు గుండా బత్తుల వెంకటనాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ యలమంచిలి వెంకట రమణ,గ్రామ పార్టీ అధ్యక్షులు గుర్రం వెంకట సత్యనారాయణ,మండలప్రధాన కార్యదర్శి మంతెన నాగాంజనేయులు, యలమంచిలి గణపతి, తోట ఫణి బాబు, పుప్పాల బుజ్జి, కట్రెడ్డి శ్రీనివాసరావు, గుల్లిపల్లి జోగయ్య, వేగేశ్న రమేష్



రాజు, మంతెన కోదండరామరాజు, మంతెన సుబ్బరాజు, బండారు వేణుగోపాలరావు, గణపతి, బోధనపు రత్నకుమారి, తుమ్మగుంట గౌతమి, పోతల పద్మకుమారి, కొట్టు ఇందిర, టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు సభకు తరలిరండి - తెదేపా నేత మందపాటి పిలుపు



చాట్రాయి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : ఏలూరు జిల్లా చింతలపూడిలో రా కదలిరా కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నందున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు విరివిగా తరలిరావాలని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని చీపురుగూడెం గ్రామంలో బొట్టు విజయచౌదరి ఇంటి వద్ద మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రా కదలి రా"మండలంలో అన్ని గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా ప్రతీ ఒక్కరూ కృషీ చేయాలి అని కోరారు. విజయ మిల్క్ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు గారు మాట్లాడుతూ చాట్రాయి మండలం లో ప్రతి గ్రామం నుంచి వచ్చేలా నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ మరియూ బూత్ కన్వీనర్ లు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్లమెంటు చాట్రాయి మండల ప్రధాన కార్యదర్శి పలగాని దుర్గారావు, చాట్రాయి మండల మాజీ ఎంపీపీ కందుల కృష్ణ, చీపురుగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు తమ్మిశెట్టి లక్ష్మణరావు, అత్తనూరి శ్రీనివాసరావు, బొట్టు లక్ష్మణరావు, కొత్తపల్లి రాందాస్, వెల్ది నాగేశ్వరావు, మరిడి అప్పారావు, మాదాసు చంద్రకళ,వెల్ది రాజా గారు, వెల్ది అప్పారావు, చల్లగుళ్ళ రాజారత్నం, చల్లగుళ్ళ విజయ శేఖర్, మరివాడ శ్రీనివాసరావు, ఉప్పలపాటి వాసు, పానగళ్ళ కోటేశ్వరరావు, అంబటి చంటి, కమ్మల కొండలరావు, రాయవరపు పుల్లారావు, తుమ్మల సాంబశివరావు, చాట్రాయి మండల కార్యదర్శి కంచర్ల హనుమంతరావు, చాట్రాయి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి ప్రభాకర్, పర్వతాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరావు, పలగాని లక్ష్మీనారాయణ, తాళ్లూరు నరసింహారావు, గొడ్డటి సులోచన యాదవ్, ఊట్ల ధనలక్ష్మి, పానగళ్ల చెన్నకేశవరావు,ఈడా శ్రీనివాసరావు గారు, మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎన్నికల సన్నాహక కమిటీ సమావేశం



అత్తిలి - ఫిబ్రవరి 4( ప్రభాత వార్త ):తణుకు పట్టణం బిజెపి కార్యాలయంలో తణుకు అసెంబ్లీ ఎన్నికల సన్నాహక కమిటీ సమావేశం కో ఇంఛార్జి పొలిశెట్టి బాలాజీ అధ్యక్షతన్ జరిగింది, ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, గోదావరి క్లస్టర్ కో - ఇన్చార్జ్ కోడూరి లక్ష్మీనారాయణ , జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, నరసాపురం పార్లమెంట్ సంయోజక్ పేరిచర్ల సుభాష్ రాజు , జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి,కొవ్వూరి వెంకటరెడ్డి , స్టేట్ కౌన్సిల్ సభ్యుడు తోట త్రిమూర్తులు పాల్గొన్నారు. ఎన్నికల సన్నాహక గోదావరి క్లస్టర్ కో - ఇన్చార్జ్ కోడూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ ఎలా పని చేయాలో వివరించారు. ఈ నెల 9,10,11 బిజెపి పల్లెకు పోదాం కార్యక్రమం ప్రతి కార్యకర్త గ్రామంలో 1రోజు ఉండేలా కొత్త వారిని కలసి కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి,ఇరగవరం,తణుకు రూరల్ మండలం అధ్యక్షులుబాలం మహేష్,కాట్నం పరిపూర్ణం, దాసరి వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి, బొల్లాడ నాగరాజు,రాపాక రామారావు విస్తారక్ సూర్యనారాయణ , మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండవల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మండవల్లి ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) : వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని మండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కొండయ్య, కాంతారావు,పి.వి.ఆర్, రామారావు, సుబ్రహ్మణ్యం, కరుణ,బేగంలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. 250మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరడంతో సందడి నెలకొంది. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులంతా సామూహికంగా విందు చేశారు. అదేవిధంగా తాము చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత ఉపయోగపడాలనే తలంపుతో పాఠశాలకు బీరువా వితరణ చేశారు.

# బూరుగుగూడెం లో వృద్ధాశ్రమం పెడతాం

## -మాజీ శాసనసభ్యుడు రామకోటయ్య




చాట్రాయి, ఫిబ్రవరి4, ప్రభాతవార్త : ఎన్నికల తర్వాత చాట్రాయి మండలం బూరుగుగూడెం గ్రామంలో వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేస్తానని నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య చెప్పారు. ఆదివారం బూరుగుగూడెంలో తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుపేద వృద్ధులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలనే లక్ష్యంతో వృద్ధ ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి వృద్ధులకు సేవ చేయాలని సంకల్పించినట్లు ఆయన వివరించారు. ఎంతోమంది నిరుపేద వృద్ధులు నివాసం లేక కొందరు ఇబ్బందులు పడుతుంటే మరికొందరు తల్లిదండ్రులను పట్టించుకోకపోవడంతో నిరాదరణకు గురి అయ్యి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారందరినీ చేరదీసి ఆదుకునేందుకు తన వంతు సహాయ సహకారాలు అందించాలని ఆలోచనతో ఉన్నట్లు ఆయన తెలిపారు. వృద్ధులకు అన్ని విధాలుగా భోజనం వసతి తో పాటు వైద్య సదుపాయం కూడా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలనేది తన చిరకాల వాంఛని అది తాను పుట్టిన చాట్రాయి మండలంలో ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని చెప్పారు. నూజివీడు నియోజకవర్గం లోని అన్ని మండలాలలో నిరుపేద వృద్ధులు ఎవరైనా ఈ ఆశ్రమంలో ఉండవచ్చని దీనిపై మండలాల వారిగా అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహిస్తానని ప్రతి ఒక్కరికి తన సేవ అందించాలనే లక్ష్యంతో ఉన్నట్టు చెప్పారు.

# లా విద్యార్థికి ఆర్థిక సాయం.

అత్తిలి - ఫిబ్రవరి 4( ప్రభాత వార్త):తణుకు మానవత సమావేశం అక్కాపంతుల బాలాజీ అధ్యక్షతన రోటరీ క్లబ్ నందు జరిగింది. వైజాగ్ లో లా చదువుచున్న విద్యార్థిని ఎన్. హర్షిత కు కాలేజ్ ఫీజు నిమిత్తం తణుకు మానవత సంస్థ నుండి 10 వేలు, మానవత సభ్యులు దాత ప్రొఫెసర్ డా. అత్యం వెంకటేశ్వరరావు ఇచ్చిన 10 వేలు కలిపి మొత్తం 20 వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు, కార్యదర్శి ఆలపాటి సోమేశ్వరరావు, కోశాధికారి అక్కిన కాశీ, వంగూరి హనుమంతరావు, ఆలపాటి సుబ్బారావు, పి. శివన్నారాయణ, కే.రామప్రభాకర్, పి. .రామకృష్ణరాజు మానవత సభ్యులు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధిస్తా

## - మాజీ ఎమ్మెల్యే చిన్నం



చాట్రాయి, ఫిబ్రవరి4, ప్రభాతవార్త : నూజివీడు నియోజకవర్గం లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించడం తధ్యమని మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య ధీమా వ్యక్తం చేశారు. చాట్రాయి మండలం చిత్తపూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ఇంగువ సూర్యనారాయణ తన అనుచరులతో రామకోటయ్యకు మద్దతు తెలుపగా ఆయన శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో స్వచ్ఛందంగా పలు పార్టీల నుండి నాయకులు వస్తున్నారని తనకు పూర్తి మద్దతు ప్రయత్నిస్తున్నారని ఎన్నికలకు రంగం సిద్ధం చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థులకు దీటుగా ప్రచారం నిర్వహించే విజయం సాధించేందుకుప్రజల మద్దతు కోరతారని ఆయన చెప్పారు. 2009 నుండి 2014 వరకు తాను నూజివీడు శాసనసభ్యుడిగా ప్రజలకు చేసిన సేవ ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదని ఏ గ్రామం వెళ్లిన ప్రజలు తాను చేసిన అభివృద్ధి వారే చూపిస్తున్నారని అదే నాకు కొండంత అండ అవుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈనెల 11న మండల కేంద్రమైన చాట్రాయిలో అభివృద్ధి ఆత్మగౌరవం పేరుతో ప్రజాసభ నిర్వహిస్తున్నామని ఈ సభకు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాలలో ఉన్న సమస్యలు అన్నిటినీ పరిష్కరించి నూజివీడు నియోజకవర్గాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతానని దీనిలో ఎటువంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు తనపై విశ్వాసం ఉంచి ఓటు వేస్తే విజయం సాధించిన వెంటనే అభివృద్ధి పనులు చేపడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో దారా సుందరం, గోళ్ళ సురేష్, అత్తునూరు సుబ్బారెడ్డి, కొమ్ము సుజనరావు, మేకల చందు, కోట జోజి, కొమ్ము ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిని దర్శించిన జిల్లా అదనపు జడ్జి




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానానికి ఆదివారం ఏలూరు జిల్లా అదనపు జిల్లా జడ్జి జి.రామగోపల్ కుటుంబ సమేతంగా విచ్చేసి, స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వేద పండితులు, అర్చకస్వాములు జడ్జి రామగోపాల్‌ను, వారి కుటుంబ సభ్యులను సత్కరించి, ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని దేవస్థానం పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ అందజేశారు. వీరి వెంట కోర్టు సిబ్బంది పాల్గొన్నారని దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## కొండల రాయుడికి ప్రత్యేక పూజలు



అత్తిలి - ఫిబ్రవరి 4( ప్రభాత వార్త) అత్తిలి శివారు గంటావారి పుంతలోగల కొండలరాయుడు స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు . ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల సత్యనారాయనరాజు ఆధ్వర్యంలో అర్చకులు చల్లపల్లి సుబ్బయ్య శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భజన సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీఆదిత్య డిగ్రీ కాలేజీ లో కాన్సర్ డే



భీమవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :భీమవరం శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఉన్నత భరత్ అభియాన్ ఆధ్వర్యంలోప్రపంచకాన్సర్ ప్రోగ్రాం నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ఏ. అనురాధ మాట్లాడుతూ, కాన్సర్ గురించిఅవగాహనపెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతీయేట ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం జరుపుతారన్నారు. ప్రజలలో చైతన్య నింపడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మావుళ్ళు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బ్రహ్మం ఉన్నత భరత్ అభియాన్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డిని ఇంటికి పంపించడానికి ప్రజలు సంసిద్ధం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** చింతలపూడిలో సోమవారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే బహిరంగ సభకుభారీగా ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని రాష్ట్ర మాజీ మంత్రి కేఎస్.జవహర్ తెలిపారు. బుట్టాయగూడెంలో ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు అధ్యక్షతన బహిరంగ సభ విజయవంతం చేయడానికి సన్నాహక సమావేశం జరిగింది. మాజీ మంత్రి జవహర్, పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, నియోజకవర్గ పరిశీలకులు పోతుల అన్నవరం పాల్గొన్నారు. సవహర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ జగన్‌రెడ్డిని ఇంటికి పంపించడానికి సంసిద్ధమయ్యారని తెలిపారు. జిల్లా, రాష్ట్ర నాయకులు యంట్రప్రగడ శ్రీనివాస్, గద్దే అబ్బులు, జారం చాందినీ విద్యాసాగరిక, మడకం రామకృష్ణ, తెల్లం వెంకటేశ్వరరావు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయ నిర్మాణానికి గ్రాంటు మంజూరు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని దేవులపల్లి గ్రామంలోని ఎస్సీ ఏరియాలోని శ్రీకోదండ రామాలయం పునర్నిర్మాణం కోసం ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్‌బాబుకు విన్నవించగా, వారు వెంటనే స్పందించి దేవాదాయ, ధర్మాదాయ శాఖ ద్వారా రూ. 10లక్షలు మంజూరు చేయించారని ఆదివారం ఆ గ్రామ వైసీపీ నాయకుడు బుడేకుల పాపారావు మీడియాకు తెలిపారు. దీనిలో భాగంగా మొదటి విడత రూ. 3లక్షలు చెక్కునుపాపారావు ద్వారా ఆలయ ప్రెసిడెంట్ కటూటద్రు విజయరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రగడ గోపాల్, కార్యదర్శి కట్టూరి యువరాజు, లక్కవరం సీనియర్ నాయకులు దల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాయకుదురులో టిడిపి, జనసేన ఇంటింటికి ప్రచారం



వీరవాసరం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 4: మండలంలోని రాయకుదురులో తెలుగుదేశం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గారంటీ, జనంలోకి జనసేన కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి ప్రచారం ను ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ గుండా జయప్రకాశ్ నాయుడు, ఎంపిపి వీరవల్లి దుర్గా భవాని మాట్లాడుతూ ప్రజలంతా ప్రభుత్వం మార్పు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజల కష్ట సుఖాలను అడిగి తెలుసుకొన్నారు. రాయకుదురు, జగన్నాథరావు పేటలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తోలేరు సర్పంచ్ వేంద్ర లీలా కృష్ణ, టిడిపి నాయకులు వీరవల్లి చంద్రశేఖర్, కవురు భాస్కరరావు, ఆకుల బాలరాజు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ రంగనాథరాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఉమాబాల



పెరుమంట్ర, ఫిబ్రవరి-04, ప్రభాతవార్త: పోడూరు మండలం తూర్పుపాలెం క్యాంపు మైదానంలో ఆరవ రోజు డ్వాక్రా అక్క చెల్లెమ్మల మనసారా ఆసరా సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతి థిగా నరసాపురం వైకాపా పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గూడూరి ఉమా బాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ను ఉమాబాల మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో కలిసారు.

# ధ్యానం సర్వరోగ నివారిణి



అత్తిలి - ఫిబ్రవరి 4( ప్రభాత వార్త ): ఏకాగ్రతతో శ్వాసమీద ధ్యాస పెట్టి ధ్యానం చేస్తే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని హైదరాబాద్ కు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ శ్రీకాంత్ అన్నారు. అత్తిలి లో పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ధ్యానం పై శిక్షణ ఇచ్చారు . ధ్యానం సర్వరోగ నివారిణి అని , సర్వ భోగకారిణి అని అన్నారు. శిక్షణలో నిర్వాహకులు దాసం ప్రసాద్ , మాణిక్యాలరావు , పంజా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా భవితవ్యం ఏమిటో...?



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గం వైసీపీ పార్టీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఉన్నమట్ల ఎలీజా భవితవ్యం ఏమిటో అని ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చింతలపూడి నియోజకవర్గం సమన్వయకర్తగా, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన నాటి నుంచి ఎలీజా తనకు రెండోసారి చింతలపూడి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టిక్కెట్ ఇవ్వాలని కోరడం జరిగింది. అయితే, సీఎం జగన్ ఆయనను అమలాపురం ఎం.పీ స్థాణం నుంచి పోటీ చేయాలని ఆదేశించారు. దీనికి ఎలీజా అంగీకరించకుండా తనకు కొందరు పెత్తందార్లు టిక్కెట్ రాకుండా శ్రమించారని ఆరోపించడం జరిగింది. సుమారు 15 రోజుల నుంచి ఆయన ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఏకాంతంగా ఉంటున్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే ఎలీజా సోమవారం చింతలపూడిలో జరగనున్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే బహిరంగ సభకు టీడీపీ తీర్థం పుచ్చుకుంటారనే సమాచారం ప్రభాతవార్తకు తెలిసింది. లేదా ఈన ఎల 8న జంగారెడ్డిగూడెం పర్యటనకు వచ్చే పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి సమక్షంలో చేరనున్నారో... ? తెలుస్తుందని పార్టీ పరిశీలకులు భావిస్తున్నారు. ఎలీజా భవితవ్యం కొద్ది రోజుల్లోనే తేటతెల్లమవుతుంది.

# జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా మద్దుల వాసు ఎన్నిక



జీలుగుమిల్లి-ప్రభాతవార్త : మండల కేంద్రం జీలుగుమిల్లికి చెందిన మద్దుల వాసు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడుగా నియామకం అయ్యారు. ఆదివారం ఏలూరు సి ఆర్ రెడ్డి ఆడిటోరియంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. వాసు కు పలువురు ఆర్యవైశ్య పెద్దలు ఉపాధ్యక్షుడు అయిన సందర్భంగా అభినందనలు తెలిపారు.

## గజమాలలో మావుళ్ళమ్మ



భీమవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :భీమవరం ఇలవేల్పు మావుళ్ళమ్మ అమ్మవారికి పట్టణానికి చెందిన ముత్యాల హరి రమాదేవి దంపతులు ఆదివారం గజమాల అందించారు. ఆలయ అర్చకులు అమ్మవారిని గజమాల తో అలంకరించడంతో అమ్మవారు భక్తులకు కన్నులపండువగా దర్శనమిచ్చారు.

## బేతని చర్చి కన్వెన్షన్ హాల్ ను సందర్శించిన విప్ గ్రంధి శ్రీనివాస



భీమవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :పట్టణంలోని బేతనీపేట్లో కొత్తగా నిర్మించిన బేతనీ క్రిస్టియన్ కన్వెన్షన్ హాలును రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆదివారం సందర్శించారు. ముందుగా చర్చిలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ఆయనను క్రైస్తవులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ ఎస్ పుష్పరాజ్, సంఘ పెద్దలు డాక్టర్ పట్టా దేవరాజ్, పిడి వెల్సన్, బందెల సునీల్, పాకా రతన్, పీజే కెనడి, పట్టా ఇందిరా, ఎన్ సుగుణ లీల, జిపిపి కుమార్, కే చోటా ప్రకాష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారు




నిడదవోలు ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు నేడు శ్రీ అమ్మవారిని ప్రత్యేక అలంకరణ లో భక్తులు దర్శించుకున్నారు. జిల్లా నలుమూలల నుండి కాకుండా సుదూర ప్రాంతాల నుండి సైతం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం ఆదాయం దర్శనం : 32,320/-..అన్నదానం: 7,274/- ప్రసాదం వలన: 40,015/ - ఇతరటికెట్స్:1,22,620/- మొత్తము. : 2,02,229/ - ఆదాయం లభించినట్లు కార్యనిర్వహణాధికారి బల్ల నీలకంఠం తెలిపారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అండ్ చైర్మన్ దేవులపల్లి రవి శంకర్ ధర్మకర్తలమండలి సభ్యులు గాజుల రంగారావు , అయినీడి వెంకట కృష్ణ, మిద్దె శ్రీను మారుతి శివ భాస్కర్ రావు, ఎస్.వి కె. ఎ. శర్మ ప్రధాన అర్చకులు గారులు పర్యవేక్షించారు.

## రాష్టానికి ఇచ్చిన హెూదా విభజనహామీలు అమలు చేయాలి



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం రాష్ట్రానికి ఇచ్చిన హెూదా విభజనహామీలు అమలు చేయాలి రాష్ట్రానికి ఇచ్చిన ప్రత్యేక హెూదా విభజన హామీలు. అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని రాష్ట్ర ప్రభుత్వంపాటు ప్రతిపక్ష పార్టీలు. కేంద్ర ప్రభుత్వానికి ఓడిగుంజేస్తున్నాయని. ప్రత్యేక హెూదా హామీలు అమలలో విఫలమయ్యేయని .నిడమర్రు లో ప్రజా సంఘాల కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్. నారపల్లి రమణారావు అన్నారు. సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం. గవర సత్యనారాయణఅధ్యక్షతన జరిగిన సమావేశంలోఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్. రాష్ట్రాన్ని తీవ్ర అన్యాయం జరిగిందని. కార్మిక హక్కులు కాలరాస్తూ. ఐ.సి.డి.ఎస్ బలోపేతానికి నిధులు కేటాయించకుండా పోలవరం నిర్మాణానికి.నిధులు ఇచ్చి పూర్తి చేయకుండా. రైల్వే జోను అమలు చేయకుండా. ఆంధ్రుల హక్కు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేటర్ కట్టుపెట్టిందని. అమరావతిలో రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ. జగన్మోహన్ రెడ్డి మూడు రాజ్యాలు అంటే. తందాన తాను అంటున్నారని. ప్రజలు ఓట్ల.తో. గద్దెనెక్కిన పార్టీలు రాష్ట్ర ప్రజలతో. మూడు ముక్కలాట ఆడుకుంటున్నారని అన్నారు ఈ సమావేశంలో. కంచ వరప్రసాద్. లావేటి చంద్ర రావు. వెలగలేటి మోహన. కానూరు రాజు. వి సోంబాబు. పాల్గొని మాట్లాడారు

## కవి, రచయిత యన్. కే. నాగేశ్వరరావుకు సత్కారం



పెనుగొండ , ఫిబ్రవరి-04, ప్రభాతవార్త: రాజమండ్రిలో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన తెలుగుమహాసభలు విజయవంతం జరగడానికి కృషి చేసిన కవి, రచయిత యన్. కే. నాగేశ్వరరావును శనివారం రాత్రి పరిషత్ చైర్మన్ డా.గజల్ శ్రీనివాస్ ఘనంగా మెమెంటో, సేవా పతకం, ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాగేశ్వరరావును అభిందించారు.

## బీసీలంతా ఐక్యమత్యంతో తెదేపా జనసేన అభ్యర్థులను గెలిపించాలి

**-టిడిపి రాష్ట్ర నాయకులు పార్థసారథి, బిసి సాధికారిత డైరెక్టర్ గంటాత్రిమూర్తులు**



భీమవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : బీసీలంతా ఐక్యమత్యంతో తెదేపా జనసేన అభ్యర్థులను గెలిపించాలని, బిసిలకు న్యాయం చేసే ఏకైక పార్టీ టిడిపినేనని టిడిపి రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారథి అన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామ లక్ష్మి అదేశల మేరకు శ్రీనివాస్ థియేటర్ సెంటర్ లో కృష్ణ బలిజ సేవా సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, టిడిపి బిసి సాధికారిత కమిటీ డైరెక్టర్ గంటా త్రిమూర్తులు అధ్వర్యంలో జయహెూ బిసి, బిసి పోరుబాట, బిసి సాధికారిత కమిటీ రాష్ట్ర సమావేశాన్ని నిర్వహించారు. పార్థసారథి మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ నేనని, 5 ఏళ్లలో రాజధానే లేకుండా జగన్ ప్రభుత్వం పరిపాలన సాగించారని అన్నారు. బీసీలతోపాటు అన్ని వర్గాల ప్రజలను ముఖ్యమంత్రి జగన్ మోసం చేస్తున్నారని విమర్శించారు. టిడిపి బిసి సాధికారిత కమిటీ డైరెక్టర్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ జగన్ గర్వంతో ఉన్నాడే తప్ప అభివృద్ధి అనేది లేదని, జగన్ ముఖ్యమంత్రి కాదని, సైకో ముఖ్యమంత్రి అని విమర్శించారు. ఏ వర్గానికి సమన్యాయం చేయడం లేదని, పేద ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని, టిడిపి ప్రభుత్వం రాగానే అందరికీ న్యాయం చేస్తామని అన్నారు. వైసిపి ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని, రానున్నది టిడిపి జనసేన ప్రభుత్వమేనని అన్నారు. జగన్ ప్రభుత్వాన్ని ఓడించడానికి జనం సిద్ధంగానే ఉన్నారని, బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎటువంటి నిధులు ఇవ్వకుండా జగన్ బీసీలకు అన్యాయం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గంటా నాగలక్ష్మి, టిడిపి కృష్ణ బలిజ సాధికారిత కమిటీ రాష్ట్ర కన్వీనర్ కావేటి వేణు, డైరెక్టర్ సిహెచ్ ప్రసాద్, జగదీష్, వి నాగేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాస్, నన్నుబోలు రాధాకృష్ణ, నన్నుబోలు మణికంఠ, టిడిపి సీనియర్ నాయకులు మద్దుల రాము, మైలబత్తుల ఐజాక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మన ఓటు మరొకరు వేస్తే ఛాలెంజ్ ఓటును కోర్టు ద్వారా కోరవచ్చు

**- డిఎన్నార్ లా కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు ర్యాలీ**



భీమవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : రాజ్యాంగ పరంగా సంక్రమించిన ఓటును నిష్పక్షపాతం వేసి సుస్థిర పాలకులను ఎన్నుకోవాలని డిఎన్నార్ లా కళాశాల ప్రిన్సిపాల్ కే రఘురామ్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ అధ్వర్యంలో డిఎన్నార్ లా కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. రఘురామ్ మాట్లాడుతూ మన ఓటు మరొకరు వేస్తే ఛాలెంజ్ ఓటును కోర్టు ద్వారా కోరవచ్చు అని, విద్యావంతులే ఎక్కువగా ఓటుకు రావడం లేదన్నారు. నిరక్షరాస్యులకు విద్యావంతులే ఓటు విలువ తెలియజెప్పాలని అన్నారు. అధ్యాపకులు ఎం భాస్కర్ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ బి చౌదరి, పి అమూల్య రావులు ఓటు ప్రాధాన్యతపై వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి విద్యార్థులతో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ నిర్వహించి యువత ఓటుపై దృష్టి సారిస్తే దేశ భవిష్యత్ అభివృద్ధి పథంలోకి సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మొగల్తురు లో ఘనమంగా జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం బొమ్మిడి



మొగల్తూరు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు మండల మొగల్తూరు గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ కార్యాలయాన్ని నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బొమ్మిడి నాయకర్ కార్యాలయాన్ని ప్రారంభించార ఈ సందర్భంగా నాయకర్ గ మాట్లాడుతూ పార్టీ పనులు మరింత చాకచక్యంగా చేసుకునేందుకు మండలంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశాం అని తెలిపారు అలగే అందరూ సమిష్టిగా కృషి చేసి జనసేన పార్టీ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చినిమిల్లి సత్యనారాయణ కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, అడ్డాల రాంబాబు లక్కు శివన్ననారాయణ అడ్డాల సొమయ్య ఆకన చంద్రశేఖర్, మాధంశెట్టి కోటేశ్వరరావు, నిప్పులేటి తారకరామారావు, దూది బాబు, ఇంజేటి దానం, ఘట్టెం శ్రీను, అయితం చిన్ని, బొక్కా చంటి, లక్కు బాబీ, ఉప్పులూరి రాంబాబు, మేడిధి బాబ్జి, పులపర్తి సూర్యనారాయణ, వనమాలి శ్రీను, అందే దొరబాబు, బందెల ఎలీషా, ముక్కు గిరి, పోలిశెట్టి నళిని, అందే కొండ, దాసరి కృష్ణాజి, గజ్జరపు మురళి, కొత్తపల్లి రాంబాబు, గుండాబత్తుల బాబీ, బొడ్డు త్రిమూర్తులు, తిరుమాని సామోరు, విల్లూరి వెంకటేశ్వరరావు మరియు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు మిడ్ టౌన్ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



నిడదవోలు ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు మిడ్ టౌన్ ఆధ్వర్యంలో అట్లపాడు గ్రామంలో గల బృందావన్ విల్లాస్ నందు రోటరీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ రోటరియన్ గాలి రాఘవయ్య మాట్లాడుతూ రోటరీ ద్వారా సమాజ నిర్మాణానికి అవసరమైన అన్ని రకాల సేవలు సభ్యులు అందించాలని కోరారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ గుంపుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళలు చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ నిడదవోలు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు ,కేదార శెట్టి రవి కుమార్,నిడదవోలు సెంట్రల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ప్రోగ్రాం చైర్ పేచెట్టి ఫణి సింహ, ప్రోగ్రాం మహిళ చైర్ ఇంజె జాన్సి రాణి,ఇంజె శేఖర్, చైతన్య బాబు, సత్య ప్రసాద్, సెక్రెటరీ ఆకుల రాజీవ్,కొయ్య కృష్ణం రాజు,రాపాక వెంకట్రావ్,గల్లా రాజు,గుంపుల మమత,ఆనందం మురళి , ఎల్లే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశం



లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 4: లింగపాలెం చింతలపూడిలో 5 వ తేదీన జరుగు రా కదలిరా ను విజయవంతం చేయాలని మండల జనసేన పార్టీ నాయకులు కోరారు ఈ సందర్భంగా మండల పార్టీ ఉపాధ్యక్షులు తాళం మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో మండల స్థాయి విస్తృత సమావేశం జరిగింది ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు హాజరై తరలి వెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు పఠాన్ వలి జనసైనికులు పాల్గొన్నారు

## ఘనంగా ఆసరా సంబరాలు



పోడూరు ఫిబ్రవరి-04, ప్రభాతవార్త: పోడూరు మండలం తూర్పుపాలెం క్యాంపు మైదానంలో ఆరవ రోజు డ్వాక్రా అక్క చెల్లెమ్మల మనసారా ఆసరా సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఉమాబాల పాల్గొన్నారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజును మర్యాదపూర్వకంగా ఉమాబాల కలిశారు. సుమారు 12,000 డ్వాక్రా మహిళలు కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. చంటి పిల్లలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలు సదుపాయం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్ పర్సన్, ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిల రెడ్డి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రంగనాధ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల జీవన స్థితిగతులు మార్చేందుకు, వారి ఆరోగ్య సంరక్షణ, వారి పిల్లల విద్యకోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన కార్యక్రమాలు వివరించారు. ప్రతి ఒక్క మహిళా నా తోబుట్టువులా భావించి వారికి భోజన సదుపాయం చీరె పంపిణీ చెయ్యడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తున్న ప్రతి ఒక్క మహిళలు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట మార్కెట్ యార్డ్ చైర్మన్ చిల్లి లావణ్య, వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం,జడ్పిటిసి లు గుంటూరి పెద్దిరాజు,కర్రి గౌరీ సుభాషిణి, ఎంపీపీ వాసు రెడ్డి,మండల కన్వీనర్ పిల్లి నాగన్న,సర్పంచులు సుంకర సీతారాం,రామన వీర్రాజు,గుబ్బల ఉషారాణి, యిళ్ల లక్ష్మీచంద్రిక,గుడాల శిరీష,చుట్టుగొళ్ల పూర్ణిమ, గొట్టుముక్కల సోనియారాణి తదితర వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు మరియు శ్రేణులు పాల్గొన్నారు.

## సాగర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటా ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు



పోడూరు, ఫిబ్రవరి-04, ప్రభాతవార్త: పోడూరు ఎంపీపీ సుమంగళి భర్త, వైకాపా నాయకులు సబ్బితి విద్యాసాగర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన .విషయం విధితమే! విద్యాసాగర్ కుటుంబాన్ని ఆదివారం రాష్ట్రం మాజీ మంత్రి , స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథరాజు పరామర్శించారు. సాగర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సాగర్ భార్య, ఎంపీపీ సుమంగళిని, ఇరువురు కుమార్తెలను ఓదార్చి ఆయన ధైర్యం చెప్పారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ సాగర్ కు మంచి వైద్యం అందించేలా కృషి చేశామనీ, ఆయన కోలుకుంటూ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి వస్తారని అనుకుంటున్న తరుణంలో మృతిచెందడం ఎంతో బాధాకరమని శ్రీ రంగనాథరాజు ఆవేదన వ్యక్తం చేశారు. కుమార్తెలు ఇరువురు చదువులకు తాను ఆర్థికంగా సహకరిస్తాననీ, ఇరువురికీ ఉద్యోగాలు వచ్చేలా చూస్తాననీ, సాగర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వపరంగా పార్టీ పరంగా ఆదుకునేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు గుంటూరి పెద్దిరాజు, కర్రి గౌరీ సుభాషిణి, పోడూరి గోవర్ధన, పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు), పోడూరు మండల కన్వీనర్ పిల్లి నాగన్న, గ్రామ సర్పంచ్ లు చుట్టుగుళ్ళ పూర్ణిమ, మట్టా కుమారి,ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణ రాజు, పోడూరు సొసైటీ అధ్యక్షులు రుద్రరాజు శివాజీ రాజు, తర్పట్ల మోహనరావు, బుడితి భీమారావు, స్థానిక సంఘ పెద్దలు ఉన్నారు.

## దేవాంగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



పెనుమంట్ర, ఫిబ్రవరి-04, ప్రభాతవార్త: పాలకొల్లు క్లాత్ అండ్ యారన్ మర్చంట్ భవనం నందు పశ్చిమగోదావరి జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం వట్టం గణేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కోశాధికారి అల్లాడ కుమారస్వామి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన సంఘం బలోపేతం చేయుటకు మహిళలను, యువతను ఉత్సాహపరుస్తూ పేదవారికి, ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం, అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. విద్య, వైద్యంపై దృష్టి పెట్టి మారుమూల గ్రామంలో క్యాంపులు పెడతామన్నారు. జిల్లా సభ్యులుగా పిచ్చుక మహేష్ యువజన విభాగం ప్రచార కార్యదర్శి అల్లాడ రామకృష్ణ సభ్యులుగా మాన్యు రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దేవాంగ నాయకులు ఆల్ ఇండియా ఫెడరేషన్ అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్, పెదన రాష్ట్ర దేవాంగ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నక్కిన చిన్న వెంకటరాయుడు, రాష్ట్ర దేవంగా సంఘం అధ్యక్షులు దేవాంగ కర్ణ నాగరాజు, రాష్ట్ర దేవాంగ ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి శివ శంకరయ్య, చీరాల దేవంగ సంఘం వైస్ ప్రెసిడెంట్ బండ్ల బాబు, పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ద్వారా హేమకుమార్, కోశాధికారి అల్లాడ కుమారస్వామి, అసోసియేట్ అధ్యక్షులు మానం బసవరాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు ఉప్పుగంటి రాజశ్రీ ప్రధాన కార్యదర్శి మానం జయలక్ష్మి, శశికళ, కోశాధికారి కాకర్ల సుభద్ర ,యువజన అధ్యక్షుడు మాఊరి ఆనంద్, రోబ్బి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రమ్ మెడికల్ కళాశాలకు జగ్గవరపు సీతారెడ్డి భౌతికక్షాయం - అప్పగింత....



చింతలపూడి ప్రభాతవార్త , ఫిబ్రవరి 4 : కుటుంబ పెద్ద కన్ను మూయడంతో పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా ఆయన భౌతిక కాయాన్ని వైద్య పరిశోధనల కోసం మెడికల్ కళాశాలకు అందచేసి ఔదార్యాన్ని చూపిందా కుటుంబం. చింతలపూడి మండలం ఎర్రంపల్లి గ్రామానికి చెందిన జగ్గవరపు సీతా రెడ్డి (72) గుండెపోటుకు చికిత్స పొందుతూ శనివారం రాత్రి హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో కన్నుమూశారు. సీతారెడ్డి భౌతికకాయాన్ని కుటుంబసభ్యులు ఆదివారం ఉదయం స్వగ్రామం ఎర్రంపల్లి కి తీసుకువచ్చారు. మరణానంతరం తన భౌతికకాయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం ఆశ్రమ్ మెడికల్ కళాశాలకు అప్పగించాలని జగ్గవరపు సీతారెడ్డి గతంలోనే శరీరదాన పత్రాన్ని ఇచ్చారు. సీతారెడ్డి సతీమణి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు జగ్గవరపు సుధారాణి , కుమారుడు రాకేష్ రెడ్డి , కుమార్తె జి. వాహిని , అల్లుడు జి.ఎస్.ఎస్.ఎన్.రెడ్డి తమ కుటుంబ పెద్ద ఆశయాన్ని నెరవేర్చాలని నిర్ణయించుకున్నారు. విషయాన్ని ఆశ్రమ్ కళాశాల యాజమాన్యానికి తెలియపరిచారు. ఆమేరకు ఆశ్రమ్ కళాశాల సిబ్బంది ఆదివారం మధ్యాహ్నం ఎర్రంపల్లి వచ్చి శరీరదానానికి సంబంధించిన ప్రక్రియను పూర్తిచేసారు. భౌతిక కాయాన్ని ఏలూరు ఆశ్రమ్ కళాశాలకు తరలించారు. ఈ సందర్భంగా వందలాది మంది బంధుమిత్రులు, గ్రామస్తులు ఎర్రంపల్లిలో జరిగిన సీతారెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్నారు. కుటుంబసభ్యుల నిర్ణయాన్ని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు జగ్గవరపు ముత్తారెడ్డి, జానకీరెడ్డి ,జంగా చెన్న కేశవ రెడ్డి,శ్రీ హరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని విధాల ఆదుకుంటాం: గుడాల



యలమంచిలి (పోడూరు) ఫిబ్రవరి-04, ప్రభాతవార్త: మండల కేంద్రం యలమంచిలి గ్రామంలో శనివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కొడపాటి వెంకటేశ్వరరావును పాలకొల్లు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి) ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా గుడాల మాట్లాడుతూ అగ్ని ప్రమాదం దురదృష్టకరమని, తనను తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకునేలా కృషి చేస్తానని భరోసా కల్పించారు. గుడాల వెంట మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీ రావుల వెంకటరమణ బుజ్జి, సొసైటీ చైర్మన్ చివటవ నాగేశ్వరావు, గ్రామ అధ్యక్షుడు మల్లుల బుజ్జి, గవర్నమెంట్ బోర్డ్ మెంబర్ చెన్ను విజయ్, ఉనికెలా శ్రీనివాస్ ఉన్నారు.

## ఈ-పంట నమోదు చేసుకోవాలి



పోడూరు, ఫిబ్రవరి-04, ప్రభాతవార్త: రైతులంతా ఈ-పంట లో తమ పేర్లను ఫిబ్రవరి-15వ తేదీలోపు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం ఆయన మండలంలోని జగన్నాధపురం లో ఈ-పంట దస్త్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఐదువేల ఎకరాలు ఈ-పంటలో నమోదు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా రైతులు యొక్క ఈ కేవైసీని త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. ఈయన వెంట మండల వ్యవసాయ అధికారి జి సత్యనారాయణ, రైతులు తదితరులు ఉన్నారు.

## జనసేనలోకి చేరికలు



జీలుగుమిల్లి, ఫిబ్రవరి-04, ప్రభాతవార్త: మండలంలోని తబిసివారిగూడెం గ్రామంలో మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము ఆధ్వర్యంలో సుమారు 60 కుటుంబాలు పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిర్రి బాలరాజు సమక్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ చిర్రి బాలరాజు మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు రావాలన్న , రైతులు గిట్టుబాటు ధర కల్పించాలన్న జనసేన, టిడిపి లు అధికారంలోకి రావడం అవసరమని అన్నారు. ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే ప్రజా సమస్యలను పట్టించుకోక పోవడం గిరిజనులు మరింత వెనుకబడిపోయారని అన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థికి ఓటు వేసి మన అభివృద్ధికి మనమే బాటలు వేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షులు కర్రిపోతుల రాజకుమార్, మండల కార్యదర్శి సతీష్ రెడ్డి, చందు, జానకి రామ్, వీర మహిళా హిమబిందు, కాకా వెంకటేశ్వరావు, వగ్గెల ప్రసాద్, కూరం పరమేశ్వరావు, లీలావతి, పూసం చంటమ్మా తదితరులు పాల్గొన్నారు.

# గూడెం దాటి హిమాలయాల వైపు..




**ఆడపిల్లకు చదువేంటి? కులం నుంచి బహిష్కరిస్తామన్నారు. ఆమె భయపడలేదు. నెలసరి రోజుల్లో ప్రత్యేక గుడిసెల్లో బందీ కావాలన్నారు. ఆమె చూపు మాత్రం ఆ గూడెం దాటి హిమాలయాల వైపు మళ్లింది. కట్టుబాట్లనీ, అనాచారాలనీ ఎదిరించి ధైర్యంగా వేసిన అడుగులు మడావి కన్నీబాయిని తెలంగాణ అడ్వెంచర్ టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌ని చేశాయి. త్వరలో ప్రధాని మోదీ నుంచి అవార్డు అందుకోనున్న సందర్భంగా ఆమె గూర్చి తెలుసుకుందాం..**

కొలాం తెగ నుంచి ధైర్యంగా బయటకొచ్చి చదువుకొనే అమ్మాయిలు చాలా తక్కువ కారణం.. వాళ్ల కఠినమైన కట్టుబాట్లే. నెలసరి మొదలయితే.. ఊరికి దూరంగా పూరి గుడిసెల్లో ఉంచుతారు. అలా ఒంటరిగా ఉండాల్సి వచ్చినప్పుడు పాముకాట్లకి, క్రూరమృగాల దాడులకు బలయ్యే వాళ్లూ ఎక్కువే. అలాంటి తెగ నుంచి వచ్చిన కన్నీబాయి సాహసాలు, పర్వతారోహణ బృందాలకు నాయకత్వం వహిస్తోందంటే ఆశ్చర్యమేగా? కన్నీబాయిది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని భీమన్‌గొంది. ఊరి పెద్దలు వద్దంటున్నా తండ్రి సహకారంతో చదువుకుంది. అప్పుడు నాకు పదమూడేళ్లుంటాయి. అమ్మానాన్న ఏదో విషయంలో బాధపడుతున్నారనిపించి విషయమేంటని అమ్మనడిగా. మేం సాగు చేస్తున్న వ్యవసాయ భూమిని ఎవరో కబ్జా చేశారని చెప్పింది. గ్రామ పెద్దలూ అతనికే వత్తాసు పలికారు. ఇలా కాదని ఓ దరఖాస్తు రాసుకొని ఐటిడిఎ పివో కార్యాలయం ఉన్న ఉట్నూరుకెళ్లా. ఆ వయసులో నా ధైర్యం చూసి ముచ్చటపడిన అక్కడి పివో సొనరబ్ గౌర్ ఆర్డీవో, తహసీల్దార్, రెవెన్యూ సిబ్బందిని మా గ్రామానికి పంపి.. మా భూమిని మాకుతిరిగి ఇప్పించారు. అప్పుడే నాకు చదువు విలువ తెలిసింది' కన్నీబాయిని బంధువులు, ఊరిపెద్దలు ఆడబిడ్డ ఇలా ఉండటం సరికాదన్నా తనకిష్టమైనక్రీడలవైపు మళ్లింది.

**పత్రికల్లో చూసి...** ఇంటర్ చదువుతున్నప్పుడే కన్నీ తండ్రిని కోల్పోయింది. 2014లో ఆదిలాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ యువజనకేంద్రం వాళ్లు పారాచూట్ వంటి సాహసక్రీడల్లో ఉచితంగా శిక్షణ ఇస్తామంటూ పత్రికా ప్రకటన ఇచ్చారు. అది చూసి కన్నీ ఆ శిక్షణ తీసుకోవడమే కాదు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించింది. ఆ విజయం ఇచ్చిన ఉత్సాహంతో తెలంగాణ అడ్వెంచర్ క్లబ్‌ఆధ్వర్యంలో వాటర్ రాపెల్లింగ్, పర్వతారోహణ ల్లోనూ శిక్షణ తీసుకుంది. అలా 2019లో హిమాలయాలని అధిరోహించింది. 2022లో పంగర్చుల పర్వతారోహణ బృందానికి నాయకత్వమూ వహించింది. ఈ ఘనత సాధించిన తొలి ఆదివాసీ మహిళగా ఆమె రికార్డు సృష్టించింది.



విశాఖపట్నంలో నిర్వహించిన ప్రపంచ స్థాయివాటర్ రాపెల్లింగ్ పోటీల్లోనూ మొదటి బహుమతి దక్కించుకుంది. గతేడాది ఆదిలాబాద్‌లోని గాయత్రి జలపాతంలో నిర్వహించిన ప్రపంచస్థాయి వాటర్ రాపెల్లింగ్ పోటీల్లోనూ కెప్టెన్‌గా వ్యవహరించింది. వీటికి గుర్తింపుగా తెలంగాణ అడ్వెంచర్ టూరిజం ఆమెను బ్రాండ్ అంబాసిడర్‌ని చేసింది. నా యాత్రలకు అవసరమైన డబ్బుని ప్రభుత్వం, ఐటిడిఎ, పోలీస్‌శాఖలు అందించేవి. ఎవరెస్ట్ ఎక్కాలన్నది నా కల. నాలానే మా ఆదివాసీ అమ్మాయిలూ ముందుకు రావాలని.. వారికీ ఈ క్రీడల్లో శిక్షణ ఇస్తున్నా అంటోంది కన్నీ. సాహసక్రీడల్లో ఆమె అందించిన శిక్షణతో గిరిజన యువత స్థానికంగా అడ్వెంచర్ క్లబ్‌లు ఏర్పాటు చేసి ఉపాధి పొందుతున్నారు. ఆమె చేసిన సాహసాలకు గుర్తింపుగా అంతర్జాతీయ పర్వతారోహణ దినోత్సవం సందర్భంగా మౌంటెన్ లవర్స్ పురస్కారాన్ని అందుకుంది. ఢిల్లీలోని అడ్వెంచర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చేతులమీదుగా త్వరలో 'బెస్ట్ అడ్వెంచర్'అవార్డునూ అందుకోనుంది. ❑

# కురులకు గ్రేప్‌సీడ్ ఆయిల్



**కొబ్బరి, బాదం, ఆలివ్ అంటూ కురుల పోషణకి చాలా రకాల నూనెలనే వాడుతుంటాం కదా? ఈసారి గ్రేప్ సీడ్ ఆయిల్‌నీ ప్రయత్నించి చూడండి. శీతకాలంలో జుట్టు రాలడం, చుండ్రు, చిట్లిపోవడం వంటి ఎన్నో సమస్యలకు ఇది చెక్ పెట్టేయగలదు.**

❖ చాలా తేలిగ్గా ఉండే ఈ నూనె చర్మంలోకి త్వరగా ఇంకిపోతుంది. విటమిన్ ఇ, లినోలిక్ యాసిడ్‌లు కురులు ఆరోగ్యంగా పెరిగేలా చేస్తాయి. పాలిఫినాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఈ నూనెలో మెండుగా ఉంటాయి. ఇవి కురులు చిట్లడం తెగడానికి అడ్డుకట్ట వేస్తాయి. అధిక మొత్తంలో ఉండే న్యూట్రియంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు కురులకు కావాల్సిన పోషణను అందించి వేగంగానే కాదు. దృఢంగా ఎదిగేలా చూస్తాయి.

❖ చలికి మాడు త్వరగా పొడిబారుతుంది. ఫలితమేచుండ్రు. దానికి సూక్ష్మజీవులూ జోడైతే అలర్జీలు వగైరా కూడా పలకరిస్తాయి. పావుకప్పు బాదం నూనెలో స్పూను గ్రేప్ సీడ్ ఆయిల్, రెండు చుక్కల రోజ్‌మెరీ నూనెని కలిపి జుట్టుకి రాయండి. తర్వాత మర్దనా చేస్తే మాడుకు తేమ అంది.. మృతకణాలూ తొలగిపోతాయి.

❖ కప్పు డిస్టిల్డ్ వాటర్‌కి రెండు టేబుల్ స్పూన్ల గ్రేప్‌సీడ్ ఆయిల్, నాలుగు చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్‌లో పోసుకొని జుట్టుకి స్ప్రే చేసుకుంటే సరి. జుట్టు మెత్తగా మారుతుంది. ❑

# మొటిమలకు మంచి మందు



◗ టీ ట్రీ నూనె మొటిమలకు మంచి మందు. ఇది చర్మంలో త్వరగా ఇంకి పోతుంది. దీంతో ముఖాన్ని రాత్రి సమయాల్లో మృధువుగా మర్దనా చేసుకుంటే మొటిమలు రాకుండా పరిరక్షిస్తుంది. ◗ తలలో చుండ్రు కూడా మొటి మలకు ప్రభావాన్ని చూపుతాయి. మరికొందరికి సబ్బు, షాంపూవంటివి మారినప్పుడు కూడా మొటిమలు వస్తాయి. కొందరిలో హార్మోన్ల ప్రభావమూ కారణమవుతుంది. వైద్యులను సంప్రదించి ఈ సమస్యనుంచి బయటపడాలి. ◗ మొటిమలు తగ్గుముఖం పడుతున్నప్పుడు చాలామంది గొటితో గిల్లుతుంటారు. దీన్ని వల్ల ఆ ప్రాంతంలో మచ్చలేర్పడి శాశ్వతంగా ఉండి పోతాయి. వీటిపై రోజుకి రెండుసార్లు పుచ్చకాయ రసం లేదా తేనె రాస్తే చాలు. మటుమాయం అవుతాయి. ముఖమూ కాంతులీనుతుంది. ❑

# అప్పుడు వ్యాయామం వద్దు !

**కలతలేని నిద్ర కావాలని ఎవరికి మాత్రం ఉండదు? కానీ ఏవో సమస్యలు.. మరెన్నో ఒత్తిళ్లు ఆఫీస్‌పని, ఇంటిపని.. ఇలా కారణం ఏదైనా ఆడవాళ్లు నాణ్యమైన నిద్రకు దూరమవు తున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. మరి ఈ సమస్య నుంచి బయటపడాలంటే..**

● క్రమం తప్పకుండా వ్యాయామం అలవాటు చేసుకుంటే.. మనకు చక్కని నిద్రపడుతుంది.



కానీ ఈ వ్యాయామం సాయంత్రం సమయాల్లో మాత్రం చేయకూడదు. ఎందుకంటే వ్యాయామం చేయడం వల్ల మెలటోనిన్ ఉత్పత్తి అయ్యి.. రాత్రి నిద్రకు భంగం కలిగిస్తుంది. అలాగే నిద్రించే రెండు గంటల ముందు టీ, కాఫీలకు దూరంగా ఉండాలి.

● రాత్రి భోజనంలో ప్రొటీన్ ఆహార తీసుకోకుండా ఉంటేనే మేలు. ఎందుకంటే అది జీర్ణం అవడానికి చాలా సమయం పడుతుంది. బదులుగా తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకుంటే మంచి నిద్రకు దోహదం చేస్తుంది. నిద్రపోయే ముందు గోరువెచ్చని నీటిలో కాస్త యూకలిప్టస్ ఆయిల్ వేసుకుని స్నానం చేస్తే చక్కగా నిద్రపడుతుంది. లేదంటే ఓ ఏడెనిమిది గుమ్మడి గింజలు తిని చూడండి. ఇవి హాయినిద్రను అందిస్తాయి.

●. ఫోన్ చూస్తూ నిద్రలోకి జారుకోవడం కాకుండా.. నిదురించడానికి గంట ముందే కంప్యూటర్లు, టివిలు, స్మార్ట్‌ఫోన్‌లకు దూరంగా ఉండండి. లేదంటే వాటి నుంచి వెలువడే నీలికాంతి నిద్రను దూరం చేస్తాయి. సమతులాహారం తీసుకోవటంతోపాటు పొటాషియం, మెగ్నీషియం ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలను తీసుకోవాలి. అలాగే నిద్రపోయే ముందు శరీరాన్ని,

# ఉదయాన్నే ఇవొద్దు !

**వేగంగా చేసేసుకోవచ్చు అని అల్పాహారంగా కొన్ని త్వరగా చేసుకునేవి ఎంచుకుంటూ ఉంటాం కదా! కానీ అవి శరీరానికి మేలు చేయకపోగా చేటు చేయొచ్చని తెలుసా ?**

◗ ఓట్స్, చిరుధాన్యాలు.. డైట్‌ను అనుసరించే అమ్మాయిల ఎక్కువ ఎంపిక ఇదే. అల్పాహారంలో వీటిని తీసుకోవడం మంచిది కూడా. అయితే ఇవీ రెడీమేడ్‌గా దొరుకుతున్నాయి. వాటిలో చక్కెరలున్నా.. విడిగా మీరు కలుపుకొన్ని శరీరానికి ఒనగూరే మంచేమీ ఉండదు. చక్కెరలు లేనివి ఎంచుకోండి. తీయదనం కావాలనుకుంటే పండ్ల ముక్కలనో, తేనెనో చేర్చుకుంటే ప్రయోజనం.

◗ ఉదయాన్నే పెరుగు తీసుకుంటే శరీరానికి మేలు చేసే ప్రొబయాటిక్స్ అందుతాయి. రోగనిరోధకతా పెరుగుతుంది. అలాగని రుచి కోసం ఫ్లేవర్డ్ యోగర్ట్‌లు ఎంచుకోవట్లేదు కదా? వీటిలోనూ చక్కెర, ఆర్టిఫిషియల్ ఫ్లేవర్లను జోడిస్తారు. అల్పాహారంలో వీటిని చేర్చుకుంటే గ్లూకోజ్ స్థాయులు పెరుగుతాయి. బదులుగా పెరుగులో పండ్ల ముక్కలు వేసుకొని ప్రయత్నించండి.

◗. చకాచకా చేసుకోవాలి అనుకున్నప్పుడు బ్రెడ్ ఆపద్బాంధవిలా కనిపిస్తుంది కదా! కేక్స్,మఫిన్స్‌ని చూస్తే మన అమ్మాయిల మనసేమో ఊరుకోదు. కానీ వీటి తయారీకి వాడే మైదాతో మనకు చేటు. ఇంకా వీటిలో ఫైబర్, న్యూట్రియంట్లు ఉండకపోగా జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలిగిస్తాయి. బదులుగా తృణధాన్యాలతో చేసినవి ఎంచుకుంటే సరి. కోడిగుడ్డు, కూరగాయలముక్కలు వంటివిచేర్చుకుంటే అదనపు ప్రయోజనం.



◗ ప్రొటీన్ అందుతుందని ప్యాకేజ్డ్ మాంసాహారాన్నీ తీసుకోవద్దు. వీటిలో నిల్వకారకాలు, సోడియం అధిక మోతాదులో ఉంటాయి. అంతగా అవసరమైతే తాజా మాంసాన్ని అదీ తక్కువ నూనెతో చేసినవి తీసుకుంటే మేలు. ❑

# కొత్త మార్పులను ఆహ్వానిద్దాం..

**జీవితంలో సంతోషాలు.. కొత్త మార్పులను ఆశిస్తూ నూతన సంవత్సరాన్ని ప్రారంభిస్తాం. పిల్లల విషయంలోనూ కొత్త మార్పులను ఆహ్వానిద్దామా? ఎలాగంటే..**

❖ ఏ లోటూ రాకుండా పెంచాలి.. ప్రతి అమ్మా తన పిల్లల విషయంలో ఇలానే ఆశిస్తుంది. అందుకే అడగకముందే అన్నీ అమర్చి పెడతాం. అలాకాకుండా ఈ సారి వాళ్ల పనులు వాళ్లే చేసుకునేలా చూడండి. స్నానానికి ముందు టవల్, వేసుకోవాల్సిన దుస్తులు తీసుకోవడం.. సమయానికి సిద్ధం అవడం లాంటి రోజువారీ అంశాలు అలవాటు చేయండి. స్వతంత్రంగా ఆలోచించడం అలవాటు అవుతుంది. ఒకట్రెండు రోజులు ఆలస్యమైనా పర్లేదు. తర్వాత వాళ్లే అలవాటు పడతారు.

❖ పిల్లలకు ఎక్కువ సమయం కేటాయిస్తేనే మంచి అమ్మానాన్నలు.. లేదంటే కానట్లే అని బాధపడుతుందటారు చాలామంది. అలా ఆలోచించనక్కర్లేదు అంటారు నిపుణులు. ఎంతసేపు కాదు ఎంత నాణ్యమైన సమయాన్ని ఇచ్చామన్నది ముఖ్యమట. ఆ సమయంలో వాళ్లతో మాట్లాడటం, ఆటలు, కథలు చెప్పడం. ఇలా వారితో కలిసి చేసే పనులకే ప్రాధాన్యమిస్తే మంచిది. ఈ రకంగా ప్లాన్ చేసుకోండి. అయితే తప్పక ఆ షెడ్యూల్ పాటించాలి. అంతేకాదు ఆ వేళలో 'నో డిజిటల్' నియమాన్నీ తప్పక పాటించాలి.

❖ రోజూ దగ్గరుండి కూర్చోబెట్టి చదివించినా మార్కులు తగ్గడం.. పనిగట్టుకొని ఇలా చేయొద్దని చెప్పినా మాట వినకపోవడం లాంటివి చూసినపుడు కోపం, విసుగు వచ్చేస్తాయి. లోపం మనలోనే ఉందా అన్న సందేహమూ కలుగుతుంది. పిల్లల పెంపకంలో ఇవన్నీ సహజమే. అలాంటప్పుడు ఇలా అవుతోందే అని బుర్ర బద్దలు కొట్టుకుంటేనే సమస్య. బదులుగా ఏం చేస్తే ఈ తీరు మార్చొచ్చు అని ఆలోచించమంటున్నారు నిపుణులు.

❖ ఈ తరం పిల్లల ఆలోచనలు చాలా వేగంగా మారిపోతున్నాయి. మనం చెప్పినట్లే సాగాలి అంటే వాళ్లు మరింత మొండికేస్తారు. వాళ్ల ఆలోచనలనీ వినండి. కావాలంటే సూచనలు ఇవ్వండి దాంతోపాటు ఫలితం ఏదైనా బాధ్యత తీసుకోవాలన్న స్పృహ కలిగిస్తే వాళ్లూ జాగ్రత్తగా ఉంటారు. ఈ తీరు వాళ్లలో ఆత్మ విశ్వాసం పెంచడమే కాదు.. ఏది చేసినా ఒకటికి రెండుసార్లు సరిచూసుకుంటారు. ❑



# రక్తహీనత తగ్గించే తేగలు..



**తాటిటెంకల్ని నాటితే వచ్చే మొలకలే తేగలు. చలికాలంలో ఇవి ఎక్కువగా కనిపిస్తుంటాయి. వీటిని ఉడకబెట్టినా, కాల్చి తిన్నా.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. అవేంటో తెలుసుకుందామా!**

❖ తేగల్లో బి1, బి2, బి3, సి విటమిన్లతోపాటు పొటాషియం, ఫాస్ఫరస్, క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి పోషకాల లోపాన్ని తగ్గిస్తాయి. ముఖ్యంగా ఇందులోని విటమిన్ సి తెల్ల రక్తకణాల సంఖ్యను పెంచి, వ్యాధినిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. అంతేకాదు, తేగలకు బ్లడ్ క్యాన్సర్‌ని తొలి దశలోనే నిర్మూలించే శక్తి కూడా ఎక్కువేనట.

❖ బరువు తగ్గానుకునే వారికి తేగలు మంచి ఎంపిక. వీటిల్లో పిండిపదార్థాలతో పాటూ పీచూ ఎక్కువగా ఉండి బరువుని తగ్గిస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ పేరుకునే అవకాశం ఉండదు కాబట్టి గుండె జబ్బులు వచ్చే ఆస్కారమూ తక్కువే.

❖ తాటి తేగల్ని మధుమేహులు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి. ఇందులోని క్యాల్షియం ఎముకలకు బలాన్నిస్తుంది బలహీనతతో బాధపడే స్త్రీలు రోజుకో తేగను తింటే ఈ సమస్యను సులువుగా అధిగమించొచ్చు. ❑

# రాజస్థాన్ మిఠాయి రుచులు

సాయంత్రం పూట అలా ఏ పానీపూరీనో, చాట్‌నో తినడానికి వెళ్తే మనకి ఎక్కువగా పలకరించేవి రాజస్థాన్ తోపుడు బళ్లే. నిజానికి రాజస్థాన్ స్వచ్ఛమైన నేతితో చేసిన మిఠాయిలకు ప్రసిద్ధి అని తెలుసా? ఘేవర్, మావా, ఇమ్మర్తి, దిల్ కుసార్ లాంటివి రాసజస్థాన్ ప్రత్యేకం.



**ఘేవర్ :** సన్నని చిల్లులతో జల్లెడలా కనిపిస్తుంది. చూడగానే దీన్ని ఎలా చేస్తారా అనిపించేలా ఉంటుంది. తీజ్, రక్షాబంధన్ల ప్రత్యేకంగా ఈ ఘేవర్‌ని తయారుచేస్తారు. పైన పాలతో చేసిన రబ్డీ వేస్తే రుచి మహాద్భుతంగా ఉంటుంది. అందుకే ఒకప్పుడు రాస్థాన్‌కే పరిమితం అయిన ఈ వంటకం ఇప్పుడు దాదాపు అన్ని నగరాల్లోనూ దొరుకుతుంది.

**లప్సీ :** పాలు, గోధుమలు, నెయ్యి, బెల్లంతో చేసే ఈ వంటకాన్ని పురాతన కాలం నుంచీ దేవతలకి నైవేద్యంగా సమర్పిస్తున్నారు. ఇందులో చాలా రకాలు ఉంటాయి. ఆటాలప్సీ, గులాబీలప్సీ, బాదంలప్సీ ఇలా అనేకరకాలుగా వండుతారు. పండగలప్పుడు ప్రముఖంగా కనిపించే వంటకం ఇది. దీపావళినాడు పెసరపప్పుతో చేసిన మూంగ్‌దాల్ లప్సీని వండటం స్థానిక ఆచారం. దంచిన మొక్కజొన్నలతో చేసిన జాజరియా లప్సీని ఒకసారి తింటే మరిచిపోలేరట.

**పంజీరి :** కృష్ణుడికి నైవేద్యంగా వండే ఆయుర్వేద వంటకం ఇది. ఐదు ఔషదాలతో వండే వంటకం కాబట్టి దీనిని పంజీరి అంటారు. ప్రధానంగా శొంఠి, మిరియాలతో చేస్తారు. కృష్ణాష్టమి నాడు దేవకీ, యశోదల కోసం ప్రత్యేకంగా వండుతారట.

**మెతీచూర్ లడ్డు :** లడ్డూల రుచి చూడాలంటే రాజస్థాన్‌లోనే చూడాలి. అవును మనం తినే మోతీచూర్‌లడ్డూ, బేసన్ లడ్డూలు అక్కడి నుంచి వచ్చినవే. అవేనా మార్వారి లడ్డూ, మిల్లెట్ లడ్డూ సహా ఏం తినాలన్నా రాజస్థాన్ వెళ్లాల్సిందే. ఇవేకాదు గుజియా, సూత్రాఫేణి, చుర్మా, గుడ్‌గట్టా, మావాకచోరి, మోహన్‌తార, బూందిలాంటి మనకు తెలియని తీపి మిఠాయిల రుచుల కథలు అక్కడ చాలానే ఉన్నాయి. ❑



# 'దూత'

ఆధ్యాత్మికం



**భారతదేశ చరిత్రలో మన ఇతిహాసాలలో దూతకు ప్రముఖమైన స్థానం ఉంది.** దూత అంటే సమాచారం తీసుకువచ్చేవాడు. సాధ్యమైనంత వరకు వైరుద్యాలు రూపుమాపి శాంతిని నెలకొల్పేవాడు. దూత, రాయబారి రెండూ ఒక్కటి. ఇప్పటికే వివిధ దేశాలలో మన రాయబారులు ఉన్నారు. అలాగే మన దేశంలో ఉన్నారు. ఇక ఇతిహాసాల విషయానికి వస్తే రామాయణం, మహాభారతంలో దూత ఒక విశిష్టమైన పాత్ర పోషించాడు అని చెప్పక తప్పదు. రామ, రావణ యుద్ధంలో హనుమంతుడు దూతగా వచ్చి రావణునికి హిత బోధ చేస్తే, రావణుడు గర్వంతో తూలనాడాడు. హనుమ మాటలు ఏవీ అతని చెవికెక్కక్కలేదు. ఆ దూతను సంహారించండి. అని తన అనుచరులను అజ్ఞాపిస్తే దూతగా వచ్చిన వారిని సంహరించరాదు అని చెప్పిన వాళ్లల్లో విభీషనుడు ఒకరు ఇక దూతను ఏమి చేయక తోకకు నిప్పుపెట్టి వదులుతారు. దూతగా వచ్చిన వారికి ఏ హాని చేయరాదు. వారి మాటలు సావధానంగా వినాలి. ఆలోచించాలి. మహాభారత యుద్ధం జరగరాదు అని శ్రీ కృష్ణుడు పరి, పరి విధాలుగా చెప్పినా కౌరవులు వినిలేదు. శ్రీకృష్ణుని మాటలు హేళన చేశారు. దుర్యోధనుడు మీసం మెలేస్తూ పాండవులకు సూది మోపినంత స్థలం కూడా ఇవ్వనని ఖరాఖండిగా చెప్పాడు. ఒక దశలో బీష్ముడు ఎంత చెప్పినా దుర్యోధనుడు వినలేదు. శ్రీకృష్ణుడు చిరునవ్వు నవ్వి 'రారాజూ! నీవన్నట్లే అగుగాక, యుద్ధమే జరుగుగాక అని చెప్పాడు. దూత మాటలు వినకపోగా అటు రావణుడు, ఇటు దుర్యోధనుడు విముఖత చూపడంతో యుద్ధం జరిగింది. ఫలితం దుష్టులు అంతం అవ్వడం అందుకే దూత మాటలు వింటే చక్కటి ప్రయోజనం కలుగుతుంది. లేదంటే యుద్ధలే శరణ్యం.

- కనుమ ఎల్లారెడ్డి

# పిటి ఉషకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు!

**న్యూఢిల్లీ:** భారత దిగ్గజ స్ప్రింటర్, ఇండియన్ ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు, ఎంపి పిటి ఉషకు క్రీడాజర్నలిస్టు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఢిల్లీ నరకీడా జర్నలిస్ట్ అసోసియేషన్‌లు సంయుక్తంగా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డునుప్రదానంచేసింది. ఆదివారం ఢిల్లీలోని నేషనల్ స్పోర్ట్స్‌క్లబ్ ఆఫ్



ఇండియా వేదికగా జరిగిన కార్యక్రమంలో ఆమెకు ఈ పురస్కారం అందచేసారు. బిసిసిఐ ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్లా భారత మాజీ షూటర్ జస్పాల్ రాణాలు హాజరయ్యారు. ఈ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును పిటి ఉషకంటేముందు విజయ్ అమృత్‌రాజ్(టెన్నిస్)ప్రకాష్ పదుకొణె (బ్యాడ్మింటన్), సునీల్ గవాస్కర్(క్రికెట్), దివంగత మాజీ స్ప్రింటర్ మిల్కాసింగ్‌లు అందుకున్నారు.పిటి ఉష మాట్లాడుతూ నాకెరీర్ లోసాధించిన విజయాలను నేటికీ గుర్తుంచుకుం టున్నందుకు కృతజ్ఞతలని అన్నారు. తాను భారత్ తరపున ఆడుతున్న కాలంలో ఇప్పట క్రీడాకారులకు ఉన్న విదేశీ శిక్షణ, పోషకా హారం, స్పోర్ట్స్ సైకాలజిస్ట్ వంటి సౌకర్యాలు మాకు లేవని, ప్రస్తుతంనేను ఐఒఎలో పనిచేస్తున్నట్లు తెలిపారు. తన దృష్టంతా ఇపుడు పారిస్ ఒలింపిక్స్‌పైనే ఉందని 2036 నాటికి భారత దేశాన్ని క్రీడాశక్తిగా మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్రమోడీ లక్ష్యంగా పెట్టుకున్నారని, పారిస్ ఒలింపిక్స్ తర్వాత దీనిపై దృష్టిపెడతామని పిటి ఉష అన్నారు.



## రెండోటెస్టులో 255 పరుగులకు

# భారత్ ఆలౌట్

### ఇంగ్లండ్ ముందు 399 పరుగుల లక్ష్యం

**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 255 పరుగులకు ఆలౌట్ అయింది. శుభ్‌మన్‌గిల్ సెంచరీతో రాణించినా ఇతర బ్యాటర్లు సహకరించకపోవడంతో టీమిండియా భారీ స్కోరు చేయలేకపోయింది. భారత బ్యాటింగ్ పడుతూ లేస్తూ సాగింది. మెరుగైన స్థితిలో ఉన్న ప్రతిసారీ వికెట్లు కోల్పోయి కష్టాలు తెచ్చుకుంది.

మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యంతోకలిపి ఇంగ్లండ్ ముందు 399 పరుగుల లక్ష్యం విధించింది. ఓవర్‌నైట్ 28 స్కోరుతోమూడో రకోజు ఆటప్రారంభించిన భారత్‌స్వల్పస్కోరుకే పరిమితం అయింది. శుభ్‌మన్‌గిల్ 104 పరుగులచేసి రాణించాడు. అక్షర్‌పటేల్ 45 పరుగులతో పర్వాలేదనిపించాడు. ఇతర బ్యాటర్లు ఒక్కరుకూడా 30 పరుగులు స్కోరుచేయలేకపోయారు. దీనితో భారత్ స్వల్పస్కోరుకే పరిమితం అయింది. వికెట్లు పడుతున్నా శుభ్‌మన్‌గిల్‌మాత్రం రాణించాడు. దాదాపు ఏడాది తర్వాత టెస్టుల్లో మూడంకెల స్కోరు సాధించాడు. ఆదివారం సెంచరీతోకలిపి గిల్ అంతర్జాతీయ క్రికెట్‌లో చేసిన శతకాల సంఖ్య పదికి పెరిగింది.

తొలిటెస్టులో ఇబ్బంది పడ్డట్లే రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడ్డారు. టామ్ హర్ట్లీ, రెహాన్ అహ్మద్‌ను ఎదుర్కొనేందుకు భారత బ్యాటర్లు ఇబ్బందులు పడ్డారు. కెప్టెన్ రోహిత్‌శర్మ మాత్రం సీనియర్‌పేసర్ జేమ్స్ అండర్సన్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. శ్రేయస్ అయ్యర్ 29 పరుగులుచేసి కాసేపు నిలబడటంతో భారత్ 111/2తో మెరుగుపడింది.ఆతర్వాత వెంటవెంటనే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది టీమిండియా. ఆ తర్వాత ఒకదశలో 211/4తో నిలిచిన భారత్ ఇంగ్లండ్‌ముందు 400పరుగులకుపైగా లక్ష్యంనిలిపేలా కనిపించింది కానీ గిల్, అక్షర్‌పటేల్ స్వల్పవ్యవధిలో ఔట్ అయ్యారు. లోకల్‌బాయ్ శ్రీకర్‌భరత్ ఆరుపరుగులతోనే విఫలం అయ్యాడు. చివరిలో రవిచంద్రన్ అశ్విన్ 29 పరుగులుచేయడంతో టీమిండియా స్కోరు 250 పరుగులు దాటింది. ఇంగ్లండ్ బౌలర్లలో టామ్‌హర్ట్లీనాలుగు, రెహాన్ అహ్మద్ మూడు జేమ్స్ ఆండర్సన్‌రెండు, షోయబ్ బషీర్ ఒకటి వికెట్‌తీసారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ గెలవాలంటే 399 పరుగులుకావాలి. మూడోరోజు చివరిసెషన్‌లో 11 ఓవర్ల ఓటతోపాటు ఇంకా రెండురోజుల ఆటమిగిలి ఉంది. ఇదిలా ఉంటే భారత్‌లో టెస్టుల్లో ఇప్పటివరకూ ఏజట్టు కూడా 387 పరుగులకు మించి ఛేదించలేదు. నాలుగోరోజు పిచ్‌బౌలర్లకు అనుకూలించే అవకాశం ఉంది. ఇదొక్కటే భారతఅభిమానుల్లో గెలుపుపై ఆశలు రేపుతోంది. టీమిండియా బౌలర్లను ఇంగ్లండ్ బానయటర్లకు కళ్లెం వేస్తారా, సిరీస్‌ను 1-1తో సమంచేస్తారో చూడాల్సిందే.




# ప్రిన్స్ ఈజ్ బ్యాక్..

### విమర్శలకు సెంచరీతో చెక్‌పెట్టిన గిల్!

**విశాఖపట్టణం:** పరుగుల వీరుడుగా నమోదయి కొన్ని రోజులుగా విఫలం అవుతూ విమర్శలు ఎదుర్కొంటున్న టీమిండియా యువకిశోరం శుభ్‌మన్‌గిల్ రెండో టెస్టులో చెలరేగిపోయాడు. తన బ్యాటింగ్‌తో అన్నింటికీ చెక్‌పెట్టేశాడు. రెండోటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీతో రాణించాడు. సరైన బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నాడు. అంతర్జాతీయ కెరీర్‌లో వరుసగా పదో సెంచరీని సాధించాడు. ఎందుకు అందరూ తననుప్రిన్స్ అని అంటారో ఈసారి నిరూపించాడు. 24 ఏళ్ల గిల్ వన్డేల్లో ఆరు సెంచరీలు టెస్టుల్లో మూడు సెంచరీలుచేసాడు. టి20ల్లో ఒకసారి ఈఫీట్ అందుకున్నాడు. ఈటెస్టు తుదిజట్టులో గిల్ చోటు సాధిస్తాడా లేదా అన్న సందేహాలు కూడా వచ్చాయి. కొన్నిరోజులుగా పేలవమైన ఫామ్‌లో ఉన్న గిల్‌ను జట్టునుంచి తప్పించాలన్న డిమాండ్‌లు కూడా వచ్చాయి. టీమిండియా యాజమాననయం గిల్‌పై నమ్మకం ఉంచింది. అందరి అంచనాలను అందుకుంటూ గిల్‌మూడంకెల మార్కును అందుకున్నాడు. బజ్‌బాల్ టీమ్ ఇంగ్లండ్‌పై బజ్‌బాల్ స్టైల్‌లోనే బ్యాటింగ్‌చేసి 132 బంతుల్లోనే సెంచరీ అధిగమించాడు. రెండో టెస్టులో చెలరేగాల్సిన టీమిండియాకు గిల్ తన ఆటతీరుతో ప్రతిష్టనుపెంచాడు. మంచి బాల్‌లు వదిలేస్తూనే చెత్తబంతులను బౌండరీకి తరలించాడు.గిల్ సెంచరీతోనే భారత జట్టుస్కోరు 200 పరుగులు దాటింది. సెంచరీ తర్వాతక ఆసేపటికే 104 పరుగులవదనద ఔట్ అయ్యాడు. బషీర్ బౌలింగ్‌లో ఫోక్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు.

# భరత్ క్యాచ్‌కు ఫ్యాన్స్ ఫిదా!



**విశాఖపట్టణం:** ఇంగ్లండ్ టెస్టులో బ్యాటింగ్‌పరంగా విఫలం అయినా స్టన్నింగ్ క్యాచ్‌తో టీమిండియా వికెట్‌కీపర్ కెఎస్‌భరత్ మరోసారి ఫ్యాన్స్‌ను ఆకట్టుకున్నాడు. రరెండోటెస్టులో మూడోరోజు ఆటలో భారత్ టాప్‌లో నిలిచింది. గిల్‌సెంచరీతో చెలరేఇగితో సెకండ్ టాప్‌లో అక్షర్‌పటేల్ నితలిచాడు. భరత్ 28 బంతులతో ఆరుపరుగులేచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లోను 17 పరుగులతో నిరాశపరిచాడు. అయితేమొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యంతో ఇంగ్లండ్‌కు భారత్ 399 పరుగుల భారీ లక్ష్యం నిర్దేశించింది. అశ్విన్ తన తొలి ఓవర్‌లోనే డకట్‌ను ఔట్‌చేసి ఇంగ్లండ్‌ను దెబ్బతీసాడు. డకెట్ డిఫెండ్‌కుయత్నించగా ఎడ్జ్‌తీసుకుని తన ప్యాడ్లకు తగిలి బంతి గాల్లోకి ఎగిరింది. భారత్‌వెంటనే చాకచక్యంతో మెరుపువేగంతో కదిలి డైవ్‌చేస్తూ అద్భుత క్యాచ్ అందుకున్నాడు. వెంటనేఅంపైర్ ఔట్‌గాప్రకటించాడు. ఇంగ్లండ్ బ్యాటర్ డకెట్ భరత్ పట్టిన క్యాచ్‌ను చూసి నిస్సహాయంగా మూఇదానం వీడాడు. ఇంగ్లండ్ ఆదివారం ఆటముగిసేసరికి వికెట్‌కోల్పోయి 67 పరుగులుచేసింది. క్రీజులో రెహాన్ అహ్మద్, క్రాలేలు ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లోభారత్396 పరుగులుచేసిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ 253 పరుగులుచేసింది.

# డేవిస్‌కప్‌లో పాక్‌ను చిత్తుచేసిన భారత్!

**ఇస్లామాబాద్:** ఆరుదశాబ్దాల తర్వాత పాకిస్థాన్ పర్యటనకువెళ్లిన భారత డేవిస్‌కప్ జట్టు చరిత్ర సృష్టించింది. 3-0 తేడాతో పాకిస్తాన్‌ను చిత్తుచేసి ప్రపంచ గ్రూప్‌నంబర్‌వన్‌టైలో చోటు సాధించింది. సింగిల్స్‌పోరులో రామ్‌కుమార్ రామనాథన్, శ్రీరామ్ బాలాజీలు విజయం సాధించగా తాజాగా డబుల్స్‌లో యూకీ బాంబ్రీ, సాకేత్ మైనేనిలు 6-2, 7-6 తేడాతో పాక్‌జోడీ ముజామిల్‌ముర్తజా అకీల్‌ఖాన్ జోడీని ఓడించింది. ఈసిరీస్‌లో భారత్ ఐదు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. రెండు సింగిల్స్, ఒక డబుల్స్‌తో పాటు రెండు రివర్స్ సింగిల్స్ మ్యాచ్‌లు ఆడాలి. ముందు రోజు జరిగిన సింగిల్స్ మ్యాచ్‌ల్లో రామ్‌కుమార్ రామనాథన్ 6-7, 7-6, 6-0తో ఖురేషి ఇసాముల్ హక్‌పై నెగ్గితే మరోపోరులో శ్రీరామ్ బాలాజీ 7-5,6-3తో అఖిల్‌ఖాన్‌పై గెలిచాడు. ఫిబ్రవరి 3న భారత్ రెండు సింగిల్స్ మ్యాచ్‌ల్లో నెగ్గిందిజ. ఆదివారం డబుల్స్‌పోరులోనూ టీమిండియాదే విజయం. దీనితో ఇప్పటికే 3-0తో ఆధిక్యంలో ఉన్న భారత్ డేవిస్ కప్ వరల్డ్‌గ్రూప్ వన్‌కు ప్లే ఆఫ్‌లోచోటు దక్కించుకుంది.



# బైజూస్ ఇన్వెస్టర్లకు ఓటింగ్ హక్కులుండవ్..

**ముంబై, ఫిబ్రవరి 4:** సిఇఒ లేదా యాజమాన్య మార్పుపై ఇన్వెస్టర్లకు ఎటువంటి ఓటింగ్ హక్కు లూ ఉండవని ఎడ్యుటెక్ దిగ్గజం బైజూస్ స్పష్టం చేసింది. బైజూస్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు, యాజమాన్య నియంత్రణ నుంచి వ్యవస్థాపకుల్ని తొలగిం చేందుకు అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని (ఇజిఎం) నిర్వహించాలం టూ కంపెనీలో పెట్టుబడులు చేసిన ఇన్వెస్టర్లు డిమాండ్ చేసిన నేపథ్యంలో బైజూస్ బ్రాండ్ నేమ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ వివరణ ఇచ్చింది. వ్యవస్థాపకుడు, గ్రూప్ సిఇఒ బైజూస్ రవీంద్రన్‌ను మార్చడానికి కొంతమంది ఇన్వెస్టర్లు ఇజిఎం జరపాలంటూ ప్రకటనలివ్వడం విచార కరమని థింక్ అండ్ లెర్న్ పేర్కొంది. ఆర్థిక దుర్వినియోగం, పాలనా లోపాల కారణంగా డైరెక్టర్ల బోర్డును పునర్‌వ్యవస్థీకరించే తీర్మానం చేసేందుకు డాయిష్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ ప్రోసుస్ నేతృత్వంలో ఇన్వెస్టర్లు విడుదల చేసిన ఇజిఎం నోటీసులో పేర్కొన్నారు. ఈ నోటీసుకు జనరల్ అట్లాంటిక్, పీక్ విఎక్స్, సోఫినా, చాన్ జుకర్‌బర్గ్, ఓవెల్, శాండ్స్ వంటి ఇన్వెస్టర్ల మద్దతు ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వీటన్నింటికీ కలిపి బైజూస్‌లో 30శాతం వాటా ఉంది. బైజూస్‌కు చెందిన యుఎస్ సబ్సిడరీ, అల్ఫా అమెరికా కోర్టులో దివాలా పిటిషన్ దాఖలుచేసింది. మరోవైపు బైజూస్‌కు వర్కింగ్ మూలధనం కొరవడడంతో ఉద్యోగులు వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందని వార్తలు వెలువడుతున్నాయి. ఇదే సమయంలో కొన్ని ఫండ్స్ ప్రస్తుత యాజమాన్యాన్ని మార్చా లన్న డిమాండ్‌కారణంగా ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు బైజూస్ చేపట్టిన రైట్స్ ఇష్యూకు అవాంతరం ఏర్పడిందని విశ్లేషకులు అంటున్నారు. నిర్వ హణా అవసరాలకు తాము ప్రతిపాదిం చిన 200 మిలి యన్ డాలర్ల రైట్స్ ఇష్యూ కు మెజారిటీ షేర్‌హోల్డర్ల మద్దతు లభించిందని, అయితే దురదృష్టవ శాత్తూ కొద్దిమంది ఇన్వెస్టర్లు లేవనెత్తిన సమస్యలతో కంపెనీ, ఉద్యోగులు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తున్న దని బైజూస్ విడుదల చేసిన ప్రకటనలో వాపోయింది. వ్యవస్థాపకుడు ఒక బిలియన్ డాలర్లు పెట్టుబడి చేయడం మినహా గత రెండేళ్లుగా వెలుపలి ఇన్వెస్టర్ల పెట్టుబడులు కంపెనీలోకి రాలేదని, అందుచేతే త్వరితంగా నిధులు సమీకరించేందుకు రైట్స్ ఇష్యూ చేపట్టి నట్లు బైజూస్ వివరించింది. ఈ ఇష్యూను పూర్తిచేస్తామన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. బైజూస్ విలువ బైజూస్ విలువ 22 బిలియన్ డాలర్లు ఉంటుం దని 2022లో అంచనా వేయగా, కొద్దినెలలుగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడంతో ఈవిలువ కు భారీగా కోతపడినట్లు విశ్లేషకులు చెబు తున్నారు.

# పన్ను చెల్లింపుదారులకు అలర్ట్..

### ఇన్‌కమ్ ట్యాక్స్ ఫైలింగ్‌లో కీలక మార్పులు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** ఇన్‌కమ్ టాక్స్ చెల్లింపుదారులకు హెచ్చరిక. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) విభాగం ఐటీఆర్ ఫైలింగ్‌లో పలు మార్పులు చేసినట్లు తెలిపింది. పన్ను చెల్లింపు దారులు ఆర్థిక సంవత్సరం 2022-23 టాక్స్ ఫైలింగ్ సమయంలో ఐటీఆర్-2, ఐటీఆర్-3 ఫారమ్స్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించింది. అందుకే చివరి గడువు జులై 31, 2024కి విధించింది. అయితే ఎవరైతే వ్యాపారం చేస్తూ వారికి వచ్చే ఆదాయంపై టాక్స్ ఆడిట్ నిర్వహిస్తుంటే వారు తప్పనిసరిగా అక్టోబర్ 31, 2024 లోపు ఐటీఆర్-3 ఫైల్‌ను తప్పనిసరి గా చేయాలని కోరింది. ఇన్‌కమ్ టాక్స్ వెబ్‌పోర్టల్ వివరాల ప్రకారం, వ్యక్తులు లేదంటే హెచ్‌యూఎఫ్ అంటే హిందూ అన్ డివైడెడ్ ఫ్యామిలీ, కార్పొరేట్ వ్యాపార పరిభాషల్లో అవిభక్త హిందూ కుటుంబం. మరీ సూటీగా చెప్పాలంటే కుటుంబ పార్టీ, వ్యాపార పరిభాషలో హెచ్‌యూఎఫ్‌కు కర్త ఉంటాడు. మొత్తం వ్యవహారాలన్నీ తన పేరిటే నడిచిపోతుంటాయ్. కుటుంబసభ్యులే హక్కుదార్లు. అలా ఉండి ట్యాక్స్ కట్టేవారు ఐటీఆర్-2ని తప్పనిసరిగా ఫైల్ చేయాలి. ఐటీఆర్-1 ఫైల్ చేసేందుకు అనర్హులు, బిజినెస్, ప్రొఫెషన్ ద్వారా వచ్చే ప్రాఫిట్, లాభాలు లేని వారు ఈ ఫామ్స్ ఉపయోగించాలి. వడ్డీ, శాలరీ, బోనస్ కమీషన్, రెమ్యునరేషన్ వంటివాటి ద్వారాప్రాఫిట్స్, ఇతర లాభాలు పొందని వారు అలాగే జీవిత భాగస్వామి, మైనర్ పిల్లలు వంటి వారి నుంచి ఆదాయం అందుకుంటున్న వారు వారి ఆదాయం మొత్తాన్ని జమ చేసి ఐటీఆర్-2 ఫైల్ చేయాల్సి ఉంటుంది. రాజకీయ పార్టీలకు చెందిన విరాళాల వివరాలు, వైకల్యం ఉన్న వ్యక్తి వైద్య చికిత్సతో సహా నిర్వహణకు సంబంధించి తగ్గింపువివరాలు, ఇంకా పన్ను ఆడిట్ చేయడానికి వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుం బాలు ట్యాక్స్ ఆడిట్ అవసర మైనప్పుడు వారు ఇవిసి ద్వారా వెరిఫై చేసుకోవచ్చు.




# సాఫ్ట్‌వేర్ రంగంలోకి పతంజలి..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** దేశంలో అనేక ఆయుర్వేద ఉత్పత్తులతో పాటు ఎఫ్‌ఎంసిజి రంగంలో బలమైన మార్కెట్ కలిగి ఉన్న కంపెనీ పతంజలి. దీనిని ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ స్థాపించారు. అయితే ఇప్పుడు పతంజలి తన

### బాబా రామ్‌దేవ్ కొత్త అవతారం!

వ్యాపారాలను సాంకేతిక రంగంలోకి విస్తరించా లని నిర్ణయించింది. ఈ క్రమంలో పతంజలి అప్పుల ఒప్పందంలో కూరుకుపోయిన రోల్టా ఇండియా సంస్థను రూ.830 కోట్ల నగదు ఒప్పందంతో సొంతం చేసుకునేందుకు ముంద కు వచ్చింది. పుణెకు చెందిన అష్టన్ ప్రాపర్టీస్ కు గత వారాంతంలో రోల్టా ఇండియా వేలం పాటలో కంపెనీకి రుణాలు ఇచ్చిన బ్యాంకులు నిర్వహించిన వేలంలో అధిక ధరను తొలుత బిడ్ చేసింది. అయితే పతంజలి దీనికి మించిన మొత్తాన్ని ఆఫర్ చేస్తూ ఎన్సీఎల్టీని సంప్రదించిం ది. రోల్టా ఇండియా అనేది 1989లో స్థాపించ బడిన కమల్ సింగ్ నేతృత్వంలోని సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్ కంపెనీ. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ఐటి, బిజినెస్ ఇంటెలిజెన్స్, బిగ్ డేటా అనలిటిక్స్, జియోగ్రాఫిక్ డేటా, ఇన్ఫర్మేషన్



అండ్ ఇంజినీరింగ్ విభాగాల్లో సేవలను అంది స్తోంది. అయితే కంపెనీ 2023 జనవరిలో దివాలా తీసినట్లు ప్రకటించబడింది. ఆ సమ యంలో యూనియన్ బ్యాంకు కన్సార్టియం రూ.7,100 కోట్లు, సిటీ గ్రూప్ నేతృత్వంలోని అసురక్షిత విదేశీ బాండ్ హోల్డర్లకు రూ.6,699 కోట్ల రుణాన్ని చెల్లించాల్సి ఉంది. మొత్తం రూ.14వేల కోట్ల అప్పులతో చివరికి దివాళా తీసింది. బ్యాంకులు నిర్వహించిన వేలంలో రోల్టా ఇండియా దాదాపు రూ.760 కోట్ల నికర ప్రస్తుత విలువ ప్రాతిపదికన అష్టన్ ప్రాపర్టీస్ కంటే ఎక్కువ ధర పలికిందని బ్యాంకులు తెలిపాయి. ఇది మొత్తం అప్పుల్లో 6శాతం కంటే తక్కువగా ఉంది. ఈ నేపథ్యంలోనే వారం ప్రారంభంలో పతంజలి ఆయుర్వేద తన బిడ్‌ను పరిగణనలోకి తీసుకునేలా రుణదాతలను ఆదేశించాలని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లోని ముంబై బెంచ్‌ను ఆశ్రయించింది.

# వాణిజ్యం

# ఫ్రాన్స్‌లోనూ భారత్ యుపిఐ సేవలు షురూ!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** భారతదేశానికి చెందిన యుపిఐ చెల్లింపుల వ్యవస్థను వినియోగించేం దుకు ఫ్రాన్స్ అనుమతించింది. ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్, ఇ-కామర్స్, సామీప్య చెల్లింపులను సురక్షితం గా చేయడంతో ఫ్రెంచ్ లీడర్ లైరా భారతీయ యుపిఐ చెల్లింపు యంత్రాంగాన్ని ఆమోదిం చారు. దీంతో ఇక నుంచి భారతీయ పర్యాట కులు ఫ్రాన్స్‌వ్యాప్తంగా యుపిఐ వినియోగించి చెల్లింపులను పూర్తి చేసుకోవచ్చు. ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో టిక్కెట్‌లను కొనుగోలు చేయడం ద్వారా ఈఫిల్ టవర్‌ను సందర్శించడానికి తమ సందర్శనను బుక్ చేసుకోవచ్చు. దీంతో యుపిఐని ఆమోదించిన తొలి యూరోపియన్ దేశంగా ఫ్రాన్స్ అవతరించింది. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రాన్స్‌లోని భారత రాయబార కార్యాలయం నిర్వహించిన కార్య క్రమంలో ప్రకటన వెలువడింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఐకానిక్ ఈఫిల్ టవర్ నుంచి యుపిఐ చెల్లింపు విధానం ప్రారంభమవుతుందని లైరా ప్రకటించారు. 10 దేశాలకు చెందిన నాన్ రెసిడెంట్ భారతీయులు తమ దేశీయ బ్యాంకు ఖాతాలు విదేశాల్లో ఉన్న వారి ఫోన్ నంబర్‌లకు లింక్ చేయబడితే డబ్బు పంపడానికి, స్వీకరించడానికి యుపిఐ చెల్లింపు వ్యవస్థను ఉపయోగించవచ్చని గత సంవత్సరం భారత ప్రభుత్వం తెలిపింది. ఈదేశాల జాబితా లో సింగపూర్, ఆస్ట్రేలియా,కెనడా, హాంకాంగ్,



ఒమర్, ఖతార్, యుఎస్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్ ఉన్నాయి. గత యేడాది ఫిబ్రవరిలో నగదు తక్షణ బదిలీలను ప్రారంభించడానికి భారత్-సింగపూర్ తమ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యుపిఐ పేనౌలను అనుసంధానించారు.

# టెక్కీలకు లేఆఫ్‌ల గుబులు!

**ముంబై, ఫిబ్రవరి 4:** ప్రస్తుతం ఐటి కంపెనీల్లో పనిచేస్తున్న చాలా మంది టెక్ ఉద్యోగులకు ఆందోళనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఎప్పుడు తమ కంపెనీ లేఆఫ్ మెయిల్ పంపుతుందో అని కంగారు గా ఉంటున్నారు. ఇలాంటి గడ్డు పరిస్థితు ల్లో ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజాలు ఉద్యోగులను లేఆఫ్ చేసి పారేస్తున్నాయి. అయితే ఇండియాలోని ఐటి రంగంలో పరిస్థితులు కొంత మెరుగ్గానే ఉన్నాయని చెప్పుకోవచ్చు. ఇప్పటికీ దేశీయ ఐటి సేవల కంపెనీలు ఇక్కడి ఇంజినీర్లు, గ్రాడ్యుయేట్లకు సంతోషాన్ని కలిగించి శుభవార్తను మాత్రం ప్రకటించడం లేదు. ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం భారతీయ ఐటి రంగంలోని కంపెనీల రిక్రూట్‌మెంట్ 20 యేళ్ల కనిష్టానికి పడిపోయిందని షాకింగ్ నివేదికలు బయటకు వచ్చాయి. యేడాదిలో దేశీయంగా టెక్ కంపెనీలు 70-80వేల ఉద్యోగులను మాత్రమే నియమించుకోవడం అత్యంత తక్కువ నియామకాలను నమోదు చేసింది. అయితే కరోనా సమయమైన 2022 టెక్ ఉద్యోగులకు ఇండియాలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా మంచి బూమ్ ఏర్పడిన కాలం. ఆ సమయంలో దేశంలోని టెక్ సంస్థలు రికార్డు స్థాయిలో 6 లక్షల మంది ఫ్రెషర్లను నియమిం చుకున్నాయి. ఆ తర్వాత 2023లో కూడా దేశీయంగా ఫ్రెషర్ల నియామకం దాదాపు 2.50 లక్షలకు చేరు కున్నాయి. అయితే యేడాది చివరి త్రైమాసి కాల్లో పరిస్థితులు, ఆదాయాలు దిగజారటంలో చాలా కంపెనీలు కొత్త నియామకాలను పూర్తిగా లేదా పాక్షికంగా నిలిపివేశాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి పేరున్న సంస్థలు కూడా క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు దూరంగా నిలిచాయి. ఇలాంటి పరిస్థితుల్లో టైర్-2 నగరాల్లోని ప్రతిభా వంతులైన టెక్ ఉద్యోగ ఆశావహులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.